సూర్య 18వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శనివారం | 23 ఆగస్టు 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 303

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం శ్రావణ మాసం పోలాల అమావాస్య ఉ.11.17 వరకు, మఖ రా.1.40 వరకు వర్జ్యం మ.1.28 నుంచి 3.06 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.5.42 నుంచి 7.24 వరకు

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

- సెన్సెక్స్ 693 పాయింట్లు, నిఫ్టీ 213 పాయింట్లు పతనం
- డాలర్‌తో పోలిస్తే 25 పైసలు బలహీనపడిన రూపాయి
- బ్యాంకింగ్, ఐటీ, ఎఫ్‌ఎంసీజీ రంగాల్లో అమ్మకాల ఒత్తిడి

## కోల్‌కతా మెట్రో క్రెడిట్ నాదే



6 లో

- మోడీ కార్యక్రమానికి మమత దూరం
- రైల్వే మంత్రిగా తాను ఉన్నప్పుడే మెట్రో మంజూరు

సిటీలోని మూడు మెట్రో మార్గాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం ప్రారంభించే కార్యక్రమానికి దూరంగా ఉండాలని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిర్ణయం తీసుకున్నారు.

## ఆర్జేడీ పాలనలో రెడ్ టెర్రర్

# బీహార్

బిహార్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. లాంతరు (ఆర్జేడీని ఉద్దేశించి) పాలనలో బిహార్లో పరిస్థితి ఎలా ఉండేదో ఓ సారి గుర్తుంచుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ప్రాంతమంతా రెట్ టెర్రర్ గుప్పిట్లో ఉండేదని గుర్తు చేశారు. అర్జేడీ పాలనలో గయా జీ వంటి నగరంతో పాటు రాష్ట్రం మొత్తాన్ని అంధకారంలో నెట్టారని ఆరోపించారు.

- నాడు రాష్ట్రమంతా అంధకారం
- విద్యుత్ స్తంభాలు కూడా లేని లాంతరు పాలన
- ఉపాధి లేక బిహారీలు ఇతర రాష్ట్రాలకు వలసలు
- పవిత్ర భూమిపై తీసుకున్న ప్రతి సంకల్పం దేశానికి బలం
- బిహారీలను అవమానించిన కాంగ్రెస్ సీఎం గాఢ నిద్రలో ఆర్జేడీ
- బిహార్ పర్యటనలో ఆర్జేడీ, కాంగ్రెస్‌లపై ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర విమర్శలు



6 లో

## పీఎం, సిఎంలను ఎందుకు తొలగించకూడదు



6 లో

- ఇప్పటికే 50 గంటల అరెస్టుతో ఉద్యోగి సస్పెండ్
- ఆ నిబంధన ప్రజా ప్రతినిధిలకు ఎందుకు వర్తించదు?
- చాలామంది తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయినా జనజీవనంలో ఉన్నారు
- సరికొత్త సంస్కరణలకు శ్రీకారం చుడుతుంటే విమర్శలా?
- బిహార్ ర్యాలీలో ప్రధాని మోడీ

## కుక్కలకు వీధుల్లో ఆహారం పెట్టొద్దు

- సుప్రీం కీలక ఆదేశాలు
- వీధి కుక్కల బెడదకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు



6 లో

## దేశంలో ఉత్తమ గ్రీన్ పవర్ ఉత్పత్తికి

# కేంద్రంగా తెలంగాణ

- కాంగ్రెస్ అంటేనే కరెంటు
- కరెంటు అంటేనే కాంగ్రెస్
- జనవరి 15 నాటికి యాదాద్రి పవర్ ప్లాంట్‌ను జాతికి అంకితం చేస్తాం
- యాదాద్రి పవర్ ప్లాంట్ పరిసరాల్లో విద్య, వైద్య సౌకర్యాలను కల్పిస్తాం
- భూ నిర్వాసితులకు ప్రజాభవన్‌లో 500 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



2 లో

రానున్న జనవరి 15 నాటికి 4వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన యాదాద్రి పవర్ ప్లాంట్ ను జాతికి అంకితం చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. 2022 అక్టోబర్లో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ పర్యావరణ అనుమతులపై స్టే ఇవ్వగా దాదాపు రెండు సంవత్సరాల పాటు నాటి పాలకులు యాదాద్రి పవర్ ప్లాంట్ పనుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని డిప్యూటీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

## చైనా బాటలో రష్యా

ఇక వాట్సాప్ ప్రత్యామ్నాయంగా మ్యాక్స్ తప్పనిసరి!



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## కేంద్రం సహకరించాలి

- రాష్ట్ర ప్రభుత్వం ఎరువులను తయారు చేయదు
- కేంద్ర ప్రభుత్వమే యూరియా సరఫరా చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వం విత్తనాలను సరఫరా చేస్తుంది
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రారంభించిన పనుల జాతర
- హుస్నాబాద్‌లో 46 పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు
- రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



3 లో

కేంద్రం యూరియా సరఫరా చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం విత్తనాలను సరఫరా చేస్తుందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేతలు రాష్ట్ర ప్రభుత్వం పై నిందలు వేస్తున్నారని అన్నారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఈరోజు పనుల జాతర కార్యక్రమం ద్వారా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు.

## తగ్గుముఖం పడుతున్న

# గోదావరి



7 లో

గోదావరి నది వరద ఉధృతి భద్రాచలం వద్ద తగ్గుముఖం పట్టిందని రాత్రి 8 గంటల నాటికి నీటిమట్టం 43.4 అడుగులు ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ పేర్కొన్నారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటమా?



7 లో

- కేబుళ్ల తొలగింపుపై ఎయిర్‌టెల్ పిటిషన్‌పై విచారణ
- రామంతాపూర్‌లో ఐదుగురు మరణించిన ఘటనపై ధర్మాసనం ఆందోళన
- పుట్టిన రోజునాడే తండ్రికి తలకొరివి పెట్టిన బాలుడి ఘటనపై జడ్జి ఉద్వేగభరిత వ్యాఖ్యలు

## పల్లెల్లో ఘనంగా ప్రారంభమైన

# పనుల జాతర



2 లో

- గ్రామాల్లో వేడుకలను తలపించిన ప్రారంభోత్సవాలు
- ఉత్సాహంగా పనుల జాతరలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు
- మహబూబాబాద్ జిల్లాలో పనుల జాతరను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి సీతక్క
- పాల్గొన్న మంత్రులు దామోదర, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, వివేక్ తదితరులు

## అంతా ఇంతే!





అప్పులు ఎక్కువయ్యాయి మకాం తమిళనాడుకు మారుస్తా

## ప్రజలకు బిగ్ అలర్ట్

- ఆగస్ట్ 31 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు బంద్
- ఆరోగ్యశ్రీ సీఈవోకు టీఏఎన్‌హెచ్‌ఏ లేఖ





3 లో

పేద ప్రజల ఆరోగ్యానికి అండగా నిలిచే ఆరోగ్యశ్రీ సేవలు అతి త్వరలో నిలిచిపోనున్నాయి. ఆగస్ట్ 31 అర్ధరాత్రి నుంచి ప్రైవేట్ ఆసుపత్రులలో ఆరోగ్రశ్రీ సేవలు బంద్ కానున్నాయి.

## కాంగ్రెస్ పతనం ప్రారంభమైంది

- కేసీఆర్ పాలనలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదు
- వందేళ్ల విజన్ ఉన్న నాయకుడు కేసీఆర్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కేసీఆర్ హయాంలో ఏనాడూ కూడా రైతులు ఎరువుల కోసం రోడ్డెక్కలేదు. ధర్నా చేయలేదు. కానీ కాంగ్రెస్ పాలనలో మాత్రం అన్నదాతలు అరిగోస పడుతున్నారు.



3 లో

## బడుగుల చదువులపై కుట్ర

- చదువు కుంటే పాలకులను ప్రశ్నిస్తారనే భయం
- రూ.8వేల కోట్లు ఫీజు బకాయిలు
- చదువులు పూర్తయినా, సర్టిఫికెట్లను ఇవ్వని యాజమాన్యాలు
- బకాయిలు విడుదల చేయకుండా చోద్యం చూస్తున్న పాలకులు
- లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు తప్పవు
- వేలది మంది బీసీ విద్యార్థులతో సంక్షేమ భవన్‌ను ముట్టడి
- విద్యార్థుల ముట్టడికి మద్దతు తెలిపిన బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్

బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల చదువులపై కుట్ర జరుగుతుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృాష్ణయ్య ప్రభుత్వం పై మండి పడ్డారు. చదువులతో బీసీల్లో చైతన్యం వస్తే తమ ఆటలు సాగవని అందుకోసమే ఫీజు బకాయిలు, స్కాలర్ షిప్స్ విడుదల చేయడం లేదని ఆరోపించారు.



3 లో



2 లో

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో

# విజయమే లక్ష్యం

- కార్యకర్తలందరిని కలుపుకుంటూ పనిచేయాలి
- ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను ప్రజలందరికి తెలియజేయాలి
- ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహాలపై బూత్ లెవల్ కమిటీ సభ్యులతో మంత్రి తుమ్మల సమీక్ష



ప్రతి క్షణాన్నీ ఒక మధుర జ్ఞాపకంగా చూపించగలిగేది ఒక్క ఫోటో మాత్రమే. లూయిస్ డాగ్యురే



సాధించాలనే తీవ్రమైన తపన మనలోని బలహీనతల్ని అధిగమించేలా చేస్తుంది. అందే నారాయణస్వామి



మనుషులను చంపగలరేమో గానీ, వారి ఆదర్శాలను మాత్రం కాదు. - శ్రీశ్రీ



## దేశంలో ఉత్తమ గ్రీన్ పవర్ ఉత్పత్తికి

# కేంద్రంగా తెలంగాణ

- కాంగ్రెస్ అంటేనే కరెంటు.. ● కరెంటు అంటేనే కాంగ్రెస్
- జనవరి 15 నాటికి యాదాద్రి పవర్ ప్లాంట్ ను జాతికి అంకితం చేస్తాం ● యాదాద్రి పవర్ ప్లాంట్ పరిసరాల్లో విద్య, వైద్య సౌకర్యాలను కల్పిస్తాం ● భూ నిర్వాసితులకు ప్రజాభవన్‌లో 500 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరోప్రతినిధి: రానున్న జనవరి 15 నాటికి 4వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన యాదాద్రి పవర్ ప్లాంట్ ను జాతికి అంకితం చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. 2022 అక్టోబర్ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ పర్యావరణ అనుమతులపై స్టే ఇవ్వగా దాదాపు రెండు సంవత్సరాలు పాటు నాటి పాలకులు యాదాద్రి పవర్ ప్లాంట్ పనుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని డిప్యూటీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. వేలకోట్లు పెట్టుబడి తో ప్రారంభించిన పరిశ్రమ ఒక్కరోజు ఆలస్యమైనా ఆర్థిక భారం తీవ్రంగా రాష్ట్ర ప్రజలపై పడిందని అన్నారు. అందిన ఆకేసులలో 2023 డిసెంబర్ 7న ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగా వెనువెంటనే 2024 ఫిబ్రవరిలో మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ జరిపించి పర్యావరణ అనుమతులను వెంటనే తీసుకువచ్చామని డిప్యూటీ సీఎం వివరించారు. ఆనాటి నుంచి రోజువారిగా యాదాద్రి పవర్ ప్రాజెక్టు పనులను పర్యవేక్షణ చేస్తూ, ప్రతి వారం ప్రాజెక్టులో పూర్తి చేయాల్సిన పనులకు క్యాలెండర్ నిర్దేశించి ఆ మేరకు పని చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఆ క్రమంలోనే ఇప్పటికే రెండు యూనిట్లను జాతికి అంకితం చేశామని తెలిపారు. ప్రతివారం నిర్దేశించుకున్న పని పూర్తి కాకపోతే ఎందుకు కాలేదని సంబంధిత అధికారులను, ఇంజనీర్లను ప్రశ్నించి పనిని ముందుకు తీసుకుపోయామని తెలిపారు. వీటితోపాటు పవర్ ప్రాజెక్టుకు బొగ్గు సరఫరా చేసేందుకు రైల్వే లైన్, కార్మికులు అధికారులు ఉండేందుకు టౌన్‌షిప్ ఏర్పాటు ఇవన్నీ నిర్దేశిత సమయాన్ని నిర్ణయించుకొని ముందుకు పోతున్నామని తెలిపారు. బీహెచ్ఈఎల్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులను సమన్వయం చేసుకొని ముందుకు పోతున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. యాదాద్రి పవర్ ప్లాంట్ పరిసరాలలోని గ్రామాల్లో ప్రపంచ స్థాయి విద్యను, కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా నిధుల నుంచి అందజేస్తామని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. పవర్ ప్లాంట్ పరిసరాలలోని ప్రతి మండలానికి ఒక అంబులెన్స్ ను ఏర్పాటు చేస్తామని, స్థానిక ప్రజలు ఇబ్బంది పడకుండా, రహదారులు వెడల్పుచేసేందుకు ప్రత్యేకంగా సిసి రోడ్లు, స్టే ఓవర్లు నిర్మిస్తామని తెలిపారు. రహదారుల నిర్మాణ క్రమంలో భూ సేకరణకు అవసరమైన నిధులను మంజూరు చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని కొద్ది మంది నాయకులు రాష్ట్ర ప్రజలకు భ్రమలు కల్పించారని తెలిపారు. కాంగ్రెస్ అంటేనే కరెంటు, కరెంటు అంటేనే కాంగ్రెస్ అని డిప్యూటీ సీఎం తెలిపారు. 1978లో నే నాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జపాన్ నుంచి మిత్సుబిషి వంటి కంపెనీల నుంచి యంత్రాలు తెప్పించి పంచ్యుడ్ గ్రోటెక్ టెక్నాలజీ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో నిర్మించిన హైడల్, థర్మల్, సోలార్, విండ్ పవర్ ప్రాజెక్టులు గొప్పగా నడుస్తున్నాయని తెలిపారు. గత ప్రభుత్వ పెద్దలు సబ్ క్రిటికల్ టెక్నాలజీ తో చేపట్టిన భద్రాద్రి పవర్ యూనిట్ రాష్ట్రానికి గుదిబండగా మారిందని అన్నారు. దేశంలోనే అత్యుత్తమ, అత్యధిక గ్రీన్ పవర్ ఉత్పత్తికి తెలంగాణను కేంద్రంగా చేస్తామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. రాష్ట్రంలోని 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు, 51 లక్షలకు పైగా కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును 17 వేల కోట్లు ఖర్చు చేసి ప్రభుత్వం ఉచితంగా అర్హులకు అందిస్తుంది అన్నారు. పేదల పక్షాన ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు వేల కోట్లు చెల్లిస్తుందని వివరించారు. ఓవైపు ఉచిత విద్యుత్ పథకాలు, మరోవైపు పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ఎన్ని సవాళ్లు ఉన్నప్పటికీ రెప్పపాటు కూడా విద్యుత్ అంతరాయం లేకుండా రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్నామని తెలిపారు. భూ నిర్వాసితులకు ఇచ్చే ఉద్యోగాలను కంప్యూటర్లో పెడితే వాళ్ళ డౌన్‌లోడ్ చేసుకొని వెళ్ళిపోతారు, సమావేశం నిర్వహించడం డబ్బులు ఖర్చు చేయడం ఎందుకని 10 సంవత్సరాలుగా ఉద్యోగాలు ఇవ్వలేదని వారు తప్పుడు ప్రచారం చేస్తున్నారని డిప్యూటీ సీఎం విమర్శించారు. భూ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇచ్చే కార్యక్రమం మానవ విలువలతో కూడినది, డౌన్‌లోడ్ చేసుకుని వెళ్ళిపోయేది కాదు, అంతా కలిసి ఒక కుటుంబం సంబంధంతో పండుగల నిర్వహించుకునేటువంటి కార్యక్రమం అని డిప్యూటీ సీఎం వివరించారు. భూములను కోల్పోయి ఉద్యోగాల కోసం ఏళ్ల సుదీర్ఘకాలంగా దిక్కుతోచని స్థితిలో ఉన్న వారికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నిర్వాసితులు అందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని గొప్ప సంకల్పంతో తీసుకున్న నిర్ణయం ఫలితంగా 500 మందికి యాదాద్రి పవర్ ప్లాంట్ లో ఉద్యోగాలు ఇవ్వగలిగామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ ఉద్యోగాల నియామకం మూలంగా 500 కుటుంబాలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెంది రాష్ట్ర అభివృద్ధికి ఇతోధికంగా సేవలు అందించాలని అన్నారు. నిర్వాసితులకు ఉద్యోగాల కోసం ప్రస్తుత మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయకులు గత ప్రభుత్వ హయాంలో తీవ్రంగా పోరాటం చేశారని.. వారి సంకల్పం నేడు సాకారం అయ్యింది అని డిప్యూటీ సీఎం అన్నారు. ఉద్యోగాలు పొందిన వారిలో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పొందిన వారు ఉన్నారు అని తెలిపారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ అంటే కేంద్రంలోని సోనియా నాయకత్వంలో పనిచేసిన యూపీఏ ప్రభుత్వంలో గిరిజనులు గౌరవంగా బతికేందుకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం చేయడంతోనే వారికి భూములు దక్కాయి అని తెలిపారు. కేంద్ర నిర్ణయంతో దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలో లక్షలది మంది గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలను అందించారని తెలిపారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు ఉన్న వారికి కూడా భూములు కోల్పోతే ఉద్యోగాలు ఇవ్వాలని నేటి ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఆనాడు మానవీయ కోణంలో ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు పంపిణీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే, నేడు ఆర్ ఓ ఎఫ్ ఆర్ నిర్వాసితులకు సైతం ఉద్యోగాలు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని తెలిపారు. 2013లో కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో భూ సేకరణ చట్టం తీసుకువచ్చిందని ఆర్ ఓ ఎఫ్ ఆర్ రైతులకు సైతం ఇతర రైతుల మాదిరిగానే భూమి కోల్పోయే వారికి నష్టపరిహారం ఇవ్వాలని నిర్ణయం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. తెలంగాణ జెన్కో విద్యుత్ లో ఉండి ప్రజలు కోల్పోయిన 159 మంది బాధిత కుటుంబాలకు రెండోసారి మానవీయ కోణంలో ప్రజా ప్రభుత్వం కారుణ్య నియామక ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. గత ప్రభుత్వం మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఒకసారి మాత్రమే కారుణ్య నియామకం చేపట్టిందని కానీ మనసున్న తమ ప్రభుత్వం రెండోసారి కూడా కుటుంబ సభ్యులకి ఉద్యోగ అవకాశాన్ని కల్పిస్తుందని తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో విజయమే లక్ష్యం

- కార్యకర్తలందరిని కలుపుకుంటూ పనిచేయాలి
- ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను ప్రజలందరికి తెలియజేయాలి
- ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహాలపై బూత్ లెవల్ కమిటీ సభ్యులతో మంత్రి తుమ్మల సమీక్ష



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలుపు సాధించడానికి వ్యూహాత్మకంగా ముందుకు సాగాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఉపఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహాలపై బూత్ లెవల్ కమిటీ సభ్యులతో మంత్రిగారు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, రాష్ట్ర కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ ప్రొ. రియాజ్, రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్ల కొత్వాల్ తదితరులు పాల్గొన్నారు. మంత్రి తుమ్మల గారు మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో రాష్ట్రం మొత్తం దృష్టి సారించినందున ప్రతి కార్యకర్త గెలుపు లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కొత్త, పాత అనే తేడాలు లేకుండా అందరు కార్యకర్తలందరినీ కలుపుకుని సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రజల్లో ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా తెలియజేయడం చాలా అవసరమని మంత్రిగారు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పేద ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నదని మంత్రి తుమ్మల వివరించారు. విద్య, వైద్యం, గృహనిర్మాణం, రైతు సంక్షేమం, మహిళా అభివృద్ధి, మైనారిటీలకు ఆర్థిక సహాయం వంటి అనేక పథకాలు ప్రజలకు చేరుతున్నాయని తెలిపారు. ఈ పథకాల ఫలితాలను ఇంటింటికి తీసుకెళ్లి ఓటర్లను చైతన్యపరచాలని ఆయన సూచించారు. అభివృద్ధి కార్యక్రమాల జాబితాను సిద్ధం చేసి ప్రతి బూత్ స్థాయిలో ప్రజలకు చూపించాలని మంత్రిగారు అన్నారు. ఇప్పటి వరకు ప్రతి డివిజన్లో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను సేకరించి, రాబోయే వారం సమావేశం కోసం సమగ్ర నివేదిక రూపొందించాలని ఆయన అధికారులను, నేతలను ఆదేశించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పార్టీ గెలుపే రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అని మంత్రి తుమ్మల అన్నారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను విని, వెంటనే పరిష్కరించే ప్రయత్నాలు చేయాలని సూచించారు. కార్యకర్తలు ప్రజలతో నిత్యం సంబంధాలు కొనసాగిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుంది. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు చేయడానికి సిద్ధంగా ఉంది. ఈ ఉపఎన్నికలో గెలుపు సాధించి జూబ్లీహిల్స్ అభివృద్ధికి కొత్త దిశ చూపించాలి అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

# పల్లెల్లో ఘనంగా ప్రారంభమైన పనుల జాతర

- గ్రామాల్లో వేడుకలను తలపించిన ప్రారంభోత్సవాలు ● ఉత్సాహంగా పనుల జాతరలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు ● మహబూబాబాద్ జిల్లాలో పనుల జాతరను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి సీతక్క ● పాల్గొన్న మంత్రులు దామోదర, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, వివేక్ తదితరులు ● మేము సైతం అంటూ ఉత్సాహంగా పాల్గొన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ● సామూహిక ఉద్యమంగా పనుల జాతర సాగటం పట్ల సీతక్క హర్షం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పనుల జాతర 2025 శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. రాష్ట్రంలోని దాదాపు అన్ని గ్రామాల్లో వేడుకలను తలపించేలా ఈ కార్యక్రమాలు సందడిగా సాగుతున్నాయి. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొనడంతో పల్లెలో పండుగ వాతావరణంలో పనుల జాతర కొనసాగుతోంది. ఈ సందర్భంగా గత సంవత్సరం పనుల జాతరలో చేపట్టి విజయవంతంగా పూర్తి చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు నిర్వహించగా, కొత్త పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ దఫా పనుల జాతర కోసం ప్రభుత్వం రూ.2,198 కోట్లు కేటాయించగా, రాష్ట్ర వ్యాప్తంగా లక్షకు పైగా అభివృద్ధి పనులు చేపట్టనుంది. పల్లెల్లో జీవనోపాధి, మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం, ఉపాధి సృష్టి వంటి రంగాల్లో పటిష్టమైన వునాది వేసేలా ఉపాధి హామీ నిధుల ద్వారా పనులు చేపడుతున్నారు. గ్రామ సభలు నిర్వహించి పారిశుధ్య కార్మికులను సన్మానించారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ గంగారం మండలంలోని వుట్టల భూపతి గ్రామంలో మంత్రి సీతక్క పనుల జాతరను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, పనుల జాతర అనేది కేవలం అభివృద్ధి కార్యక్రమం మాత్రమే కాదు, ఇది గ్రామీణ తెలంగాణకు ఒక పండుగ. ప్రతి గ్రామంలో ఒకేసారి అభివృద్ధి పనులు ప్రారంభం కావడం ద్వారా ప్రజల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. పల్లెల్లో మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం, ఉపాధి అవకాశాలు, వ్యవసాయ అనుబంధ పనులు ఏకకాలంలో ప్రారంభించడం సంతోషం. ఈసారి రూ.2,198 కోట్లతో లక్షకు పైగా పనులు ప్రారంభం అవుతున్నాయి. ఇది తెలంగాణ గ్రామీణాభివృద్ధి చరిత్రలో ఒక కొత్త మైలు రాయి అవుతుంది. పనుల జాతరలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, అధికారులందరికి ధన్యవాదాలు. విపక్ష ఎమ్మెల్యేలు సైతం ముందుకు వచ్చి పనుల పండుగలో పాల్గొనడం అభినందనీయం. ప్రజల భాగస్వామ్యం, ప్రజాప్రతినిధుల అంకితభావం వలన పనుల జాతర ఒక విజయవంతమైన సామూహిక ఉద్యమంగా నిలుస్తుంది అని పేర్కొన్నారు. పనుల జాతరలో మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, వివేక్, ప్రభుత్వ సలహాదాలు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు పాల్గొని పాఠశాలలకు ప్రహరి గోడలు, పశువుల పాకలు, అంగన్వాడీ, పంచాయతీ భవనాలకు శంకు స్థాపన, అవెన్యూ ప్లాంటేషన్, సీసీ రోడ్ల పనులకు శంకు స్థాపనలు చేశారు. పల్లెల్ల ప్రగతి పనులకు తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని స్పష్టం చేశారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు విజయుడు (అలంపూర్), అనిల్ జాదవ్ (బోథ్), కోవా లక్ష్మి (ఆసిఫాబాద్) కూడా ఈ జాతరలో భాగమయ్యారు. జోగులాంబ గద్వాల జిల్లా మానవోడు మండలం చంద్రశేఖర్ నగర్లో ఎమ్మెల్యే విజయుడు పశువుల పాక నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ములుగు జిల్లా కలెక్టర్ టీ.ఎస్. దివాకర్ ఏటూరునాగారం మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామ పంచాయతీలో పశువుల కొట్టాలు, ఇంకుడు గుంతలు ప్రారంభించారు.

నిర్మల్ జిల్లా థానూర్లో గత పనుల జాతరలో చేపట్టిన ఓపెన్ వెల్లు అధికారులు ప్రారంభించారు. యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని మర్యాల గ్రామ పంచాయతీలో జరిగిన పనుల జాతరలో విప్ బీర్ల ఐలయ్య, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ జీ. సృజన, జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామసభ నిర్వహించి అత్యధిక వేతన రేటు సాధించిన ఉపాధి కార్మికులు, వర్కర్లకు సన్మానం చేశారు. పనుల జాతరతో రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి వాతావరణం నెలకొంది. పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు పాల్గొనడంతో పనుల జాతర ప్రత్యేకతగా నిలుస్తోంది. ప్రజలకు ఉపాధి కల్పించడం, పల్లెల్లో సమగ్ర ప్రగతిని సాధించడం లక్ష్యంగా ఈ అభివృద్ధి జాతరను కొనసాగిస్తమని మంత్రి సీతక్క ప్రకటించారు.

ఆనాటి మరి ఇందిరమ్మ కాలం నుంచి నెహ్రూ గారి కాలం నుంచి కూడా దేశవ్యాప్తంగా అనేక మార్పులు తీసుకొచ్చి మరి పచ్చదనాన్ని సృష్టించడం కోసం హరిత విప్లవం తీసుకొచ్చి మరెక్కడికక్కడ నదుల మీద మరి ప్రాజెక్టులు కట్టినటువంటి చరిత్ర పంటలు డెవలప్ చేసినటువంటి చరిత్ర కాంగ్రెస్ పార్టీ కి ఉంది. కానీ బిఆర్ఎస్ బిజెపి కూడా పలుకొని రైతుల సంతోషాన్ని రైతులు వాళ్లు సంతోషిస్తుంటే రైతులు సంతోషంగా ఉంటే ఓర్వలేక ఈరోజు తెలంగాణ రాష్ట్రానికి రావాల్సినటువంటి నిధుల విషయంలో గాని యూరియా విషయంలో గాని కరెక్ట్ టైం మీద కట్టడి చేసినటువంటి విషయం మీ అందరికి తెలుసు యూరియ అనేది మరి ఢిల్లీ కేంద్ర ప్రభుత్వం ఏ ప్రభుత్వం ఉన్నా కేంద్రంలో వారి నుంచి మనకు వస్తా ఉంటది. వాళ్ళు ఇచ్చే వాళ్ళు ఇవ్వకుండా వాస్తవాలు మాట్లాడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఏకకాలంలో 9 రోజులలో 9000 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా వేసి ఇవాళ రైతులను సంతోషంగా ఉంచి రైతులు వ్యవసాయానికి పెట్టుబడి పెట్టుకునే కరెక్ట్ ముందు రోజుకే మేము డబ్బులు అందజేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అనేక సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంతో ఉంటే బాగుండదని కొంతమంది గిట్టని వాళ్ల కళ్ళు మండి తప్పుడు ప్రచారం చేయడం యూరియా పేరును వాడుకొని బిఆర్ఎస్ నాయకులు చేస్తున్నటువంటి కుట్రలో భాగంగానే జరుగుతఉంది కాబట్టి మా నాయకులు రాహుల్ గాంధీ గారు మా ప్రియాంక గాంధీ దేశంలో ఉన్న మా కాంగ్రెస్ పార్టీ ఎంపీలు అందరు కూడా తెలంగాణకు అత్యధికంగా యూరియాని ఇవ్వాలని పార్లమెంటులో పార్లమెంటు బయట గొడవ చేస్తుంటే డిమాండ్ చేస్తున్నటువంటి విషయం కూడా మీకందరికీ తెలుసు. కాబట్టి మా రాష్ట్ర నాయకత్వం గానీ మా ప్రభుత్వం గానీ ఎప్పుడు కూడా రైతుల పక్షాన ఉంటుంది తప్ప రైతుకు వ్యతిరేకంగా చేయదు యూరియా అనేది మా చేతులు లేకపోవడంతోటి ఈ కొరతను మనం చూస్తా ఉన్నాం కొన్ని చోట్ల తీసుకున్నటువంటి వాళ్ళు కొంత దళారీలు కూడా అక్కడక్కడ యూరియా బ్లాక్ చేస్తున్నారని మాటలు వినపడుతున్నాయి.. ఇప్పటివరకు వాస్తవానికి ఉన్న దాంట్లో ఏ రైతుకు ఎంత పోతుంది అనేది క్లియర్గా రాసుకుని స్టార్టింగ్ నుంచి రాస్తే కొంత మనకు కూడా అర్థమయ్యేది ఇంకా రావాల్సినంత రాలేదు వచ్చింది కూడా కొంతమంది తీసుకున్న వాళ్ళకే పోతుంది లేదా ఇంకా కొంతమంది తీసుకొని అక్కడక్కడ వింటున్నాం. మా పోలీస్ శాఖకు మా అగ్రికల్చర్ శాఖ కూడా ఇక్కడ మన జిల్లా స్థాయిలలో మేము ఆదేశించడం జరిగింది వాళ్ల మీద కఠినమైనటువంటి చర్యలు తీసుకుటాం ఏ రోజుకి ఎంత అవసరం పడుతుందో అంత వచ్చే విధంగా ఇప్పటివరకు మేము ప్రయత్నం చేసిన గత నాలుగు రోజులు కొద్దిగా కొరత ఏర్పడ్డది దాన్ని కూడా నిన్న మొన్న మాట్లాడి నిన్న కొత్త యూరియా వచ్చే విధంగా చేయడం జరిగింది. ఇంకా కొంత యూరియా కొత్తగూడ మరియు గంగారం కు కూడా వస్తా ఉంది. మనకు మొక్కజొన్న రైతు లకు ఎక్కువగా ఉండడంతోటి ఇంకా కూడా మనకు ఈ ప్రాంతంలో కనిపిస్తుంది కావున మనకు యూరియా అవసరం ఎక్కువగా ఉంది. బీజేపీ తో పోరాటము ఒక దిక్కు విజ్ఞప్తులు ఈ రకంగా రాష్ట్రంలో కేంద్రంలో ఉన్న ఎంపీలందరు కూడా ఈ యూరియా తీసుకురావడం కోసం ప్రయత్నం చేస్తున్నారు.

దుబ్బాగూడెం రోడ్డు గురించి...

రోడ్డు వైండింగ్ జరుగుతది దానికోసం మళ్లీ నెక్స్ట మీటింగ్లో ప్రపోసల్స్ కూడా పెడితే ఇప్పుడు ఆల్రెడీ సాంక్షన్ లో ఉండి దుబ్బగూడం లాంటి రోడ్ల మనకు ఇబ్బందికరమైన పరిస్థితి పబ్లిక్ కూడా చాలా ఇబ్బంది పడుతున్నారు దానికి పర్మిషన్ వచ్చింది ఆ వర్క్ కూడా మేము ఫారెస్ట్ వల్లనే చేయమంటుంది ఎందుకంటే పబ్లిక్ ఇబ్బంది పడుతున్నారు ఏ కాంట్రాక్టర్ ఏ కార్యకర్త కాదు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఎగ్జిక్యూషన్లో వాళ్ల యొక్క డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలోని ఆ రోడ్డును కూడా కొంత కంప్లీట్ చేస్తాం అది తొందరలోనే టెండర్లు కూడా పిలవడం జరుగుతుందని.. మంత్రి సీతక్క అన్నారు.

## త్వరలో జోగులాంబ ఆలయానికి పూర్వ వైభవం

- రూ. 345 కోట్లతో మాస్టర్ ప్లాన్ సిద్ధం ● రూ. 4.9 కోట్లతో తక్షణమే పనులు ప్రారంభం ● జోగులాంబ ఆలయ పునరుద్ధరణ కమిటీ సమావేశంలో నిర్ణయం



హైదరాబాద్ః జోగులాంబ ఆలయానికి త్వరలోనే పూర్వ వైభవం కల్పించాలని, అందుకు రూ. 345 కోట్లతో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తూ ఐదవ శక్తి పీఠం జోగులాంబ ఆలయ పునరుద్దరణ కమిటీ ప్రత్యేక సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి అధ్యక్షతన జరిగిన జోగులాంబ ఆలయ పునరుద్దరణ కమిటీ ప్రత్యేక సమావేశంలో ఎండోమెంట్స్ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ , కమిషనర్ వెంకట్రావు గారు, ధార్మిక సలహాదారు, స్థపతి గోవింద హరి , మూర్తి , రోడ్లు, భవనాలు, ఆర్కియాలాజీ, ఎండోమెంట్స్ సహా పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. జోగులాంబ ఆలయ పునరుద్దరణ కోసం రూ. 4.9 కోట్లతో తక్షణమే పనులు ప్రారంభించాలని, ఆలయ పునరుద్దరణ పనులు మూడు దశలలో చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. హైవేలలో షైనేజ్ బోర్డులు ఏర్పాటు చేయాలని, అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని, సౌండ్ అండ్ లైట్ షో, బస్ స్టాండ్స్ నిర్మాణాలు వెంటనే చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు చిన్నారెడ్డి పేర్కొన్నారు.

రానున్న రోజుల్లో యాగ శాలలు, గోశాల, పెద్ద మ్యూజియం, సీసీటీవీ లు, కార్ పార్కింగ్, ప్రవచనం కేంద్రం, ఆలయ పురాతన కట్టడాలకు ఇబ్బంది కలిగించకుండా నూతన నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు చిన్నారెడ్డి వివరించారు.

## గోదావరి-కావేరి అనుసంధానంపై

# ఆరో విడత సంప్రదింపులు

హైదరాబాద్ : గోదావరి– కావేరి నదుల అనుసంధానంపై జాతీయ నీటి అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆరో విడత సంప్రదింపుల సమావేశం ప్రారంభమైంది. కేంద్ర జలసంఘం ఛైర్మన్ అతుల్జైన్ నేతృత్వంలో జలసౌధలో జరుగుతున్న ఈ భేటీకి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల అధికారులు హాజరయ్యారు. మధ్యప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల అధికారులు వర్చువల్గా హాజరయ్యారు. గోదావరి జలాల్లో ఛత్తీస్గఢ్కు కేటాయించిన 145 టీఎంసీల నీటిని కావేరికి అనుసంధానించాలన్నది ప్రతిపాదన.. ఇందుకోసం ఇచ్చంపల్లి వద్ద ఆనకట్ట నిర్మించి అక్కడి నుంచి గోదావరి నీటిని కావేరికి మళ్లించాలని భావిస్తున్నారు. దీనికోసం అన్ని భాగస్వామ్య రాష్ట్రాలతో మాట్లాడి ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లే ప్రక్రియ గత కొంత కాలంగా కొనసాగుతోంది. ఇందులోభాగంగానే ఇవాళ ఆరోవిడత సంప్రదింపులు జరుగుతున్నాయి.



# కేంద్రం సహకరించాలి

- రాష్ట్ర ప్రభుత్వం ఎరువులను తయారు చేయదు ● కేంద్ర ప్రభుత్వమే యూరియా సరఫరా చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వం విత్తనాలను సరఫరా చేస్తుంది ● తెలంగాణను అభివృద్ధి పథంలో నడమడమే సర్కార్ లక్ష్యం
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రారంభించిన పనుల జాతర ● హుస్నాబాద్ లో 46 పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు ● గ్రామ పంచాయతీలు ,అంగన్వాడీలు ,రోడ్లు గ్రామీణ ప్రాంతాల సమస్యల పరిష్కారం
- రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కేంద్రం యూరియా సరఫరా చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం విత్తనాలను సరఫరా చేస్తుందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేతలు రాష్ట్ర ప్రభుత్వం పై నిందలు వేస్తున్నారని అన్నారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఈరోజు పనుల జాతర కార్యక్రమం ద్వారా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో 46 పనులకు సంబంధించి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసినట్లు తెలిపారు. పనుల జాతర – 2025 (పనుల ప్రారంభోత్సవం, కొత్తగా ప్రారంభించే పనులకు భూమిపూజ కార్యక్రమం) లో బాగంగా హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామంలో 12 లక్షల రూపాయల వ్యవయంతో నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్. అనంతరం వీర్లగడ్డ తండా లో 20 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్లకు,గ్రామ ప్రజలకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. గ్రామ పంచాయతీ లు ,అంగన్వాడీ లు ,రోడ్లు గ్రామీణ ప్రాంతాల సమస్యలు ఈ కార్యక్రమం ద్వారా పరిష్కరిస్తున్నాం. భవిషత్ లో గ్రామాల్లో పూర్తిగా ప్రజా సమస్యలు తొలిగేల ప్రభుత్వ కార్యక్రమాలు ఉంటాయి. పనుల జాతర పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి అయినవి..సంక్షన్ అయి పనులు ప్రారంభం కానివి వాటికి శంకు స్థాపన చేసే కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నాయి.. గ్రామాల్లో వైద్యపరంగా ,వ్యవసాయ పరంగా అన్ని కార్యక్రమాలు చేస్తున్నాం. ఈ ప్రాంత ప్రజలకు గౌరవెల్లి గుండెకాయ లాంటిది. ప్రాజెక్ట్ భూసేకరణ జరుగుతుంది..కాలువల నిర్మాణాల పనులు ప్రారంభం అవుతాయి. కాలువలు తవ్వితే వ్యవసాయానికి నీళ్లు అందించడమే కాకుండా రైతుల ఆదాయం పెరుగుతుంది. ప్రభుత్వం పక్షాన త్వరలో ప్రాజెక్ట్ పూర్తవుతుంది.. ముఖ్యమంత్రి ,ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నా వెంట ఉండి పనులు నడిపిస్తున్నారు. హనుమకొండ జిల్లాలో భూసేకరణ కోసం 25 కోట్లు కేటాయించారు. కరీంనగర్ ,సిద్దిపేట జిల్లాకి కూడా డబ్బులు కేటాయిస్తాం. గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేయడం నా బాధ్యత. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజశేఖర్ రెడ్డి గారు ప్రాజెక్ట్ ప్రారంభించారు.. ఈనాడు నేను నిధులు కేటాయించి పనులు పూర్తి చేస్తున్న. ఎన్జీటి వేసిన కేసు కి సంబంధించి 10 కోట్లు రూపాయలు ప్రభుత్వం చెల్లించింది. భూసేకరణ పై మొత్తం రెవెన్యూ వ్యవస్థ పని చేస్తుంది. గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసి ఈ కాంత రైతాంగానికి నీళ్ళు అందిస్తా.

దేవాదుల ద్వారా భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాలకు..చిగురు మామిడి,సైదాపూర్ మండలాలకు వరద కాలువ ద్వారా నీళ్ళు అందిస్తున్నాం. విత్తనాల ,విద్యుత్ బాధ్యత మాది..ఎరువులు కేంద్రం చేతిలో ఉంటుంది.ఎరువులు ఇప్పించాల్సిన బీజేపీ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తుంది. రైతులను రెచ్చగొట్టే విధముగా బీఆర్ఎస్ వ్యవహరిస్తుంది. ఎరువులకు సంబంధించి సమస్య పరిష్కారం చేస్తున్నాం..కేంద్రం సహకరించాలి.. ఎరువులు రాష్ట్ర ప్రభుత్వం తయారు చేయవు. బీజేపీ నీ డిమాండ్ చేస్తున్నాం..ఎరువులు ఇవ్వండి తెలంగాణ రైతాంగానికి క్షమాపణలు చెప్పండి. బీసీ రిజర్వేషన్ల పై కామారెడ్డి డిక్లరేషన్ నుండి కుల గణన కోసం లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులు ప్రతి ఇల్లు తిరిగి సమాచారాన్ని సేకరించారు. ఆ లెక్కలు సబ్ కమిటీ ద్వారా ఆమోదించుకొని కేబినెట్ ఆమోదం చేసుకొని శాసన సభలో ఆమోదం చేసుకున్నాం శాసన సభలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసి గవర్నర్ కు అక్కడి నుండి రాష్ట్రపతి కి పంపారు. కేంద్రంలో ఆ బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం ఆకాంక్షలకు అనుగుణంగా రిజర్వేషన్లు చేయాలి.

మేము కేంద్ర ప్రభుత్వ సంస్థల రిజర్వేషన్లు అడగడం లేదు. స్థానిక సంస్థలు విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు చేయాలి. కేంద్రం రిజర్వేషన్లకు మోకలడ్డుతుంది. ముస్లింల పేరుతో బీజేపీ రిజర్వేషన్లు అడ్డుకుంటుంది. పేద ముస్లిం లు దూదేకుల కాశీం కులాలు బీసీ లో 70 సంవత్సరాలుగా ఉన్నాయి. కొత్తగా ఇచ్చేది ఏం లేదు. శాసన సభ లో బిల్లు పెట్టినప్పుడు బీజేపీ సపోర్ట్ చేసింది..ఇప్పుడు అడ్డుకుంటున్నారు. మేము 42 శాతం రిజర్వేషన్లు తో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తాం. తెలంగాణ స్ఫూర్తితో జేఏసి గా ఏర్పడి రాష్ట్రాన్ని సాధించుకున్న విధంగా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేసి రిజర్వేషన్లు సాధించుకోవాలి. పారదర్శకంగా గ్రామాల్లో సమాచారాన్ని సేకరించడం..ఎంపైరికల్ డేటా ఉంది. రిజర్వేషన్లకు కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్న అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# సిద్ధిపేట హౌసింగ్ ఎఇ పై సస్పెన్షన్ వేటు

- అవినీతి ఆరోపణలపై సీరియస్ యాక్షన్
- అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు...ఎండి హెచ్చరిక

హైదరాబాద్ : ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల విషయంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కుంటున్న సిద్దిపేట గ్రామీణ మండల హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ కె.వెంకటయ్య ను విధులను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కె.హైమావతి ఆదేశాలు జారీ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా నిర్మాణవు పనులు చేపడుతున్న మేస్త్రీ నుంచి డబ్బులు డిమాండ్ చేసిన అంశంపై పలు పత్రికలు/మీడియాలో వచ్చిన కథనాలకు స్పందిస్తూ విచారణ జరిపిన అనంతరం ఈ చర్యలు తీసుకున్నారు. సిద్ధిపేట వెంకటాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణవు పనులు చేస్తున్న మేస్త్రీ చింతల వెంకటయ్యను, ఇంటికి 5 వేల చొప్పున లంచం ఇవ్వమని అడగినట్లుగా వార్తలు రావడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ సిఇఒ ఆధ్వర్యంలో విచారణ జరిపించారు. ఇందుకు సంబంధించి మేస్త్రీ రాతపూర్వరంగా కూడా వాంగ్మూలం ఇవ్వడంతోపాటు, ప్రాథమికంగా లభించిన ఆధారాలను అనుసరించి ఎఇ పై సస్పెన్షన్ వేటు వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. కాగా ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి లబ్ధిదారులు, అధికారులెవరకీ లంచాలు ఇతర్రతా వంటివి ఇవ్వవద్దని, ప్రభుత్వ సిబ్బంది ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వి.పి.గౌతం స్పష్టం చేశారు.



విద్య మనకు మంచి స్నేహితుడు. విద్యావంతుడైన వ్యక్తి ప్రతిచోటా గౌరవాన్ని పొందుతాడు.
సర్వేపల్లి రాధాకృష్ణన్



ఇతరుల తప్పుల నుంచి పాఠాలు నేర్చుకో. ఎందుకంటే అన్నింటిని నీ సొంత అనుభవంతో నేర్చుకోవడానికి నీకు ఈ జీవితకాలం సరిపోదు.
అక్కిరాజు సుందర రామకృష్ణ



అదుపు లేని ఆలోచనలు శత్రువు కన్నా ప్రమాదకరం.
అడవి బాపిరాజు

# తెలంగాణ ప్రజలకు బిగ్ అలర్ట్

- ఆగస్ట్ 31 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు బంద్
- ఆరోగ్యశ్రీ సీఈవోకు టీఏఎన్‌హెచ్‌ఏ లేఖ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ప్రజలకు బిగ్ అలర్ట్. పేద ప్రజల ఆరోగ్యానికి అండగా నిలిచే ఆరోగ్యశ్రీ సేవలు అతి త్వరలో నిలిచిపోనున్నాయి. ఆగస్ట్ 31 అర్ధరాత్రి నుంచి ప్రైవేట్ ఆసుపత్రులలో ఆరోగ్రశ్రీ సేవలు బంద్ కానున్నాయి. ఈ మేరకు తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ (టీఏఎన్హెచ్ఏ) ఓ ప్రకటన చేసింది. బకాయిల చెల్లింపులో జాప్యం, ఆర్థిక భారం కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు టీఏఎన్హెచ్ఏ తెలిపింది. గురువారం ఆరోగ్యశ్రీ సీఈవోకు టీఏఎన్హెచ్ఏ లేఖ రాసింది. జనవరిలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే రూ.1300–1400 కోట్ల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేసింది. బకాయిల చెల్లింపులు గణనీయంగా పెరగడంతో కొన్ని చిన్నఆస్పత్రులను మూసివేయాల్సిన పరిస్థితి నెలకొందని టీఏఎన్హెచ్ఏ అధ్యక్షుడు వద్దిరాజు రాకేష్ తెలిపారు. గత జనవరిలో ప్రభుత్వం 4–5 నెలల్లో బకాయిలను చెల్లిస్తామని హామీ ఇచ్చిందని, ప్యాకేజీలను కూడా సవరిస్తామని చెప్పిందని, ఆరు నెలలు గడిచినా అమలుకు నోచుకోలేదని రాకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. బకాయిలు వెంటనే చెల్లింపులు చేయాలని, ఆరోగ్యశ్రీ ప్యాకేజీలలో సవరణ చేయాలని టీఏఎన్హెచ్ఏ డిమాండ్ చేస్తోంది. ఆర్థిక భారాన్ని భరించలేక వైద్యులకు జీతాలు కూడా ఇవ్వలేకపోతున్నాం అని పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా 471 ప్రైవేట్ నెట్వర్క్ ఆస్పత్రులు ఉన్నాయని.. రూ.1300 నుంచి 1400 కోట్ల బకాయిలు ఉన్నట్టు తెలిపింది.

ఆరోగ్యశ్రీ బకాయిల పెండింగ్ అంశం గురించి గతంలోనే టీఏఎన్హెచ్ఏ హెచ్చరికలు జారీ చేసింది. అప్పుడు ప్రభుత్వం హామీలు అయితే ఇచ్చింది కానీ.. టీఏఎన్హెచ్ఏ హెచ్చరికలను సీరియస్గా పట్టించుకోలేదు. ఇన్ని రోజులు పెండింగ్ బిల్లుల కోసం వేచి చూశారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో ఆగస్టు 31 నుంచి ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయాలని టీఏఎన్హెచ్ఏ నిర్ణయం తీసుకుంది. ఆరోగ్యశ్రీతో పాటు జర్నలిస్టులు, ఉద్యోగుల హెల్త్ స్కీమ్స్ కూడా నిలిచిపోనున్నాయని తెలుస్తోంది.

# తెలంగాణ నిరుద్యోగులకు శుభవార్త

**వైద్యశాఖలో 1,623 పోస్టులకు నోటిఫికేషన్**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. 1,623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి శుక్రవారం సాయంత్రం నోటిఫికేషన్ వచ్చింది. తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని ఆస్పత్రుల్లో 1616, ఆర్టీసీ ఆస్పత్రుల్లో 7 పోస్టులను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులకు సెప్టెంబర్ 8 నుంచి 22వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానించనున్నారు. తాజా నోటిఫికేషన్ ప్రకారం పోస్టుల భర్తీ పూర్తయితే తెలంగాణ వైద్య విధాన పరిషత్ లోని ఆస్పత్రుల్లో స్పెషలిస్టు డాక్టర్ల సంఖ్య పెరగనుంది. తద్వారా జిల్లా, ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలోనూ వైద్యసేవలు మరింత మెరుగుకానున్నాయి. పల్లెలకు స్పెషాలిటీ వైద్య సేవలు చేరువ కానున్నాయని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర తెలిపారు. ఆరోగ్యశాఖలో ఇప్పటికే దాదాపు 8 వేల పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసిందని.. మరో 7వేల పోస్టులకు భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. ఒకటి కన్నా ఎక్కువ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే.. వేరేగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని నోటిఫికేషన్లో పేర్కొన్నారు.

# రాష్ట్ర బీజేపీ చీఫ్ అరెస్ట్.. ఖండించిన కేంద్ర మంత్రి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: గ్రేటర్ హైదరాబాద్లోని ప్రజా సమస్యలై సెక్రటేరియ్ వద్ద నిరసన కార్యక్రమానికి బీజేపీ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో చేవెళ్ల పర్యటనలో ఉన్న బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావును మొయినాబాద్ వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో అక్రమ అరెస్టులతో రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పివుచ్చుకనే ప్రయత్నం చేస్తుందని బీజేపీ రాష్ట్ర చీఫ్ రామచందర్ రావు మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అరెస్ట్ను తీవ్రంగా ఖండిస్తున్నట్లు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్తున్న ఆయన్ని ఎందుకు అరెస్ట్ చేశారని ఈ సందర్భంగా పోలీసులను ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం గత బీఆర్ఎస్ బాటలోనే పయనిస్తుందని మండిపడ్డారు. బీజేపీ కార్యకర్తల అరెస్టులతో తమ వైఫల్యాలను కప్పి వుచ్చుకోవాలనుకుంటుందంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు. అయినా బీజేపీ అంటే అంత భయమెందుకు అని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన చేస్తున్న బీజేపీ కార్యకర్తలను అరెస్ట్ చేయడం సిగ్గుచేటు అని అభివర్ణించారు. తక్షణమే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే అరెస్టయిన బీజేపీ కార్యకర్తలందరినీ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి సూచించారు. లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

# సేవ్ హైదరాబాద్ పేరుతో బీజేపీ ఆందోళన

- సచివాలయం వద్ద భారీ పోలీసు బందోబస్తు
- కరెంట్ తీగలు, గుంతల రోడ్లపై బీజేపీ ఫైర్
- బీజేపీ నేతలు, కార్పొరేటర్లపై హౌజ్ అరెస్ట్

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ఉత్కంఠ పెరిగింది. రాష్ట్ర సచివాలయం ముట్టడికి బీజేపీ పిలుపునివ్వడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సేవ్ హైదరాబాద్ పేరుతో బీజేపీ నేతలు సచివాలయం వద్ద నిరసనలు చేపట్టగా, పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలోని ఆరు జిల్లాల నుంచి భారీ సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు, నేతలు సచివాలయం వైపు చేరుకున్నారు. అయితే ముందస్తుగానే పోలీసులు కఠినమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. నిరసనకు దిగిన వారిని అదుపులోకి తీసుకుని, పోలీసు వాహనాల్లో తరలించారు. దీంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బీజేపీ ప్రధానంగా హైలైట్ చేసిన అంశాలుహైదరాబాద్లో ఇటీవల చోటుచేసుకున్న కరెంట్ తీగలతో జరిగిన మరణాలు, డ్రైనేజీ సమస్యలు, వర్షాకాలంలో మరింత ప్రమాదకరంగా మారిన గుంతల రోడ్లు. ఈ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయం లేకపోవడమే ప్రజలు ఇబ్బందులు పడటానికి కారణమని బీజేపీ ఆరోపిస్తోంది. జీహెచ్ఎంసీ, హైడ్రా, జలమండలి విభాగాలు తగిన సమన్వయంతో పనిచేయకపోవడం వల్ల సమస్యలు అలాగే కొనసాగుతున్నాయని నేతలు విమర్శించారు. నిరసనల నేపథ్యంలో ఇప్పటికే గ్రేటర్ పరిధిలో పలువురు బీజేపీ కార్పొరేటర్లు, కీలక నేతలను పోలీసులు హౌజ్ అరెస్టులో ఉంచారు.

# బడుగుల చదువుపై కుట్ర

- చదువు కుంటే పాలకులను ప్రశ్నిస్తారనే భయం
- రూ.8వేల కోట్లు ఫీజు బకాయిలు
- చదవు పూర్తయినా..సర్టిఫికెట్లను ఇవ్వని యాజమాన్యాలు
- బకాయిలు విడుదల చేయకుండా చోద్యం చూస్తున్న పాలకులు
- ఫీజు బకాయిలు, స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలి
- లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు తప్పవు
- వేలాది మంది బీసీ విద్యార్థులతో సంక్షేమ భవన్ ముట్టడి
- విద్యార్థుల ముట్టడికి మద్దతు తెలిపిన బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల చదువులపై కుట్ర జరుగుతుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వం పై మండి పడ్డారు. చదువులతో బీసీల్లో చైతన్యం వస్తే తమ ఆటలు సాగవని అందుకోసమే ఫీజు బకాయిలు, స్కాలర్ షిప్స్ విడుదల చేయడం లేదని ఆరోపించారు. రూ.బడుగు, బలహీన వర్గాల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన సంక్షేమ భవన్ ముట్టడి కార్యక్రమానికి వేలాది మంది విద్యార్థులు తరలి వచ్చారు. ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపిన ఎంపీ ఆర్.కృష్ణయ్య, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మట్లాడుతూ మూడు సంవత్సరాలుగా విద్యార్థుల స్కాలర్షిప్ బకాయిలు చెల్లించడం లేదు. పది నెలలుగా విద్యార్థులు రోడ్డు మీద వచ్చి ఉద్యమాలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు ఆర్థిక శాఖ కాంట్రాక్టర్లు అంటే చాలా ప్రేమ ఉంది కానీ అంటే పట్టించుకోవడం లేదు... ఆర్థిక శాఖ వైఖరి మార్చుకోకపోతే తీవ్ర తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 14 లక్షల మంది కాలేజీ విద్యార్థుల ఫీజు బకాయిలు రూ.8వేల కోట్ల వరకు ఉన్నాయి. ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ, విద్యార్థులు స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్లపై ఆధారపడి చదువుకుంటున్నారని, కానీ ప్రభుత్వం ఆలస్యం చేయడంతో యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నాయని విమర్శించారు. దీని వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆయన తెలిపారు. ఫీజు బకాయిలను వెంటనే చెల్లించకపోతే తీవ్ర స్థాయి ఉద్యమాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ,బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేష్, నందగోపాల్, ప్రీతం, సుధాకర్ ,చంద్రశేఖర్ ,రాజేందర్, లింగయ్య, రాఘవేందర్ , మణికంత ,నరసింహ గౌడ్ ,ఉమేష్ రాకేష్ ,అరవింద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పతనం ప్రారంభమైంది

- కేసీఆర్ పాలనలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదు
- అసమర్థుల వల్లే రైతులకు ఈ కష్టాలు
- వందేళ్ల విజన్ ఉన్న నాయకుడు కేసీఆర్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కేసీఆర్ హయాంలో ఏనాడూ కూడా రైతులు ఎరువుల కోసం రోడ్డెక్కలేదు. ధర్నా చేయలేదు. కానీ కాంగ్రెస్ పాలనలో మాత్రం అన్నదాతలు అరిగోస పడుతున్నారు. ఎరువుల కోసం రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక్క యూరియా బస్తా కోసం వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల వద్ద బారులు తీరుతున్నారు అన్నదాతలు. ఈ పరిస్థితులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందిస్తూ.. కేసీఆర్ పాలనను గుర్తు చేశారు. ఇది కదా నాయకత్వం అంటే.. ఇది కదా ముందు చూపు అంటే అని కేటీఆర్ పేర్కొంటూ.. కేసీఆర్ హయాంలో రైతులకు జరిగిన మేలును వివరించారు. నాడు సీఎం కేసీఆర్ సారథ్యంలో.. యూరియాను టైంకు తెప్పించడానికి ముందస్తుగా ఎన్నో ప్రణాళికలు చేసేవారు. అడుగడుగునా కసరత్తులు నిర్వహించి తెప్పించారు. వ్యవసాయ అధికారులతో కేసీఆర్ వరుస సమీక్షలు నిర్వహించేవారు. కేంద్రానికి సీజన్కు ముందే లెక్కలతో సహా వినతులు ఇచ్చేవారు. ఏపీలోని నౌకాశ్రయాలకు మన ఆఫీసర్లను పంపి ఆదేశాలు ఇప్పించేవారు. దక్షిణమధ్య రైల్వే అధికారులకు స్వయంగా కేసీఆర్ ఫోన్లు చేసేవారు. 25 స్పెషల్ గూడ్స్ రైళ్ల ఏర్పాటుకు ప్రత్యేకంగా విజ్ఞప్తులు చేసేవారు. పక్కరాష్ట్రం రవాణా శాఖ మంత్రితో నేరుగా సంప్రదింపులు, ఏకంగా 4 వేల లారీలను రంగంలోకి దించేలా సన్నాహాలు చేసేవారు. పోర్టుల నుంచి నేరుగా మండలాలకు తరలించే వ్యూహాలు, ప్రతి రైతుకు సమయానికి యూరియా అందేలా చర్యలు తీసుకున్నారు. నేరుగా గ్రామాల్లోనే సరఫరా చేసేలా పకడ్బందీ ఏర్పాట్లు, తెలంగాణలో ఏ ప్రాంతంలోనూ కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకునేవారు అని కేటీఆర్ పేర్కొన్నారు. ఇది కదా వ్యవస్థను నడిపించే విధానం.. ఇది కదా రైతును రాజును చేసే సంకల్పం అని కేటీఆర్ స్పష్టం చేశారు. చిల్లర రాజకీయాలు తప్ప.. పరిపాలన తెలియని అసమర్థులు.. రాజ్యమేలడం వల్లే రైతులకు ఈ కష్టాలు.. కన్నీళ్లు మిగిలాయన్నారు. ఓవైపు బూతులు తప్ప చేతలు రాని ఢిల్లీ పార్టీల నాయకులకు.. మరోవైపు వందేళ్ల విజన్కు నిలువెత్తు రూపమైన కేసీఆర్కు.. ఉన్న స్పష్టమైన తేడా ఇది అని నాలుగుకోట్ల తెలంగాణ సమాజానికి అర్థమైపోయింది..!! రైతును అరిగోస పెడుతున్న వాళ్ల పతనం ప్రారంభమైంది..!! అని కేటీఆర్ పేర్కొన్నారు. జై కిసాన్.. జై కేసీఆర్ అని కేటీఆర్ నినదించారు.

# మద్యం దుకాణాల్లో గౌడ కులస్తులకు 25 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందే

**మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**



తెలంగాణ బ్యూరోప్రతినిధి : కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గౌడ కులస్తులకు ఇచ్చిన హామీ ప్రకారం మద్యం దుకాణాల్లో 25 శాతం రిజర్వేషన్లు కల్పించాలని గౌడ సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్లోని గన్ పార్కు వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమానికి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు, మహిళలకు, నిరుద్యోగులకు, విద్యార్థులకు, కుల వృత్తులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసింది. హైదరాబాద్లో కల్లుపై కుట్ర చేసి కల్లును బంద్ చేయడం జరిగింది. గొల్ల కరుమలకు రూ. 3లక్షలు ఇస్తామని చెప్పి రూ. 3 లక్షలు ఇవ్వలేదు, ఒక్క గొర్రె ఇవ్వలేదు. ముదిరాజ్లకు చేపలు ఇవ్వలేదు. తెలంగాణలో 2 సంవత్సరాలలో తాటి, ఈత చెట్లపై నుండి ప్రమాదానికి గురై, 1145 మంది గీత కార్మికులు చనిపోయారు, తక్షణమే వారి కుటుంబాలకు ఇచ్చిన హామీ ప్రకారం ఒక్కొక్క కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి. హైదరాబాద్లో మూసివేసిన కల్లు దుకాణాలను వెంటనే తెరవాలి అని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలి. వైన్ షాపులలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో గౌడ కులస్తులకు 15 శాతం ఇస్తే, కాంగ్రెస్ పార్టీ 25 శాతం ఇస్తామని హామీ ఇచ్చింది. 25 శాతం హామీని ఇవ్వకుండా, 15 శాతం అమలు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నాము, వెంటనే మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం సవరించి, గౌడ కులస్తులకు వైన్సలో 25 శాతం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. గౌడ్లపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ్ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజు గౌడ్, గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఐలి వెంకన్న గౌడ్, గౌడ ఐక్యసాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, బీసీ సమైక్య అధ్యక్షులు ఎస్ . దుర్గయ్య గౌడ్, జీబీఎన్ చీకటి ప్రభాకర్ గౌడ్, దామోదర్ గౌడ్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# కూకట్‌పల్లి బాలిక హత్య కేసు..

## నిందితుడు పదో తరగతి విద్యార్థి?



తెలంగాణ బ్యూరోప్రతినిధి: కూకట్పల్లి సంగీత్నగర్లో పదేళ్ల బాలిక సహస్ర దారుణ హత్య వెనుక మిస్టరీ వీడింది. పదో తరగతి విద్యార్థి బాలికను హత్య చేసినట్టు పోలీసుల దర్యాప్తులో వెల్లడైనట్టు సమాచారం. ఈనెల 18న మధ్యాహ్నం సమయంలో ఇంట్లో చోరీ కోసం వెళ్లి బాలిక ఉండటంతో హత్య చేసినట్టు గుర్తించారు. ప్రస్తుతం బాలుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు తెలిసింది. కాగా..సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం ముక్తాక్యాసారం గ్రామానికి చెందిన కృష్ణ, రేణుక దంపతులు ఐదేళ్లుగా కూకట్పల్లి సంగీత్నగర్లో నివాసం ఉంటున్నారు. కృష్ణ స్థానికంగా మెకానిక్ షెడ్డులో పనిచేస్తుండగా, రేణుక ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్. వీరికి కుమార్తె సహస్ర(10), కుమారుడు(7) ఉన్నారు. సహస్ర బోయిన్పల్లిలోని కేంద్రీయ విద్యాలయంలో ఆరో తరగతి చదువుతోంది. కుమారుడు ఇంటికి సమీపంలోని బడికి వెళ్తున్నాడు. సోమవారం ఉదయం యథావిధిగా తల్లిదండ్రులు విధులకు వెళ్లగా, వారి కుమారుడు పాఠశాలకు వెళ్లాడు. క్రీడోత్సవాల నేపథ్యంలో పాఠశాలకు సెలవు ఇవ్వడంతో బాలిక ఒంటరిగా ఇంట్లో ఉంది. తానే స్కూల్కు వెళ్లి తమ్ముడికి లంచ్బాక్సు ఇస్తానని బాలిక చెప్పడంతో తల్లి భోజనం సిద్ధం చేశారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో లంచ్ బాక్సు తీసుకురాలేదేమంటూ స్కూల్ సిబ్బంది.. కృష్ణకు ఫోన్ చేయడంతో ఆయన హుటాహుటిన ఇంటికి వెళ్లారు. తలుపు బయట నుంచి గడియ పెట్టి ఉండటంతో తెరిచారు. కుమార్తె శరీరంపై కత్తిపోట్లతో మంచంపై విగతజీవిగా కనిపించడంతో భయభ్రాంతులకు గురై కేకలు వేశారు. ఇరుగుపొరుగు వారు పోలీసులకు సమాచారమిచ్చారు.బాలిక శరీరంపై 20వరకు కత్తి గాయాలున్నాయి. మెడపైనే 10 ఉన్నాయి. పోస్టుమార్టం ప్రాథమిక నివేదిక ప్రకారం..హత్య సోమవారం ఉదయం 9.30–10.30 గంటల మధ్య జరిగినట్లు సమాచారం. ఆ సమయంలోనే బాలిక కేకలు వినిపించినట్లు పక్క భవనంలో నివసించేవారు పోలీసులకు సమాచారమిచ్చారు. డాగ్స్క్వాడ్, క్లూస్ టీం సభ్యులు ఆధారాలు సేకరించారు. జాగిలం ఘటనా స్థలం నుంచి నేరుగా కిందికి వెళ్లింది. దర్యాప్తులో భాగంగా సమీపంలోని సీసీ కెమెరాల ఫుటేజీలు సేకరించి.. గత ఐదు రోజులుగా అన్ని కోణాల్లో సమాచారం సేకరించిన పోలీసులు ఎట్టకేలకు నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది.

# కేటీఆర్‌కు రాజకీయంగా మెచ్యూరిటీ లేదు

**కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్తోపాటు ఆ పార్టీ ఎమ్మెల్యే కేటీఆర్పై కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జగ్గారెడ్డి మరోసారి మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్లో జగ్గారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. పదేళ్లు మంత్రిగా పని చేసిన కేటీఆర్కి రాజకీయంగా మెచ్యూరిటీ రాలేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ దీక్ష.. కాంగ్రెస్ పార్టీ చేసిన డిజైన్ అని అభివర్ణించారు. కేసీఆర్ జాక్పాట్ కొట్టాడు. కానీ మా వాళ్ళు కొట్ట లేక పోయారన్నారు. అన్నం లేకుండా కేసీఆర్ ఉండగలడా? అంటూ ఈ సందర్భంగా ఆయన సందేహం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతంగా మాట్లాడాల్సిన కేటీఆర్ నోరు జారుతున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలో కేటీఆర్ అమ్మమ్మ, తాతయ్య ఉండి ఉంటే.. అతడి చెంపపై కొట్టేవారన్నారు. కేసీఆర్ కుటుంబమంతా డ్రామా ఆర్టిస్టులని ఎద్దేవా చేశారు. తన ప్రశ్నలకు సమాధానం చెప్పే పరిజ్ఞానం కేటీఆర్కి ఉందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటుంబానికి క్యారెక్టర్ లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇవ్వక పోతే మీరెవరో ప్రజలకు కూడా తెలియక పోయేదని వ్యంగ్యంగా అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు నీకు చిల్లర పార్టీ అయిందా? అంటూ కేటీఆర్పై నిప్పులు చెరిగారు. నీ కుటుంబమంతా.. సోనియా గాంధీ ఇంటికి వెళ్లినప్పుడు చిల్లర పార్టీ అనిపించ లేదా? అంటూ కేటీఆర్కు ఈ సందర్భంగా జగ్గారెడ్డి చురకలంటించారు. కేసీఆర్ కుటుంబం.. రాజకీయంగా వెలుగుతుందంటే అందుకు కారణం కాంగ్రెస్ పార్టీనే అని ఆయన వివరించారు. కాంగ్రెస్ వల్లే తెలంగాణ వచ్చిందని కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన విషయాన్నికేటీఆర్ అప్పుడే మర్చిపోయాడా? అంటూ ప్రశ్నించారు. కేసీఆర్ రాజకీయ పాఠాలు నేర్చుకున్నది కాంగ్రెస్ పార్టీ నుంచే కదా అని ఆయన వివరించారు. కాంగ్రెస్ థర్డ్ క్లాస్ అయితే మీ నాన్న కేసీఆర్ కూడా థర్డ్ క్లాస్ అయినట్టేనంటూ కేటీఆర్ తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ చరిత్రను కేసీఆర్ను అడిగి తెలుసుకోవాలంటూ కేటీఆర్కు ఈ సందర్భంగా సూచించారు. తెలంగాణ బిడ్డ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాల్సింది పోయి కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తారా? అవకాశవాద రాజకీయాలు స్పష్టంగా కనిపిస్తున్నాయంటూ ఈ సందర్భంగా కేసీఆర్, కేటీఆర్ వైఖరులను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఎండగట్టారు.

# ఘోష్ కమిషన్ నివేదకపై స్టే ఇవ్వలేం

**కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్లపై విచారణ వాయిదా వేసిన హైకోర్టు**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ ఇచ్చిన నివేదికపై మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్రావు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను హైకోర్టు వాయిదా వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ నివేదికను రద్దు చేయాలని కోరుతూ కేసీఆర్, హరీశ్రావు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. వీటిపై శుక్రవారం ఉన్నత న్యాయస్థానం మరోసారి విచారణ చేపట్టింది. కమిషన్ నివేదికపై ప్రభుత్వ నిర్ణయాన్ని అడ్వకేట్ జనరల్ సుదర్శన్రెడ్డి కోర్టుకు అందించారు. అసెంబ్లీలో చర్చించిన తర్వాతే నివేదికపై ముందుకు వెళ్తామని సీజే ధర్మాసనానికి తెలిపారు. కమిషన్ నివేదికను వెబ్సైట్లో అప్లోడ్ చేయడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. నివేదిక వెబ్సైట్లో ఉంటే వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కౌంటర్ దాఖలుకు ప్రభుత్వం, కమిషన్కు 3 వారాలు, ప్రతివాదుల కౌంటర్పై జవాబివ్వడానికి పిటిషనర్లకు వారం గడువు ఇచ్చింది. అసెంబ్లీలో చర్చించిన తర్వాత కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలుంటాయని ఏజీ చెప్పిన నేపథ్యంలో ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాల్సిన అవసరం లేదని హైకోర్టు స్పష్టం చేసింది. అనంతరం విచారణను 5 వారాలకు వాయిదా వేసింది.

# సరూర్‌నగర్‌లో కిడ్నీ రాకెట్

**విశాఖకు చెందిన వైద్యుడు అరెస్ట్**

తెలంగాణ బ్యూరోప్రతినిధి: సరూర్నగర్ కిడ్నీ రాకెట్ కేసులో సీఐడీ పోలీసులు మరో నిందితుడిని అరెస్ట్ చేశారు. విశాఖకు చెందిన డాక్టర్ వెంకటరామ సంతోష్ నాయుడిని అరెస్టు చేసినట్టు తెలిపారు. కిడ్నీల విక్రయం కేసులో సంతోష్ నాయుడిని ఏ24 నిందితుడిగా చేర్చారు. విశాఖ నుంచి అతడు హైదరాబాద్కు వచ్చి ఆపరేషన్లు చేసినట్టు దర్యాప్తులో తేలింది. ఒక్కో కిడ్నీ ఆపరేషన్కు రూ.2.50లక్షలు తీసుకున్నట్టు గుర్తించారు. కిడ్నీ రాకెట్ కేసులో ఇప్పటి వరకు 19 మందిని అరెస్టు చేశారు. కేసులో మిగతా డాక్టర్లు, ఏజెంట్ల కోసం సీఐడీ పోలీసులు గాలిస్తున్నారు.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.25/EE-30/SDZ/GHMC/2025-26, తేది: 22-08-2025
**పని పేరు:** 1. వార్డు 149 బేగంపేట సర్కిల్-30 సికింద్రాబాద్ జోన్ GHMC - 1 లోని సంజీవయ్య పార్క్ సమీపంలోని బేబీ పాండ్ వద్ద ఉన్న శిథిలాల తొలగింపు. **అంచనా వ్యయం రూ. లక్షలలో: 6.00 లక్షలు. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది మరియు సమయం :** 23-08-2025 ఉ॥ 10.30 గం॥ల నుండి **బిడ్ సమర్పించుటకు చివరి తేది మరియు సమయం:** 25-08-2025 ఉ॥ 10.30 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** EE, సర్కిల్ - 30, GHMC, సికింద్రాబాద్, సెల్ నెం.7331181426 /7995468066. సంబంధిత అధికారి చిరునామా శ్రీ. సుబ్రహ్మణ్య SVRNRD, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-30, బేగంపేట్, సికింద్రాబాద్ జోన్, GHMC. మరిన్ని వివరాలను 'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-30, బేగంపేట్, GHMC
DIPR.RO.No.6920-PP/CL/Advt/1/2025-26 , Dt: 22-08-2025

**తెలంగాణ ప్రభుత్వం**
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నోటీసు నెం. 05/RD/DB/HD/D2/2025-26/Short Tender, తేది: 20-08-2025
3 (మూడు) పనులకు సంబంధించి రిజిస్టర్డ్ సంస్థలు/కాంట్రాక్టర్ల క్లాస్- V మరియు అంతకంటే ఎక్కువ నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) రంగారెడ్డి జిల్లా, గోషామహల్ ద్వారా ఆన్‌లైన్‌లో ఈ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు స్వీకరిస్తారు 1) రూ. 1.14 లక్షలు 2) రూ. 1.20 లక్షలు 3) రూ. 1.28 లక్షలు. ఇతర వివరాలను www.'e' Procurement gov.in వెబ్‌సైట్‌లో 21.08.2025 సా॥ 4.00 గంటల నుండి చూడవచ్చు. టెండర్ల స్వీకరణకు చివరి తేదీ 25.08.2025 నుండి 3.30 గంటల వరకు. టెండర్లు తెరవడానికి చివరి తేదీ 25.08.2025 సా॥ 4.00 గంటలకు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (ఆర్&బి) రంగారెడ్డి జిల్లా
DIPR.RO.No.6938-PP/CL/Advt/1/2025-26 , Dt: 22-08-2025

**తెలంగాణ ప్రభుత్వం**
పురపాలక సంఘ కార్యాలయము, దుబ్బాక
టెండరు ప్రకటన
నెం. E1/1399/15th FC/GF/2025, తేది: 22-08-2025
దుబ్బాక పురపాలక సంఘ పరిధిలో, సాధారణ/15వ ఆర్థిక నిధుల ద్వారా (1), సి.సి. డ్రెయిన్ నిర్మాణం కొరకు రూ. 7.00 లక్షలు, (2) సాధారణ నిధుల నుండి దుబ్బాక నుండి మల్లాయిపల్లి వెళ్ళే మార్గమున స్లాబ్ కల్వర్టు నిర్మాణం చేయుట కొరకు రూ. 2.50 లక్షలు, మొత్తం రూ. 9.50 లక్షలు మంజూరీ కాబడినవి. ఇట్టి పనుల నిర్వహించుటకు పనులను చేపట్టుటకు ఈప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు ఆహ్వానించనైనది. 1. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 23-08-2025 ఉ॥ 11.00 గం॥లకు. 2. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ చివరి తేది: 30-08-2025 మ॥ 4.00 గం॥లకు. 3. బిడ్ వాలిడిటీ పీరియడ్: 90 రోజులు. వివరములకు సంప్రదించు ఫోన్ నెం. 9390988378, 9391495430. పైన తెలిపిన పనుల ద్వారా టెండర్లు ఆహ్వానించనైనది. తదుపరి వివరములకు ఈప్రొక్యూర్‌మెంట్ www.eprocurement.telangana.gov.in సంప్రదించగలరు.
సం/- కమీషనర్, పురపాలక సంఘం, దుబ్బాక
DIPR.RO.No.6896-PP/CL/Advt/1/2025-26 , Dt: 22-08-2025

# మధ్యతరగతి జీవితాలకు కొత్త వరం హైడ్రోజన్ ఇందనం!

- మూడవ అతిపెద్ద ఆటోమొబైల్ మార్కెట్ గా భారత్
- భారత ఆటో పరిశ్రమ విలువ దాదాపు రూ.22 లక్షల కోట్లపై మాటే
- పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక స్వావలంబన, పారిశ్రామిక ప్రగతికి నూతన మార్గదర్శత్వం
- ప్రైవేట్ సంస్థలు, ప్రభుత్వ భాగస్వామ్యంతో పెరిగిన ఉపాధి అవకాశాలు
- మేక్ ఇన్ ఇండియా ఉద్యమం తో ఆయా రంగాల్లో నూతన ప్రణాళికలు, పరిశోధనలు

తేజస్విని
హైదరాబాద్

భారతదేశ ఆర్థిక వ్యవస్థలో ఆటోమొబైల్ రంగం ఒక ప్రధాన పాత్రను పోషిస్తోంది. అమెరికా, చైనా తరువాత మూడవ అతిపెద్ద ఆటోమొబైల్ మార్కె ట్‌గా భారత్ స్థిరపడింది. తాజా గణాంకాల ప్రకారం, భారత ఆటో పరిశ్ర మ విలువ దాదాపు రూ.22 లక్షల కోట్లను దాటింది. ఇది కేవలం పరిశ్రమ పరిమితులను సూచించడమే కాకుండా, దేశం వస్తు ఉత్పత్తులలో, వాణిజ్య బం ధాల్లో ప్రపంచంలో కీలకంగా ఎదుగుతున్నదనే నిదర్శనం. ఇంధన వినియోగంలోను భారత్ అభివృద్ధి చెందుతోంది. అయినప్పటికీ దేశం 85 శాతం వరకు ఆయిల్ దిగుమతులపై ఆధారపడుతోంది. ఇది నూతన ఆవి ష్కరణలకు, ప్రత్యామ్నాయ ఇంధనాల ఆవశ్యకతను నొక్కి చెబుతోంది.

ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఇటీవలచేసిన వ్యాఖ్యలు ప్రాధా న్యతను సంతరించుకున్నాయి. ఆయన స్పష్టంగా భవిష్యత్తులో హైడ్రోజన్నే ప్రధాన ఇంధనంగా భారత్ అభివృద్ధి చేయాలని, ఇందుకు తాము ప్రాము ఖ్యతనిస్తామని చెప్పారు. ఆయన మాటల్లో, భారత దేశంలో హైడ్రోజన్ ను చౌకగా అందిస్తే ఆయిల్ ఉత్పత్తి దేశాలతో పోటీ చేసే స్థాయికి వస్తామని, ఇంధన నూతన మార్గాన్ని ప్రపంచానికి సూచించగలమని స్పష్టం చేశారు. గడ్కరీ వ్యాఖ్యల వెనుక పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక స్వావలంబన, పారిశ్రామిక ప్రగతికి నూతన మార్గదర్శత్వం ఉన్నది.

ఇంతవరకు భారత్ పై ఆయిల్ దిగుమతుల భారం ఎంతమాత్రమైనా తగ్గలే దు. ప్రతి సంవత్సరం వేలాది కోట్ల రూపాయల విదేశీ మారకం ఆయిల్ కొనుగోలుకు ఖర్చవుతోంది. దీని వలన దేశీయంగా అభివృద్ధికి అనేక పరి మితులు ఏర్పడుతున్నాయి. హైడ్రోజన్‌ను స్థానిక స్థాయిలో తయారుచేసి, పునరుత్పాదక శక్తి వనరుల ద్వారా దాన్ని సరఫరా చేస్తే, దేశం పూర్తిగా ఆయిల్ దిగుమతుల నుంచి విముక్తి పొందవచ్చు. అత్యధికంగా పునరుత్పా దక విద్యుత్ వనరులు కలిగిన దేశంగా భారత్ హైడ్రోజన్ తయారీలో అధిక సామర్థ్యం దక్కించుకోవచ్చు.

హైడ్రోజన్ తయారీకి ప్రధానంగా విద్యుత్ అవసరం ఉంటుంది. విద్యుత్ ఖర్చు మొత్తం తయారీ వ్యయంలో 65 శాతం వరకు ఉంటుంది. ప్రస్తుతం భారత్ లో హైడ్రోజన్ మెటర్లు, ఎలక్ట్రోలైజర్ల అభివృద్ధి, పరిశ్రమలలో విని యోగదారులకు తక్కువ ధరకు విద్యుత్ అందుబాటులోకి తేవడం, ప్రైవేట్ సంస్థలు, ప్రభుత్వ భాగస్వామ్యత్వంతో ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఉన్నాయి. ఒడిషా, మహారాష్ట్ర రాష్ట్రాలు ఇప్పటికే స్పెషల్ పాలసీ లతో విద్యుత్ పంపిణీలో ముందుకు దూసుకుపోతున్నాయి. ప్రభుత్వ ప్రోత్సాహానికి తోడుగా మేక్ ఇన్ ఇండియా ఉద్యమం ఆయా రంగాల్లో నూతన ప్రణాళికలు, పరిశోధనలు చేపడుతోంది.

దేశంలో హైడ్రోజన్ ఫ్యూయల్ స్టేషన్లు వేగంగా పెరుగుతున్నాయి. అత్యాధు నిక హైవే రూట్లపై తొమ్మిది ప్రముఖ నగరాల్లో స్టేషన్లు ఏర్పాటయ్యాయి. అమరరాజా, ఎన్టీపీసి వంటివారు తనంత తాను ముందంజలో నూతన స్టేషన్లను నిర్మిస్తున్నారు. ఇప్పటికే లడఖ్లో హైడ్రోజన్ ఫ్యూయల్ బస్సులు ప్రయోగాత్మకంగా నడుస్తున్నాయి. ఇవే కాదు, మరిన్ని రాష్ట్రాల్లో ప్రైవేట్, ప్రభుత్వ రంగాల భాగస్వామ్యంతో ఫ్యూయల్ స్టేషన్లు ఏర్పాటుకు కార్యాచరణ ప్రారంభమైంది.

ఈ దిశగా భారత ప్రభుత్వం నూతన ప్రయత్నాలకు శ్రీకారం చుట్టింది. గ్రామీణ స్థాయిలో విద్యుత్ పంపిణీ కేంద్రాలు, సమర్థవంతమైన విద్యుత్ సరఫరా, ప్రభుత్వ పీఎల్ఐ స్కీములు తయారీ రంగాన్ని ఉత్సాహపరుస్తు న్నాయి. భారీ పరిశ్రమలలో, ముఖ్యంగా స్టీల్, ఎమ్మోన్, ఫర్టిలైజర్ రంగాలలో హైడ్రోజన్ వినియోగం కూడా పెరుగుతోంది. దీని వలన స్థానికంగా తయారీ వృద్ధి కలిగి, భారత్ దిగుమతుల నుండి ఎగుమతి చేసే స్థాయికి ఎదుగుతుంది.

ఇక మధ్య తరగతి ప్రజలకు హైడ్రోజన్ అధిక ప్రాధాన్యతను సంతరించు కుంటోంది. వాహనాల్లో నూతనంగా హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్స్ అందుబా టులోకి రాగానే ఇంధన ఖర్చు భారీగా తగ్గుతుంది. ప్రస్తుతం పెట్రోల్, డీజిల్ ధరల వల్ల నెలవారీ బడ్జెట్ పై భారమైన ప్రభావం పడుతోంది. కానీ హైడ్రోజన్ కు పెట్టే వ్యయం తక్కువగా ఉండటంతో, మధ్యతరగతి వర్గానికి మిగిలే ఆదాయం ఎలా పెరుగుతుందో ప్రత్యేకంగా గుర్తించవచ్చు. అంతే కాదు, కాలుష్యం దీని వల్ల తగ్గడం వల్ల వచ్చే మార్పులు వల్ల ఆరోగ్య ఖర్చులు కూడా తగ్గుతాయని నిపుణులు హామీ ఇస్తున్నారు. దీని వల్ల నగరాల్లో గాలి నాణ్యత మెరుగు, జీవన నాణ్యత అభివృద్ధి సాధ్యం.

హైడ్రోజన్ తయారీ వ్యాపాన్ని పెంచితే దేశంలో కొత్త పరిశ్రమలు వస్తాయి. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, స్టోరేజ్ టెక్నాలజీ హబ్లు, డిస్ట్రిబ్యూషన్ సర్వీసులు అభివృద్ధి చెందుతాయి. పరిశ్రమల్లో నూతన ఉద్యోగావకాశాలు, గ్రా మీణ రంగానికి ప్రత్యక్ష ప్రయోజనం కలుగుతుంది. ప్రభుత్వం ఇప్పటికే నేషనల్ హైడ్రోజన్ మిషన్‌ను ప్రారంభించింది. ఇందుకు పెద్ద ఎత్తున నిధుల కేటాయింపు జరిగింది. ప్రైవేట్-ప్రభుత్వ భాగస్వామ్యంతో సంవత్స రా నికి లక్షలాది మందికి ఉద్యోగాలు రాబోతున్నాయి. భవిష్యత్తులో భారత్ ఆయిల్ పై ఆధారపడి ఉండకపోతే, దేశ ఆర్థిక స్థిరత్వానికి, జాతీయ భద్రతకు, స్వదేశీ పథకాలకు మరింత బలం వస్తుంది. హైడ్రోజన్ రహదారుల ఆదాయాన్ని పెంచుతుంది, దేశం "ఎగుమతిదేశం"గా మారే దిశలో ఇది కీలక అంశం అవుతుంది. ఆయిల్ ప్రైజ్ షాక్స్, మెట్రో నగరాల్లో వాహన యజమానులపై సంక్షోభాలు ఇక వుండవు.

హైడ్రోజన్ ఆధారితం కేవలం వాహనాలకే కాదు. ఇండస్ట్రియల్ గ్రీన్ ఎనర్జీ విభాగంలో, ఇంధన నిల్వలో, విద్యుత్ ఉత్పత్తిలో, వ్యవసాయ రంగంలో దీని ప్రభావం మంచి స్థాయిలో ఉంటుంది. అప్పుడే దేశం తగ్గిన ఆయిల్ దిగుమ తులకు ప్రతిస్పందనగా విదేశాలకు హైడ్రోజన్ ఎగుమతులు పెంచే స్థాయికి చేరుతుంది. అంతేకాదు, వెయ్యి కోట్ల రూపాయల వరకు ఆదాయాన్ని సంపాదిస్తుంది. దేశ వృద్ధి రేటు పెరుగుతుంది, ప్రజలకు నూతన వనరులు లభిస్తాయి, డబ్బు విదేశాలకు పోకుండా దేశంలోనే తిరుగుతుంది.

ఇంత ప్రాముఖ్యతను కలిగి ఉన్న హైడ్రోజన్ తయారీ ప్రక్రియలో ముఖ్యాం శం విద్యుత్ ఖర్చును తగ్గించడమే. దీని కోసం ప్రభుత్వం ప్రత్యేక యాక్షన్ ప్లాన్తో ముందుకొస్తోంది. విద్యుత్ తయారీకి సోలార్, విండ్ ఎనర్జీ ముఖ్య ప్రయోజనాలుగా నిలుస్తాయి. ఎక్కువ విద్యుత్ ఉత్పత్తిని దేశవ్యాప్తంగా సబ్సిడీలతో అందుబాటులోకి తీసుకురావాలి. తద్వారా భారతదేశంలోని ప్రతి గ్రామం నుంచి పట్టణం వరకు హైడ్రోజన్ ఆధారిత వాహనాలు ప్రయాణించే రోజులు దగ్గరలోనే ఉన్నాయి.

హైడ్రోజన్ వాహనాలు, ఉత్పత్తి కేంద్రాలు, స్టోరేజ్, డిస్ట్రిబ్యూషన్ రంగాల్లో జరిగే మార్పులతో దేశీయంగా వేలాది ఉద్యోగాలు సృష్టి చెందుతాయి.

భారతే ప్రపంచానికి హైడ్రోజన్ ఇంధనాన్ని ఎగుమతి చేసే దిక్కుగా, ఆయిల్ ప్రభావాన్ని తగ్గించే మధ్య తరగతి ప్రజలకు, కొత్త మార్గాన్ని చూపిస్తూ ఉంది. పర్యావరణ



పరిరక్షణ, ఆర్థిక ప్రగతి, సామాజిక మార్పులో భారత ప్రజలు మరింత అభివృద్ధిని చూడబోతున్నారు.

ఈ రోజు మన దేశంలో హైడ్రోజన్ పై జరుగుతున్న పరిశోధనలు, అభివృద్ధి కార్యక్రమాలు అత్యంత వేగంగా ముందుకు సాగుతున్నాయి. భారత ప్రభు త్వం ఇప్పటికే భారీస్థాయిలో నిధులు కేటాయిస్తూ, విద్యుత్ చార్జీల్లో వెసులు బాట్లు ఇస్తూ తక్కువ ధరకు హైడ్రోజన్ తయారీ సాధ్యమైన విధానం కోసం ప్రయత్నిస్తోంది. దేశ వ్యాప్తంగా ఉన్న ప్రజలు నూతన శక్తి వనరులకి అలవా టు పడాలని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా హైడ్రోజన్ ఉత్పత్తి నెట్వర్క్ ఏర్పా టు చేయాలన్నదే లక్ష్యం. ఈ నూతన మార్గదర్శనంతో భారతదేశం సంప్రదా య వనరులకు పరిమితమయ్యే అవసరం లేకుండా ప్రత్యామ్నాయ ఇంధనం ద్వారా ప్రపంచ మార్కెట్లో ఆధిపత్యాన్ని కల్గించుకుంది.

హైడ్రోజన్ ఆధారిత వాహనాల ఉత్పత్తి చేసిన తరువాత అధిక స్థాయిలో మార్కెట్లోకి విడుదల చేస్తున్నారు. ప్రయివేట్ కంపెనీలు కూడా సాంకేతికత వినియోగంలో ముందడుగు వేస్తున్నాయి. నగరాల్లో రోడ్ ట్రయల్స్ కోసం ప్రభు త్వం సహకరించి మరిన్ని సంస్థలను ప్రోత్సహిస్తోంది. ప్రజలకు హైడ్రోజన్ వాహనాల ప్రాముఖ్యత తెలిసేలా ప్రచారం నిర్వహిస్తున్నారు. దేశంలోని విద్యుత్తు సంస్థలు, పరిశ్రమలు పునరుత్పాదక శక్తిని వినియో గిస్తూ హైడ్రోజన్ తయారీలో మంచి ఫలితాలు సాధిస్తున్నారు.

వాహనాలకు సరిపడే ఇంధనాన్ని ప్రత్యక్షంగా గ్రామీణ స్థాయికి అందించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. హైడ్రోజన్ స్టేషన్ల సంఖ్యను వేగంగా పెంచా లన్నది ప్రభుత్వ లక్ష్యం. ఇప్పటికే పరిశ్రమ, ట్రాన్స్పోర్ట్ రంగాల్లో నూతన ఉద్యోగాలు వస్తున్నాయి. కొత్తగా తయారయ్యే వాహన తరగతులకు పునరు త్పాదక విద్యుత్ ఆధారంగా ఉత్పత్తి చేసే శక్తి విభాగాన్ని మరింత అభివృద్ధి చేస్తున్నారు. ఇది గ్రామీణ యువతకు నూతన ఉపాధి మార్గాలు తెరుస్తోంది.

ప్రపంచ దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు మారితే భారత్ పై ప్రతికూల ప్రభావం చూపడం కూడా జాగ్రత్త పడాల్సిన విషయం. ఐతే, హైడ్రోజన్ తయారీకి సౌర, హవా విద్యుత్ ఆధారం అవుతాయి కాబట్టి ఈ ధరలపై ఆధారపడాల్సిన అవసరం ఉండదు. దేశ వ్యవస్థ మొత్తంలో నేషనల్ ఎనర్జీ గ్రిడ్ ఆధారంగా అసాధారణమైన ప్రయోజనాలు లభ్యమవుతాయి. భారత ప్రభుత్వం అవలంబిస్తున్న హైడ్రోజన్ మార్గదర్శకం అనేక పరిశ్రమలకు నూతన మార్గాలు తెరుస్తోంది. ప్రధానంగా స్టీల్, రసాయన, ఎరువుల పరిశ్ర మలు ఇప్పటికే హైడ్రోజన్ వినియోగాన్ని ప్రారంభించాయి. ఇందులో గ్రీన్ హైడ్రోజన్ వాడకానికి ప్రాధాన్యం పెరుగుతోంది. దీని ఫలితంగా ఎగుమ తుల సూచికలు పెరుగుతున్నాయి. విదేశాలకు ఇంధనాన్ని సరఫరా చేసే సత్తా ఉన్న దేశాల జాబితాలో భారత్ తన స్థానం సంపాదించబోతుంది.

మరెక్కడైనా దేశ ఆర్థిక వ్యవస్థను లాభపడి, మధ్య తరగతి ప్రజలకు నూతన అవకాశాలు ఇప్పించే నిమిత్తం ప్రారంభిస్తున్న హైడ్రోజన్ ప్రాజెక్టులు గ్రామీ ణ స్థాయిలోనూ ఉపాధిని కల్పిస్తాయి. వ్యవసాయం నుంచి చిన్న పరిశ్రమల వరకు ఇక హైడ్రోజన్ శక్తి పరిమితి లేకుండా అభివృద్ధికి దోహదపడుతుం ది. దీని వలన గ్రామీణ జీవనస్థాయిలోనూ ప్రతి ఇంటికి మార్పు వస్తుంది.

ఇక ఆరోగ్య పరంగా చూస్తే హైడ్రోజన్ వాహనాల వల్ల ఎలాంటి వ్యర్థాలు లేదా ఎక్కువ ధ్వని కాలుష్యం ఉండదు. వాయు కాలుష్యాన్ని తగ్గిస్తాయి. పెద్ద నగరాల్లో గాలి నాణ్యత మెరుగుపడుతుంది. శ్వాసజనిత రోగాలలో తగ్గుదల వస్తుంది. కుటుంబాల్లో ఆరోగ్య భారం తగ్గనుంది. ప్రభుత్వ ఆర్థిక వ్యయాన్ని పెంచాల్సిన అవసరం ఉండదు.

ఆర్థికంగా చూసినపుడు, మధ్య తరగతి జీవితాలలో నెలవారీపు ఇంధన ఖర్చు భారీగా తగ్గిపోతుంది. ఇప్పటికే పెట్రోల్, డీజిల్ ధరల ప్రభావం సామాన్య కుటుంబాలపై చాలా ఉంది. కానీ హైడ్రోజన్ వాహనాలతో ఆ భారాన్ని తగ్గించుకోవచ్చు. అయినదీ ఆరోగ్య వ్యయాలను కూడా తగ్గించడం లో హైడ్రోజన్ కీలకంగా నిలుస్తుంది. జాతీయ స్థాయిలో పరిశ్రమలు అభివృద్ధి చెందడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఉపాధి అవ కాశాలు పెరగడమంటే మధ్యతరగతి వర్గ కుటుంబాలకు స్థిరమైన ఆదా యం, ఎక్కువ జీవనాభివృద్ధి. ప్రజలకు నమ్మకం కలుగుతుంది. ప్రభుత్వం ప్రోత్సహణ చర్యల ద్వారా మరిన్ని యువతను పరిశోధన, అభివృద్ధితో పాటు మౌలిక రంగాల్లోకి తీసుకువస్తోంది.

భవిష్యత్ దిశగా చూస్తే, హైడ్రోజన్ తయారీ, వినియోగంలో భారత దేశం ఆధిపత్య స్థానాన్ని సంపాదించబోతుంది. ఇతర దేశాలకు ఇంధనాన్ని ఎగుమతి చేసే స్థాయికి చేరుతుంది. దీని వలన దేశంలోకి విదేశీ మారకం వస్తుంది. అంతేకాదు, దేశ అభివృద్ధికి బలమైన మార్గరేఖలు ఏర్పడతాయి. ఇతర దేశాల అనుభవాలను పరిశీలించినపుడు, హైడ్రోజన్ ఆధారిత పరి శ్రమలు ఆ దేశ ఆర్థిక సవ్యసాచిత్వానికి ప్రధాన ఆధారంగా మారాయి. భారత్ కూడా అదే మార్గంలో అడుగులు వేస్తోంది. దేశంలో శాస్త్రీయ పరి శోధనలకు స్థానం పెరుగుతోంది. పరిశ్రమల్లో నూతన ఉపాధి అవకాశాలు, కొత్త వ్యాపార మార్గాలు, పర్యావరణ పరిరక్షణ ఇలా ప్రతికూల ప్రభావాలేమీ లేకుండా, దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తుంది. ఈ విధానంతో భారతదేశం, ప్రపంచానికి వ్యత్యాసమైన ఒక ఆదర్శంగా అవతరి స్తుంది. దిగుమతిదేశం నుంచి ఎగుమతిదేశంగా మారేప్రతిసారి ప్రతి భారతీయుడు గర్వతరంగా భావించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి.

మధ్య తరగతి కుటుంబాలకు హైడ్రోజన్ ఆధారిత ఇంధనం ఎన్నోరకాల ప్రయోజనాలను అందిస్తుంది. ప్రస్తుతంలో భారతదేశంలోని మధ్య తరగతి ప్రజలు ప్రతి నెలా తమ ఆదాయంలో పెద్ద భాగాన్ని ప్రయాణ వ్యయాలకు కేటాయించాల్సి వస్తోంది. పెట్రోల్, డీజిల్ ధరలు రోజురోజుకీ పెరుగుతుం డటంతో, ఆటో రిక్షా, బస్సు, కార్ బయటపడే ఖర్చులను ఎదుర్కోవడం సామాన్య కుటుంబాలకు చాలా పెద్ద భారమై మారిపోయింది. ఈ పరిస్థితిలో హైడ్రోజన్ వాహనాల అందుబాటులోకి రావడం వాళ్ల ప్రయాణాన్ని తక్కువ ఖర్చుతో నిర్వహించుకోవడానికి ఉత్తమ మార్గంగా మారుతుంది.

హైడ్రోజన్ వాహనాల స్పెషాలిటీ ఎమిషన్స్ లేకుండా, తక్కువ, స్థిర ధరలో ఇంధనం అందించడం. దీని వల్ల నెలవారి బడ్జెట్లో ప్రయాణ ఖర్చు భారీగా తగ్గిపోతుంది. ఉదాహరణకు, హైడ్రోజన్ తయారీకి రిన్యూవబుల్ ఎనర్జీ వనరులు ఉపయోగించడం వల్ల ఉత్పత్తి ధర పెట్రోల్, డీజిల్తో పోలిస్తే చాలా తక్కువగా ఉంటుంది. ప్రభుత్వ ప్రోత్సాహకాల రాకతో ఈ ఇంధనాన్ని మరింత చౌకగా ప్రతి తరగతికి అందుబాటులోకి తేవచ్చు. దీని వల్ల మధ్య తరగతి కుటుంబాల ఆదాయంలో గణనీయమైన స్వేచ్ఛ కలగనుంది.

ఈ ఆర్థిక ప్రయోజనాలు కేవలం బస్సు, కార్ కస్టమర్లకే పరిమితం కాకుండా, పట్టణాల్లో మరియు గ్రామీణ ప్రాంతాల్లోనూ వినియోగదారులకు ఉపయోగపడతాయి. హైడ్రోజన్ ఆధారిత బస్సులు, ప్రయాణికులకు తక్కువ టికెట్ రేట్లు చెల్లిస్తాయి. ఇది రవాణా మూల్యాల్లో సరళీకరణను తీసుకొస్తుంది. స్కూటర్ల, ఆటోలకు కూడా తరువాతకాలంలో హైడ్రోజన్ ఇంధనం అందుబాటులోకి వస్తే, స్మాల్ బిజినెస్లు నడిపే చిన్న కుటుంబాలకు డైలీ ఓపరేషనల్ ఖర్చు మరింత తగ్గుతుంది. మరోవైపు, హైడ్రోజన్ వాహనాల వల్ల వాతావరణ కాలుష్యం తగ్గుతుంది. ఇది నగరాల్లో గాలి నాణ్యతను మెరుగుపరచడంతో పాటు, మధ్య తరగతి ప్రజల ఆరోగ్య ఖర్చును కూడా తగ్గించడంలో సహాయపడుతుంది. చిన్న పిల్లలు, వృద్ధులు ఎక్కువగా వచ్చే రెస్పిరేటరీ సమస్యలకు తగిన నివారణ లభిస్తుంది. ఇంధనపు ధరలు స్థిరంగా ఉండటం, జరిమానా, పన్నులు పెరగకపోవడం వల్ల నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు అడ్డుకట్ట పడుతుంది. ఇంకా, హైడ్రోజన్ ఆధారిత పరిశ్రమల పెరుగుదల వల్ల దేశంలో కొత్తగా ఉద్యోగ అవకాశాలు వస్తాయి. మధ్య తరగతి యువతకు ఇందులో భాగస్వామ్యంగా ఉద్యోగాలు దక్కుతాయి.

ఇది వారి కుటుంబ ఆదాయాన్ని పెంచడమే కాకుండా, జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో హైడ్రోజన్ తయారీ కేంద్రాలు ఏర్పడితే, స్థానిక సముదాయాలకు ప్రత్యక్షంగా ఉపాధి లభిస్తుంది. ఇది ఆ ప్రాంతాల అభివృద్ధిని ఆశ్చర్యకరంగా ఊపశృతి చేస్తుంది. మధ్య తరగతి ప్రజలు తమ ప్రాంతంలోనే ఉద్యోగాలకు అవకాశం పొందడం వల్ల వలసలు తగ్గిపోతాయి. దీని వలన మొత్తానికి మధ్య తరగతి ప్రజల జీవితాలలో అన్ని వృద్ధిలో, ఆరోగ్య సంరక్షణలో, ఖర్చుల్లో, ఉపాధి అవకాశాల్లో, జీవన నాణ్యతలో, ప్రయాణ సౌకర్యాల్లో హైడ్రోజన్ మరింత వెలుగు నింపుతుంది. స్థిరమైన, తక్కువ ఖర్చుతో ఇంధనం అందుబాటులోకి రావడం క్రాంతికారి ప్రయోజనం అవుతుందని ఇప్పటికే అనేక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

హైడ్రోజన్ భవిష్యత్తు ఇంధనం కావడంతో భారత దేశంలో మధ్య తరగతి ప్రజల జీవితాలలో విప్లవాత్మక మార్పులు సాధ్యమవుతాయి. చౌకగా లభించే, శుభ్రమైన, పర్యావరణ హితమైన హైడ్రోజన్ వాహనాలు వారి ట్రాన్స్పోర్ట్ ఖర్చులను గణనీయంగా తగ్గిస్తాయి. ఇంధనపైన ఆధారపడే ఖర్చులు తగ్గడం వలన వారి జీవన వ్యయాలలో సమగ్ర తగ్గుదల ఉంటుంది. ఈ వేదికగా, ఆరోగ్య నాణ్యత పెరుగుతూ, ఉద్యోగ అవకాశాలు, ఆర్థిక స్థిరత్వం, సామాజిక అభివృద్ధికి సహాయపడుతుంది. దేశం ఆయిల్ దిగుమతి మీద ఆధారపడే మార్గం నుండి పూర్తి స్థాయిలో స్వదేశీ, గ్రీన్ ఇంధనమై హైడ్రోజన్ ఆధారిత ఆర్థిక వ్యవస్థ దిశగా అడుగులు వేస్తోంది. హైడ్రోజన్ ద్వారా దేశం ఆర్థిక, పర్యావరణ పరిరక్షణలో ఒక కొత్త అధికారం సాధించి, సమాజంలో సుస్థిరత, సంక్షేమానికి గొప్ప పునాది పెడుతుంది. ఇది భారతీయుల జీవనంలో ఒక దిక్సూచి కావడంతోపాటు ప్రపంచానికి హైడ్రోజన్ రోల్ మోడల్ గా నిలవగల దిశను సృష్టిస్తుంది.

## ప్రపంచ అగ్రపథంలో దూసుకుపోతున్న భారత్ !

భారతదేశం ప్రస్తుతం చరిత్రలో ఒక అసాధారణ దశలో ఉంది. శతాబ్దాల పాటు వలస పాలన, స్వాతంత్ర్యం అనంతరం ఆర్థిక కష్టాలు, 1991లో ఆర్థిక స్వేచ్ఛాకరణ వంటి ఎన్నో దశలను ఎదుర్కొన్న భారత్, ఇప్పుడు 21వ శతాబ్దంలో వేగం అనే పదానికి కొత్త నిర్వచనాన్ని ఇస్తోంది. గత రెండు దశాబ్దాల్లో ప్రపంచ ఆర్థిక పటంలో భారత్ తన స్థానం క్రమంగా బలపరుచుకుంటూ వచ్చిందని చెప్పడం అతిశయోక్తి కాదు. ఇప్పుడు పరిస్థితి అంతా మారిపోయింది, ప్రపంచంలోని అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థలతో సమానంగా పోటీపడగల సామర్థ్యం భారత్ సొంతం చేసుకుంది. భారతదేశ అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు దూసుకుపోతోంది. ఒకప్పుడు అభివృద్ధి చెందుతున్న దేశంగా మాత్రమే భావించబడిన భారత్, ఇప్పుడు ప్రపంచ ఆర్థిక వేదికపై ప్రధాన పాత్రధారిగా ఎదుగుతోంది. వివిధ రంగాల్లో జరుగుతున్న వేగవంతమైన ప్రగతి, అంతర్జాతీయ పెట్టుబడిదారులు, పరిశ్రమలు మరియు ఆర్థిక నిపుణుల దృష్టిని ఆకర్షిస్తోంది. పట్టణీకరణ, మౌలిక సదుపాయాల విస్తరణ, సాంకేతిక ఆవిష్కరణలు మరియు శక్తివంతమైన విధానాల మేళవింపు వల్ల భారత ఆర్థిక వ్యవస్థ విస్తరణ వేగం పెంచుకుంది. ఆటోమొబైల్ రంగంలో భారతదేశం గత కొన్నేళ్లలో అద్భుతమైన వృద్ధిని సాధించింది. దేశీయ డిమాండ్ పెరగడం, ఎగుమతుల విస్తరణ, ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తిలో కొత్త పెట్టుబడులు రావడం వంటి అంశాలు ఈ రంగాన్ని మరింత బలపరిచాయి. పెద్ద ఎత్తున ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ప్లాంట్లు, అంతర్జాతీయ బ్రాండ్ల పెట్టుబడులు మరియు 'మేక్ ఇన్ ఇండియా' విధానం, భారత ఆటోమొబైల్ పరిశ్రమను ప్రపంచంలో అగ్రస్థానాల వైపు నడిపిస్తున్నాయి. రాబోయే దశాబ్దంలో భారత్, ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తి మరియు వినియోగంలో అతిపెద్ద మార్కెట్లలో ఒకటిగా అవతరించనున్నది.

హైవేల విస్తరణలో భారత్ ఇప్పుడుఒక విప్లవాత్మక దశలో ఉంది. నేషనల్ హైవే ప్రాజెక్టులు, ఎక్స్ప్రెస్వేలు, రీజినల్ కనెక్టివిటీ మార్గాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. రహదారుల నాణ్యత, వెడల్పు మరియు సాంకేతిక సదుపాయా లు అంతర్జాతీయ ప్రమాణాలకు చేరువవుతున్నాయి. దీనివల్ల సరుకురవాణా వేగవంతం అవడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల ఆర్థిక కార్యకలాపాలు కూడా పెరుగుతున్నాయి. లాజిస్టిక్స్ ఖర్చులు తగ్గడం, వ్యాపారాలు సులభతరం కావడం, పర్యాటకం విస్తరించడం వంటి లాభాలు హైవే అభివృద్ధి ద్వారా దేశానికి అందుతున్నాయి. భారతదేశ ఆర్థికాభివృద్ధిలో రవాణా మౌలిక వసతులు ఎప్పటినుంచో కీలక పాత్ర పోషిస్తున్నాయి. అయితే గత రెండు దశాబ్దాల్లో హైవేల విస్తరణ ఒక విప్లవాత్మక మార్పును తెచ్చింది. స్వాతంత్ర్యం అనంతరం కొద్ది సంఖ్యలోనే ఉన్న నేషనల్ హైవేలు, అప్పట్లో తక్కువ వెడల్పు, సదుపాయాలు లేని మార్గాలుగా ఉండేవి. రవాణా నెమ్మదిగా, ఖర్చుతో కూడుకుని ఉండేది. కానీ ఆధునిక భారత్ ఈ పరిమితులను అధిగమించి, అంతర్జాతీయ ప్రమాణాల హైవేల జాలాన్ని నిర్మిస్తోంది.

ప్రధాన మార్పు 1990ల చివర్లో 'గోల్డెన్ క్వాడ్రిలేటరల్' ప్రాజెక్టుతో మొదలైంది. ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్కతా నగరాలను కలిపే ఈ విస్తారమైన హైవే నెట్వర్క్ భారత ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపునిచ్చింది. ఈ మార్గాల అభివృద్ధి వల్ల సరుకు రవాణా వేగం పెరిగింది, ప్రయాణ సమయం తగ్గింది, లాజిస్టిక్స్ ఖర్చులు గణనీయంగా తగ్గాయి. ఈ విజయాన్ని ఆధారంగా చేసుకుని ప్రభుత్వం మరింత ఆత్మవిశ్వాసంతో రహదారి అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించింది.

ఈరోజు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా వేగవంతమైన నిర్మాణం జరుగుతోంది. ఆరు లేన్లు, ఎనిమిది లేన్ల ఎక్స్ప్రెస్వేలు, యాక్సెస్ కంట్రోల్డ్ హైవేలు ఏర్పడుతున్నాయి. ఢిల్లీ-ముంబై ఎక్స్ప్రెస్వే వంటి ప్రాజెక్టులు రవాణా విప్లవానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఈ ఎక్స్ప్రెస్వే పూర్తయ్యాక ఢిల్లీ నుంచి ముంబై ప్రయాణ సమయం సగానికి తగ్గిపోతుంది. ఇలాంటి ప్రాజెక్టులు వాణిజ్యం, పర్యాటకం, పరిశ్రమల విస్తరణకు అపూర్వమైన అవకాశాలను తెరుస్తున్నాయి. హైవే అభివృద్ధి కేవలం ప్రధాన నగరాలకే కాకుండా, గ్రామీణ ప్రాంతాలకూ ప్రాధాన్యం ఇస్తోంది. ప్రైమ్ మినిస్టర్ గ్రామీణ సడక్ యోజన ద్వారా పల్లెలకు పక్కా రహదారి సదుపాయాలు అందించబడుతున్నాయి. దీని వల్ల వ్యవసాయ ఉత్పత్తులు సమయానికి మార్కెట్లకు చేరడం, గ్రామీణ వ్యాపారాలు విస్తరించడం, ఆరోగ్యం మరియు విద్యాసేవలు సులభంగా అందుబాటులోకి రావడం జరుగుతోంది. అత్యాధునిక హైవేలు నిర్మాణంలో సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా వినియోగంలోకి వస్తోంది. టోల్ కలెక్షన్ కోసం ఫాస్ట్యాగ్ వంటి డిజిటల్ సిస్టమ్స్, స్మార్ట్ ట్రాఫిక్ మేనేజ్మెంట్, అత్యవసర సేవల కోసం హెల్ప్లైన్ సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి. అంతర్జాతీయ ప్రమాణాల రోడ్డు భద్రతా నిబంధనలు పాటించడం వల్ల ప్రమాదాల సంఖ్య కూడా తగ్గుతోంది. భారత హైవేల విస్తరణ ఆర్థిక వ్యవస్థకు అనేక లాభాలను తెచ్చింది. పరిశ్రమలకు ముడి సరుకులు వేగంగా చేరడం, పూర్తయిన ఉత్పత్తులను మార్కెట్కు తక్కువ సమయంలో పంపడం సాధ్యమవుతోంది. ఇది ఎగుమతుల పోటీ సామర్థ్యాన్ని పెంచుతుంది. పర్యాటక రంగం కూడా కొత్త రహదారుల వల్ల ఊపందుకుంది. దూరప్రాంతాల అందమైన ప్రదేశాలు ఇప్పుడు సులభంగా చేరవచ్చు, ఇది స్థానిక ఆర్థిక వ్యవస్థలకు ఆదాయ వనరుగా మారింది. భవిష్యత్తులో, భారత్ తన రహదారి నెట్వర్క్ను మరింత విస్తరించనుంది. గ్రీన్ఫీల్డ్ ఎక్స్ప్రెస్వేలు, సస్టైనబుల్ రహదారి నిర్మాణం, సోలార్ ఎనర్జీ ఆధారిత లైటింగ్ సిస్టమ్స్ వంటి ఆధునిక ఆలోచనలు అమలవుతున్నాయి. ఇవి కేవలం వేగవంతమైన రవాణాకే కాకుండా పర్యావరణ పరిరక్షణకూ తోడ్పడతాయి. గతంలో భారత రైల్వేలు నెమ్మదిగా నడిచే ప్రయాణికుల రైళ్లు, పరిమిత సౌకర్యాలు, మరియు పాత పద్ధతుల టెక్నాలజీతో ఎక్కువగా అనుసంధానించబడ్డాయి. కానీ గత దశాబ్దంలో రైల్వే రంగం ఒక గొప్ప మార్పు చూసింది. ఎలక్ట్రిఫికేషన్, సిగ్నలింగ్ ఆధునికీకరణ, హై-స్పీడ్ ట్రాక్ల నిర్మాణం, మరియు సరికొత్త రైలు మోడళ్ల ప్రవేశం %-% ఇవన్నీ కలసి రైల్వేలను ఒక అంతర్జాతీయ ప్రమాణాల నెట్వర్క్గా తీర్చిదిద్దుతున్నాయి.

అమృత్ కాల్ రైల్వే ప్రణాళిక, భారత రైల్వే వ్యవస్థలో ఒక మైలురాయి. వేగవంతమైన రైళ్లు, ఆధునిక సిగ్నలింగ్ సాంకేతికత, ఎలక్ట్రిఫికేషన్ మరియు హై-స్పీడ్ కారిడార్ల నిర్మాణం, రవాణా వ్యవస్థను పూర్తిగా మార్చివేస్తున్నాయి. ప్రయాణికుల సౌలభ్యం పెరగడం మాత్రమే కాకుండా, సరుకు రవాణాలోనూ విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. రైల్వే నెట్వర్క్ విస్తరణ వల్ల గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు ఉత్పత్తుల రవాణా వేగంగా జరుగు తోంది, దీని ఫలితంగా స్థానిక ఆర్థిక వ్యవస్థలు బలపడుతున్నాయి. పర్యావరణ పరిరక్షణ కూడా అమృత్ కాల్ రైల్వేలో కీలక పాత్ర పోషిస్తోంది. రైల్వే ఎలక్ట్రిఫికేషన్ను వేగంగా పూర్తి చేయడం ద్వారా డీజిల్ ఆధారాన్ని తగ్గిస్తున్నారు. సోలార్ పవర్, విండ్ ఎనర్జీ వంటి పునరుత్పాదక శక్తి వనరులను వినియోగించి రైల్వే ఆపరేషన్లను గ్రీన్గా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది కేవలం కార్బన్ ఉద్గారాలను తగ్గించడం మాత్రమే కాదు, దీర్ఘకాలంలో ఇంధన ఖర్చులను కూడా తగ్గిస్తుంది. స్టాక్ మార్కెట్లో భారత్ ప్రస్తుతం ప్రపంచంలో నాలుగో స్థానంలో నిలిచింది. 2025 నాటికి భారత స్టాక్ మార్కెట్ విలువ 5.2 ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు చేరింది, ఇది యునైటెడ్ కింగ్డమ్ మరియు లాటిన్ అమెరికా కలిపిన మార్కెట్ కంటే పెద్దది. అమెరికా, చైనా తర్వాత భారత్ స్టాక్ మార్కెట్ విలువలో అగ్రగామిగా నిలవడం, దేశ ఆర్థిక శక్తిని స్పష్టంగా తెలియజేస్తుంది. పెరుగు తున్న పెట్టుబడులు, ఐపిఓ ల విజయాలు, మ్యూచువల్ ఫండ్ల విస్తరణ, మరియు రిటైల్ ఇన్వెస్టర్ల చురుకైన భాగస్వామ్యం ఈ వృద్ధికి ప్రధాన కారకాలు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విషయంలో కూడా భారత్ మంచి స్థానంలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు భారత మార్కెట్ను దీర్ఘకాల వృద్ధి అవకాశాల కేంద్రంగా చూస్తున్నారు. 2025 నాటికి భారత్ సుమారు 130 బిలియన్ డాలర్ల ఎఫ్ డి ఐను ఆకర్షించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం సుమారు %వి%85 బిలియన్కి పైగా ఎఫ్ డి ఐ ను ఆకర్షించింది. ఇది ప్రపంచంలో అగ్ర ఐదు స్థానాలలో ఒకటి. అమెరికా, చైనా, సింగపూర్, హాంకాంగ్లతో పాటు భారతదేశం ఈ జాబితాలో ఉంది. ఈ వృద్ధికి స్థిరమైన రాజకీయ వాతావరణం, విస్తరిస్తున్న వినియోగదారుల మార్కెట్, మరియు సాంకేతిక మౌలిక వసతుల మెరుగుదల ప్రధాన కారణాలు. అమెరికా, చైనా, సింగపూర్, హాంకాంగ్ తర్వాత భారత్ ప్రధాన పెట్టుబడి గమ్యస్థానం గా నిలవడం, దీని భవిష్యత్ సామర్థ్యాన్ని స్పష్టంగా తెలియజేస్తుంది. బంగారు నిల్వల విషయంలో భారత్ ప్రపంచంలో ఎనిమిదవ స్థానంలో ఉంది. ఆర్థిక వ్యవస్థ బలోపేతం, మరియు అంతర్జాతీయ వేదికపై గౌరవనీయ స్థానం సాధించడం ద్వారా భారత్, అభివృద్ధి పథంలో ఒక అపూర్వమైన దశలో నిలిచింది. రాబోయే దశాబ్దంలో ఈ వృద్ధి మరింత వేగం పొందడం ఖాయం.

# ఏఐ కొంత మోదం - కొంత ఖేదం!

- భవిష్యత్ కాలం అంతా ఏఐ మాయనే
- ప్రపంచవ్యాప్తంగా దాదాపు 30 కోట్ల ఉద్యోగాలు హుష్
- అంతకుమించి కొత్త ఉద్యోగాలు సైతం పుట్టుకొచ్చే సూచనలు
- వచ్చే ఐదేళ్లలో ఎంట్రీ లెవెల్ ఉద్యోగాలు సగానికి సగం తగ్గే అవకాశం
- మనుషులు చేసే ఉద్యోగాల్లో చాలా వరకు అంతరించిపోయే ప్రమాదం

- బుగ్గన మధుసూదనరెడ్డి
9000369660

ఇక రాబోయే కాలం, భవిష్యత్ అంతా ఏఐ మాయనే ( ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ దే ). ఒక్క మాటలో చెప్పాలంటే కృత్రిమ మేధ అనేది ఏకంగా ప్రపంచాన్నే శాసించే రోజులు దగ్గర పడ్డాయి. అయితే ఏఐ కృత్రిమ మేధ దెబ్బకు 2045 నాటికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు 30 కోట్ల మందికి ఉద్యోగాలు పోయే ప్రమాద పరిస్థితులు సైతం తలెత్తే అవకాశం పొంచి వుంది. అదేమాదిరి ఈ ఏఐ ప్రభావం మూలాన అంతకుమించి కొత్త ఉద్యోగాలు సైతం పుట్టుకొచ్చే అవకాశాలు లేకపోలేదు. అంటే ఈ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ మన మానవాళికి కొంత మోదం, కొంత ఖేదం అన్న మాట. ఇక ఏఐ ఏ ఏ ఉద్యోగాలకు ఎసరు పెడుతుంది అనే విషయానికి వస్తే వచ్చే ఐదేళ్లలో ఎంట్రీ లెవెల్ ఉద్యోగాలు సగానికి సగం తగ్గిపోతాయి. అదేవిధంగా ఏఐ ప్రభావం వల్ల కొన్ని దేశాల్లో అందుబాటులోకి వచ్చిన డ్రైవర్ లెస్ వాహనాల మూలాన రాబోయే కాలంలో డ్రైవర్ ఉద్యోగాలు కూడా కనుమరుగు అవుతాయి అన్న మాట. అలాగే ప్రపంచవ్యాప్తంగా ఏఐ రోబోలు అందుబాటులోకి వచ్చినట్లయితే కర్మాగారాల్లో పనిచేసే నైపుణ్యాలు లేని కార్మికుల ఉద్యోగాలు అంతరించిపోతాయి. ఇక ఈ కామర్స్ రంగంలో ఏఐ వాడకం మెల్ల మెల్లగా పెరుగుతూపోతే మాత్రం రిటైల్ సేల్స్ ఉద్యోగులు ఇతర ఉపాధి మార్గాలు వెతుక్కొక తప్పని పరిస్థితి ఉద్భవించడం తథ్యం. అదేమాదిరి ఇప్పటికే అకౌంటింగ్ రంగంలో బుక్ కీపింగ్ సహా ప్రాథమిక అకౌంటింగ్ పనులన్నీ ఏఐ సహాయంతో ఆటోమేషన్ ద్వారా జరిగిపోతున్నాయి. కాబట్టి దీనివల్ల సైతం కిందిస్థాయి అకౌంటింగ్ ఉద్యోగాలు క్రమ క్రమంగా కనుమరుగయ్యే పరిస్థితులు కనుచూపు మేరలో కనిపిస్తున్నాయి. అంతేకాదు ఏఐ ద్వారా అందుబాటులోకి వచ్చిన నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ (ఎన్ఎల్పీ )సిస్టమ్స్ పురోగతి సాధిస్తున్న నేపథ్యంలో త్వరలోనే పత్రిక సంస్థలు, ప్రచురణ సంస్థల్లో ప్రూఫ్ రీడర్స్, ట్రాన్స్ లేటర్స్ ఉద్యోగాలు ఇకపై ఉండకపోయే పరిస్థితులు సంప్రాప్తించవచ్చును. ఒక్క మాటలో చెప్పాలంటే ఏఐ ప్రభావం వల్ల మనుషులు చేసే ఉద్యోగాల్లో చాలా వరకు అంతరించిపోయే ప్రమాదం సైతం బాగా పొంచి వుంది అనే మాట అక్షర సత్యం. ఇక ఏఐ వల్ల కొత్త ఉద్యోగాల పుట్టుక ఏ విధంగా ఉంటుంది అనే విషయానికి వస్తే డేటా సైంటిస్టుల మూలాన సంస్థకు అవసరం అయిన డేటా సమకూరి, ఆ డేటా సమాచారం సంస్థ నిర్ణయాలకు ఉపయోగపడేలా క్రోడీకరించి అందించడంలో వీరి పాత్ర అంతో ఇంతో ఉండి తీరుతుంది. ఇక మెషిన్ లెర్నింగ్ ఇంజనీర్స్ అంటే వీరు డేటా సైంటిస్టులకు, సాఫ్ట్ వేర్ ఇంజినీర్లకు మధ్య వారధిలా పనిచేస్తారు. ఇక రోబోటిక్స్ ఇంజనీర్లు అయితే ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్, మెకానికల్ కంప్యూటర్ ఇంజనీరింగ్ విభాగాల సమ్మిళిత పరిజ్ఞానంతో పనిచేస్తారు. ఇక సస్టైయినర్స్ ఉద్యోగాలు అయితే ఏఐ సిస్టమ్స్ నిర్దిష్టమైన రీతిలో పనిచేసేలా చూడటం, ఏఐ వల్ల అనుకోని పొరపాట్లు జరిగినప్పుడు వాటిని సత్వరమే సరిదిద్దడం. ఇంకా చెప్పుకుంటూ పోతే ఏఐ అండ్ సైబర్ సెక్యూరిటీ రీసెర్చర్స్, ఏఐ రీసెర్చ్ సైంటిస్ట్స్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ ఇంజనీర్స్, కంప్యూటర్ విజన్ ఇంజనీర్స్, ఏఐ సాఫ్ట్ వేర్ డెవలపర్స్, ఏఐ ఆర్కిటెక్ లు, ఏఐ ట్రైనర్స్, ఏఐ ఎథిసిస్టులు, ప్రాంప్ట్ ఇంజనీర్స్, ఎక్స్ ప్లయినర్స్ ఇలాంటి వారికంతా రాబోయే కాలంలో ఏఐ రంగంలో ఉద్యోగ అవకాశాలు బహు పుష్కలంగా ఉంటాయి అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు.

ఏదిఏమైనా వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ అంచనా ప్రకారం 2025 చివరి నాటికి ఏఐ వల్ల వచ్చే ఉద్యోగాలు 9.7 కోట్లుగా, మెక్ కిన్స్ గ్లోబల్ ఇన్స్టిట్యూట్ వారి అంచనా ప్రకారం 2030 నాటికి వచ్చే కొత్త తరహా ఉద్యోగాలు 5.0 కోట్లుగా, గోల్డ్ మన్ సాక్స్ ప్రకారం 2045 నాటికి ఏఐ వల్ల పోయే ఉద్యోగాలు 30 కోట్లుగా శాస్త్రియ నిర్ధారణ చేయబడింది. అన్నింటికి మించి జేపీ మోర్గాన్ చేజ్ వారి అంచనా ప్రకారం 2015 నాటికి ఏఐ వల్ల మార్పు చెందే ఉద్యోగాలు 50 శాతం మేర ఉండొచ్చు అని ఓ పూర్తి, సంపూర్ణ స్థాయి నిర్ధారణకు వచ్చారు. ఏమైనా సాంకేతిక నైపుణ్యానికి తోడు మానవ కౌశలం, సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన, భావోద్వేగా మేధాశక్తి అవసరం అయ్యే ఉద్యోగాలు ఏఐ పుణ్యమా అని పలు రంగాల్లో పుట్టుకువస్తాయని, వీటికి తగినట్లు శరవేగంగా మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని, మార్కెట్ అవసరాలకు తగిన నైపుణ్యాలను సాదించగలిగితే ఏఐ ఆధారిత ఉద్యోగాలను సంపాదించుకోవడం, దక్కించుకోవడం మానవాళికి ఏమంతా కష్టం కాబోదని దానికి సంబందించిన నిపుణులు తమ విలువైన అభిప్రాయాలను అత్యంత విశ్లేషణాత్మకంగా, అరటి పండు ఒలిచినట్లుగా వివరణ గావించారు.




పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి

మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# స్టీలేజ్ ఉత్సవం ద్వారా బిఐఎస్ అవగాహన పెంపు

## స్టీలేజ్ బ్రాండ్ ద్వారా గన్నెబో సంస్థ 100 పైగా నగరాల్లో "స్టీలేజ్ ఉత్సవం"



భౌతిక భద్రతా పరిష్కారాలలో ప్రముఖమైన గన్నెబో సంస్థ, స్టీలేజ్ బ్రాండ్ ద్వారా "స్టీలేజ్ ఉత్సవం" అనే ప్రత్యేక ప్రచారాన్ని ఆగస్టు 1 నుంచి 14 వరకు దేశవ్యాప్తంగా 100కు పైగా నగరాల్లో నిర్వహిస్తోంది. దీనివల్ల జ్యువెల్లర్లకు బిఐఎస్ ప్రమాణాలు, ఆ ప్రమాణాలతో ఉన్న సేఫ్‌లు, వాల్ట్‌లు, స్ట్రాంగ్‌రూమ్ డోర్ల గురించి అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. విజయవాడలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక ప్రదర్శనలు, నిపుణుల చర్చలు, ఉత్పత్తుల వివరాలతో కూడిన ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహించబడ్డాయి. స్థానిక బ్రాంచ్ స్టోర్లలో ప్రదర్శనలతో పాటు, ప్రత్యేకంగా రూపొందించిన వాహనాల ద్వారా నగరాలలో బ్రాండ్ యాక్టివేషన్ కార్యక్రమాలు కూడా చేపట్టబడ్డాయి. గన్నెబో సంస్థ మార్కెటింగ్ హెడ్ అనిర్బాన్ ముఖర్జీ తెలిపినట్లు, స్టీలేజ్ ఉత్సవం జ్యువెల్లర్లతో నేరుగా కలిసే ప్రయత్నంలో భాగంగా, బిఐఎస్ ప్రమాణిత భద్రతా పరిష్కారాలను దేశంలోని ప్రతి ముఖ్యమైన పట్టణానికి తీసుకెళ్లే తొలి బృహత్తర స్థాయి కార్యాచరణ.

ఈ ప్రచారం ద్వారా వ్యాపార సముదాయాల్లో భద్రతపై నమ్మకాన్ని బలపరిచే దిశగా సంస్థ అడుగులు వేస్తోంది. ఈ ప్రచారంలో భాగంగా భాగస్వాముల మద్దతుతో జరిగిన కార్యకలాపాలు జ్యువెల్లర్లకు ప్రామాణికత, నాణ్యత, భద్రత వంటి అంశాలపై అవగాహన పెంచేలా ఉండడం గమనార్హం.

బిఐఎస్ సర్టిఫికేషన్ ఉన్న సేఫ్‌లు అయిన వాల్ట్‌లు దొంగతనాలు, అగ్నిప్రమాదాలు వంటి ప్రమాదాల సమయంలో ఆస్తిని రక్షించడంలో కీలకపాత్ర పోషిస్తాయనే సందేశాన్ని ఈ ఉత్సవం ద్వారా సంస్థ విస్తృతంగా ప్రచారం చేసింది.

గన్నెబో సంస్థ, స్టీలేజ్ ఉత్సవం ద్వారా దేశ వ్యాప్తంగా ఉన్న ఎస్ఎంఈ జ్యువెల్లర్లీ వ్యాపారాలను లక్ష్యంగా చేసుకుని, వారికి సరైన భద్రతా పరిష్కారాలను పరిచయం చేస్తోంది.

## శ్రీజ మహిళలు లక్ష్మీ రూపంగా వెలుగుతారు

### తిరుపతి కేంద్రంగా ఉన్న మహిళా డెయిరీ సంస్థ గ్రామీణ మహిళలకు ఆర్థిక వెలుగు



2014లో ఎన్డీడీబీ డెయిరీ సర్వీసెస్ సాంకేతిక సహాయంతో ప్రారంభమైన శ్రీజ మహిళా పాల ఉత్పత్తిదారుల సంస్థ, ప్రస్తుతం 14 జిల్లాల్లో 1.2 లక్షల మంది మహిళా సభ్యులతో ప్రపంచంలోనే అతిపెద్ద మహిళల డెయిరీగా ఎదిగింది. ఈ మహిళల్లో 95 శాతం మంది చిన్న రైతులు కాగా, వారు రోజూ 7.27 లక్షల కిలోల పాలు సరఫరా చేస్తూ, బ్యాంకు ఖాతాల్లో నేరుగా డబ్బులు అందుకుంటున్నారు. గ్రామీణ బ్యాంకులతో కలిసి జనధన్ ఖాతాలు ప్రారంభించి రూ.5004 కోట్ల పాల బిల్లులు చెల్లించారు. ఎన్డీడీబీ సాంకేతిక శిక్షణతో పాల నాణ్యత నియంత్రణ, గవర్నెన్స్ వరకూ నాయకత్వ అభివృద్ధి జరిగింది. మైదానాల్లో శీతల్ పాల నిల్వ కేంద్రాలు, మేలు జాతి మేత ఉత్పత్తి, మహిళ ఆరోగ్య కిట్లు, నూతన ప్రాసెసింగ్ ప్లాంట్లు ద్వారా శ్రీజ గ్రామీణ అభివృద్ధికి దోహదం చేస్తోంది. ప్రపంచ డెయిరీ సమ్మిట్‌లో పురస్కారాన్ని కూడా అందుకున్న ఈ సంస్థ, సాధారణ మహిళల లక్ష్యాలుగా మార్పే మార్గదర్శిగా నిలుస్తోంది.

## మహీంద్రా ఎక్స్‌యువి 3ఎక్స్‌ఓలో డాల్బీ అట్మాస్ విప్లవం

### రూ.12 లక్షలలోపు ఎస్‌యూవీ లకు మహీంద్రా నూతన ప్రమాణాలు ఏర్పాటు చేస్తూ



మహీంద్రా %d% మహీంద్రా మరియు డాల్బీ ల్యాబొరేటరీస్ కలిసి ఎక్స్‌యువి 3ఎక్స్ఓ రెవ్‌ఎక్స్ ఎ వేరియంట్ ద్వారా ప్రీమియం ఇన్-కార్‌ఆడియో అనుభవాన్ని అందరికీ అందుబాటులోకి తెచ్చాయి. రూ.12 లక్షలలోపు ధరలో డాల్బీ అట్మాస్ టెక్నాలజీని అందించిన ప్రపంచంలోని మొదటి ఎస్‌యూవీ గా ఇది గుర్తింపు పొందింది. ఈ టెక్నాలజీ వినియోగదారులకు అద్భుతమైన స్పష్టత, లోతైన బాస్, మరియు చుట్టుముట్టే ధ్వని అనుభూతిని ఇస్తుంది. రెవ్‌ఎక్స్ ఎ తో పాటు ఎఎక్స్5ఎల్, ఎఎక్స్7, ఎఎక్స్7ఎల్ వేరియంట్లలో కూడా ఇది అందుబాటులో ఉండనుంది. డాల్బీ అట్మాస్ సౌండ్‌తో పాటు గానా స్ట్రీమింగ్ ఇంటిగ్రేషన్‌తో వినియోగదారులు ప్రయాణాల్లో ఎప్పుడైనా మ్యూజిక్‌ను ఆస్వాదించవచ్చు. ఇది సాధారణ డ్రైవ్‌లను అద్భుతమైన సంగీత యాత్రలుగా మార్చుతుంది.

## యాక్సిస్ నిఫ్టీ500 క్వాలిటీ ఫండ్ ప్రారంభం

### యాక్సిస్ మ్యూచువల్ ఫండ్ నూతన ఇండెక్స్ ఫండ్‌ను ప్రవేశపెట్టింది

AXIS MUTUAL FUND

యాక్సిస్ మ్యూచువల్ ఫండ్ తాజాగా ప్రవేశపెట్టిన యాక్సిస్ నిఫ్టీ500 క్వాలిటీ 50 ఇండెక్స్ ఫండ్ అనేది నిఫ్టీ 500లోని అత్యుత్తమ 50 నాణ్యమైన కంపెనీలను ట్రాక్ చేసే ఓపెన్ ఎండెడ్ ఇండెక్స్ ఫండ్. ఇది తక్కువ ఖర్చుతో, పారదర్శకంగా, రూల్స్ ఆధారిత విధానంతో వివిధ రంగాల్లోని కంపెనీల్లో పెట్టుబడులకు అవకాశం కల్పిస్తుంది. స్థిరమైన రాబడి, తక్కువ ఫైనాన్షియల్ లివరేజ్, మరియు స్థిరమైన ఆదాయ వృద్ధిని కలిగిన కంపెనీలే ఇందులో చోటు దక్కుతాయి. 15 ఏళ్ల ట్రాక్ రికార్డులో మార్కెట్ ఒడిదుడుకుల సమయంలోనూ నిఫ్టీ 50 కన్నా మెరుగైన రాబడులు సాధించింది. రూ.100 కనీస పెట్టుబడితో ప్రారంభమయ్యే ఈ ఫండ్, చిన్న పెట్టుబడిదారులకు కూడ అందుబాటులో ఉంటుంది. సెప్టెంబర్ 4, 2025 వరకు ఎన్ఎఫ్ఓ ఓపెన్‌గా ఉంటుంది.

## ఎల్అండ్‌టీ, గూగుల్ పే తో వ్యక్తిగత రుణాలు

### ఎల్అండ్‌టీ ఫైనాన్స్, గూగుల్ పేతో భాగస్వామ్యం ఏర్పాటు

#### అర్హులైన వినియోగదారులకు డిజిటల్ పద్ధతిలో పర్సనల్ లోన్లు అందిస్తోంది



దేశవ్యాప్తంగా ప్రముఖ ఎన్‌బీఎఫ్‌సీగా గుర్తింపు పొందిన ఎల్అండ్‌టీ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎల్‌టీఎఫ్) తాజాగా గూగుల్ పేతో భాగస్వామ్యం ఏర్పాటు చేసి, అర్హులైన వినియోగదారులకు సులభంగా, వేగంగా వ్యక్తిగత రుణాలు అందించే అవకాశాన్ని కల్పించింది. ఇది కంపెనీ లక్ష్యమైన డిజిటల్ పరివర్తన, విస్తృతమైన వినియోగదారుల ప్రాప్తి కోసం చేపట్టిన వ్యూహానికి భాగం. ఇప్పటికే ఫోన్‌పే, క్రెడ్, అమెజాన్ పే వంటి ఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్‌లతో భాగస్వామ్యాలను ఏర్పాటు చేసిన ఎల్‌టీఎఫ్, 2025%-%26 ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసికంలో పర్సనల్ లోన్స్ బుక్ ₹9,383 కోట్లకు చేరగా, రుణ పంపిణీ రూ.1,942 కోట్లతో 65% వృద్ధిని సాధించింది. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సరళమైన, విశ్వసనీయమైన క్రెడిట్ సొల్యూషన్లను అందించడం ద్వారా, ఈ భాగస్వామ్యం డిజిటల్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్‌ను మరింతగా ప్రోత్సహించనుంది.

## అమెజాన్ గణేశ్ పండుగ స్టోర్ ప్రారంభం

### పర్యావరణహిత ఉత్పత్తులు, పూజా సరఫరాలు, సంప్రదాయ దుస్తులు, మిఠాయిలు సహా విస్తృత ప్రారంభించింది



గణేష్ చతుర్థిని పురస్కరించుకుని అమెజాన్ ఇండియా ప్రత్యేకంగా రూపొందించిన గణేష్ పండుగ స్టోర్ ద్వారా వినియోగదారులకు పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాలు, హస్తకళా డెకర్, పూజా సామగ్రి, సంప్రదాయ దుస్తులు, మిఠాయిలు మొదలైన వాటిపై 90% వరకు డిస్కౌంట్లు లభిస్తున్నాయి. రూఫస్ అనే ఏఐ షాపింగ్ అసిస్టెంట్ సహాయంతో వ్యక్తిగత సిఫార్సులతో కొనుగోలు అనుభవాన్ని మెరుగుపరచవచ్చు. పిల్లల కోసం డీఐవై గణేశ కిట్లు, పూజా మందిరాలు, ఫ్యాషన్ వస్త్రాలు, మోదక్ తయారీ సాధనాలు, అమెజాన్ కరిగార్ హస్తకళా ఉత్పత్తులు, అలెక్సా పవర్డ్ ఎకో డివైస్‌ల ద్వారా పండుగను మరింత సులభతరం చేస్తూ ఆనందాన్ని రెట్టింపు చేసేలా రూపొందించబడింది.

## బంధన్ బ్యాంక్ లెగసీ అకౌంట్ ప్రారంభం

### ఖాతాదారుల కోసం ప్రత్యేకంగా 'లెగసీ సేవింగ్స్ అకౌంట్' ను ప్రవేశపెట్టింది

Bandhan Bank

బంధన్ బ్యాంక్ తన 10వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అధిక విలువ గల ఖాతాదారుల కోసం ప్రత్యేకంగా 'లెగసీ సేవింగ్స్ అకౌంట్'ను ఆవిష్కరించింది. ఈ అకౌంట్‌తో ఖాతాదారులకు వరల్డ్ ఎలైట్ మాస్టర్‌కార్డ్ డెబిట్ కార్డు, దేశీయ-అంతర్జాతీయ లౌంజ్ యాక్సెస్, తాజ్ ఎపిక్యూర్ సభ్యత్వం, గోల్ఫ్ సెషన్లు, మూవీ టికెట్లు వంటి లైఫ్‌స్టైల్ ప్రయోజనాలు లభించనున్నాయి. అలాగే, డెడికేటెడ్ రిలేషన్‌షిప్ మేనేజర్లు, లాకర్ రెంటల్‌పై జీవితకాల డిస్కౌంట్, ఎయిర్ యాక్సిడెంట్ (₹1 కోటి వరకు), పర్సనల్ యాక్సిడెంట్ (₹20 లక్షల వరకు) మరియు పర్చేజ్ ప్రొటెక్షన్ (₹5 లక్షల వరకు) వంటి బీమా ఆవరణాలు లభ్యమవుతాయి. దేశవ్యాప్తంగా 3.1 కోట్ల మందికి పైగా ఖాతాదారులను సేవలందిస్తున్న బ్యాంక్, విసృతతతో కూడిన సేవల ద్వారా తన తదుపరి దశ ప్రయాణాన్ని ప్రారంభించింది. బి శ్రీ పార్థ ప్రతిమ్ సేన్‌గుప్తా మాట్లాడుతూ, "బంధన్ బ్యాంక్ 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, ఇది నిజంగా గర్వం మరియు కృతజ్ఞతతో కూడిన క్షణం. వినూత్న పరిష్కారాలు మరియు కొత్త నిబద్ధతతో మేము తదుపరి దశాబ్దంలోకి అడుగుపెడుతున్నాము.

# వరుస లాభాలకు బ్రేక్.. నష్టాల్లో సూచీలు

## వెరసిన అంతర్జాతీయ సంకేతాలు, ట్రంప్ సుంకాల ప్రభావంతో దేశీయ మార్కెట్లు



దేశీయ మార్కెట్లలో వరుస లాభాలకు బ్రేక్ పడింది. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాల నడుమ శుక్రవారం మన సూచీలు నష్టాల్లో మొదలయ్యాయి. ఉదయం 9.32 గంటల సమయంలో సెన్సెక్స్ 407 పాయింట్లు నష్టపోయి 81,593 వద్ద ఉ ండగా.. నిఫ్టీ 127 పాయింట్లు క్షీణించి 24,957 వద్ద కొనసాగుతోంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 87.36 వద్ద కదలాడుతోంది. ఏ షేర్లు ఎలా..? నిఫ్టీ సూచీలో లార్సెన్, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, ఆసియన్ పెయింట్స్, ట్రెంట్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టాల్లో కదలాడుతున్నాయి.

రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఆగస్టు 27 నుంచి 50శాతం సుంకాలు అమల్లోకి రానున్న నేపథ్యంలో.. వీటి గడువును ట్రంప్ పొడిగిస్తారని తాను ఆశించడం లేదని వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలతో పాటు యూఎస్ ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ ప్రసంగం నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. దాంతో ఈ రోజు మన సూచీలు నష్టాల్లో కొనసాగుతున్నాయి. నిన్న అమెరికా మార్కెట్లు మిశ్రమంగా ము గిశాయి.. నేడు ఆసియా మార్కెట్లు అదే బాటలో పయనిస్తున్నాయి. సాంకేతిక రంగం, ఆవరణ రంగాల్లో అమ్మకాల ఒత్తిడి కనిపించగా, మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లలోనూ మిశ్రమ ప్రవాహం కనిపిస్తోంది. ఇన్వెస్టర్లు ప్రధానంగా జెరోమ్ పావెల్ ప్రసంగం, అమెరికా సుంక విధానాలపై స్పష్టత కోసం వేచి చూస్తున్నారు. అంతవరకూ మార్కెట్లలో ఊగిసలాట కొనసాగే అవకాశం ఉంది.

# పశుసంవర్ధక అభివృద్ధికి జాతీయ సదస్సు ప్రారంభం

## క్ల్ఫా 58వ వార్షిక సమావేశం మరియు 66వ జాతీయ సదస్సు హైదరాబాద్‌లో ప్రారంభమైంది




హైదరాబాద్‌లోని తాజ్ డెక్కన్ హోటల్‌లో ఆగస్టు 22–23 తేదీల్లో జరుగుతున్న క్ల్ఫా ఆఫ్ ఇండియా 58వ వార్షిక సమావేశం మరియు 66వ జాతీయ సదస్సును కేంద్ర మంత్రి ప్రొఫెసర్ ఎస్.పి.సింగ్ బఘేల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రులు వకాటి శ్రీహరి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, కేంద్ర జాయింట్ సెక్రటరీ ముత్తుకుమారస్వామి వంటి ప్రముఖులు పాల్గొన్నారు. "భారతదేశంలో జంతు వ్యవసాయం %-% ముందుకు దారి" అనే థీమ్‌తో ఈ సదస్సు కొనసాగుతోంది. ఈ సందర్భంగా క్ల్ఫా ప్రెసిడెంట్ డా. వీరేంద్ర కుమార్ గులాటీ మాట్లాడుతూ, భారతదేశం పాడి ఉత్పత్తిలో ప్రపంచంలో అగ్రగామిగా నిలుస్తోంది అని తెలిపారు. అయితే ఇప్పుడు ఎగుమతుల దిశగా ముందడుగు వేయాల్సిన అవసరం వచ్చిందని పేర్కొన్నారు. ఎగుమతుల ఆధారిత జోన్లు, లైవ్‌స్టాక్ ఎగుమతి మరియు జంతువుల ఆథారిటీ ఏర్పాటుపై క్ల్ఫా ప్రతిపాదనను సమర్పించినట్లు చెప్పారు. ఇది రైతుల ఆదాయాన్ని పెంచే మార్గంగా నిలవనుందని వివరించారు.

కేంద్ర మంత్రి బఘేల్ మాట్లాడుతూ, పశు సంవర్ధక రంగం గ్రామీణ భారత శక్తిని ప్రతిబింబిస్తున్నదని అన్నారు. అధిక ఉత్పత్తితో పాటు సమతుల్యమైన పోషణ, పర్యావరణ పరిరక్షణ, రైతుల సెన్యూచ్యాఅభివృద్ధి వంటి అంశాలు కీలకం అని తెలిపారు. ఈ సదస్సు ప్రభుత్వ పాలసీలను శాస్త్రవేత్తలు, పరిశ్రమలతో కలిపి చర్చించి, భవిష్యత్తు స్పష్టతనిచ్చే వేదికగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

# కాగ్నిజెంట్ వైబ్ కోడింగ్‌కి గిన్నిస్ ప్రపంచ రికార్డు

## ఈ ఘటనతో 30,601 పనికొచ్చే ప్రోటోటైప్‌లను అభివృద్ధి



కాగ్నిజెంట్ నిర్వహించిన "వైబ్ కోడింగ్" అనే ఆన్‌లైన్ జనరేటివ్ ఏఐ హ్యాకథాన్ ప్రపంచ వ్యాప్తంగా 40 దేశాలలో 53,199 ఉద్యోగులు పాల్గొనడంతో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించింది. ఈ కార్యక్రమం పది రోజుల పాటు కొనసాగింది. ఇందులో 30,601 ప్రాజెక్టులు పూర్తయినవిగా నమోదయ్యాయి. వీటిలో హెచ్.ఆర్. వెల్నెస్ యాప్‌లు, బ్రాండ్ కంప్లయన్స్ పరిశీలన యాప్‌లు వంటి వినూత్న ఆవిష్కరణలు ఉన్నాయి. వైబ్ కోడింగ్ అనేది కోడింగ్‌ను సృష్టించడంలో సృజనాత్మకతకు ప్రాధాన్యం ఇచ్చే కొత్త విధానం. ఇందులో కోడ్‌ను లైన్ బై లైన్ రాయడం కాకుండా, ఉద్దేశాన్ని సహజ భాషలో చెప్పడం ద్వారా ఏఐ సాధనాలు స్వయంగా కోడ్ రూపొందిస్తాయి. ఈ కార్యక్రమంలో గిట్‌హబ్ కోపైలట్, కర్సర్, లవబుల్, విండ్‌సర్ఫ్ లాంటి భాగస్వామ్య సంస్థల మద్దతుతో "వైబ్ కోడింగ్ హబ్" నిర్మించబడింది. కాగ్నిజెంట్ సిఇఒ రవి కుమార్ ఎస్. ఈ విజయం ద్వారా సంస్థ ఉద్యోగులందరికీ ఏఐ సాధనాలను అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా ముందడుగు వేసిందని తెలిపారు.

2.5 లక్షల మంది కొత్తగా కాగ్నిజెంట్ గ్లోబల్ వైబ్ కోడింగ్ కమ్యూనిటీ లో చేరారు. ఇది కంపెనీలో ఏఐ వినియోగాన్ని ప్రోత్సహించడమే కాకుండా, భవిష్యత్తు పనితీరు పద్ధతులకు ఆధారంగా మారనుంది. 2026 నాటికి 10 లక్షల మందికి డిజిటల్ నైపుణ్యాలు అందించాలనే లక్ష్యంతో సంస్థ ముందుకు సాగుతోంది.

# హ్యారీర్.ఈవి క్వాడ్ డే ఆఫ్‌రోడ్ అనుభవం

## సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్లో టాటా మోటర్స్ నిర్వహించే హ్యారీర్



టాటా మోటార్స్ తన శక్తివంతమైన హ్యారీర్.ఈవి ఎస్‌యూవీ ని ప్రదర్శించేందుకు 2025 ఆగస్టు 23, 24 తేదీల్లో హైదరాబాద్‌లోని సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్లో ప్రత్యేక "క్వాడ్ డే" ఈవెంట్‌ను నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా పాల్గొనేవారు ఆఫ్‌రోడ్ ట్రాక్‌పై వాహనం సామర్థ్యాన్ని నేరుగా అనుభవించగలుగుతారు. ట్రాక్‌లో రంబుల్ స్ట్రిప్స్, హిల్ క్లైంబ్, మడ్ స్లష్, ట్రెంచ్ క్రాసింగ్ వంటి సవాళ్లను ఎస్‌యూవీ ఎదుర్కొంటుంది. ఈవెంట్‌లో నిపుణుల మద్దతుతో హ్యారీర్.ఈవి నియంత్రణ, వేగం, బ్యాలెన్స్ వంటి అంశాలను ప్రయోగాత్మకంగా చూపించనున్నారు. రెండు మోటార్లతో పనిచేసే క్వాడ్ వీల్ డ్రైవ్ సిస్టమ్ మట్టిలోనూ, లోతైన నీటిలోనూ మెరుగైన పనితీరును చూపిస్తుంది. సమ్మన్ మోడ్, ఆటో పార్క్ అసిస్ట్ వంటి సాంకేతికతలను ప్రత్యక్షంగా ప్రయోగించడంకు కూడా అవకాశం ఉంది. హ్యారీర్.ఈవి టాటా మోటార్స్ అత్యంత ఆధునిక ఎస్‌యూవీగా నిలుస్తోంది. 0 నుండి 100 కిలోమీటర్ల వేగానికి కేవలం 6.3 సెకన్లలో చేరే ఈ వాహనం, అద్భుతమైన డిజైన్ మోడ్లు, 540 డిగ్రీ సౌరౌండ్ వ్యూ, డిజి యాక్సెస్ వంటి ప్రపంచ ప్రమాణ సాంకేతికతలను కలిగి ఉంది. టాటా మోటార్స్ ఈ వాహన బ్యాటరీపై లైఫ్‌టైం వారంటీ కల్పించడంతో వినియోగదారులకు మరింత విశ్వాసాన్ని కలిగిస్తోంది.

# క్వాలిజీల్ 6000 ఇంజినీర్లకు ఏఐ అప్‌స్కిల్లింగ్

## అతిపెద్ద ఏఐ-రెడీ క్యూఇ వర్క్‌ఫోర్స్‌ను రూపొందించేందుకు ముందడుగు వేసింది

QUALIZEAL

ఏఐ ఆధారిత డిజిటల్ మార్పులు వేగంగా కొనసాగుతున్న నేపథ్యంలో, క్వాలిజీల్ సంస్థ తన వృద్ధి వ్యూహంలో భాగంగా బృహత్తర శిక్షణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ట్రెసెంటిస్ (టాస్కా, నియోలోడ్, క్యుటెస్ట్, డేటా ఇంటిగ్రిటీ) సహా ప్రముఖ జెనఏఐ టూల్స్‌లో 600 మందికి పైగా ఉద్యోగులకు సర్టిఫికేషన్ ఇచ్చి, కంపెనీ భవిష్యత్తు అవసరాలకు సిద్ధంగా ఉన్న క్యూఇ వర్క్‌ఫోర్స్‌ను తయారు చేస్తోంది. క్వాలిజీల్ సంస్థ ప్రస్తుతం భారత్, అమెరికాలోని గ్లోబల్ డెలివరీ సెంటర్లలో 850 మందికి పైగా నిపుణులతో పనిచేస్తోంది. సంస్థ అభివృద్ధి చేసే క్వాలిజీల్ఏఐ అనే జెనఏఐ ప్లాట్‌ఫామ్ ద్వారా పూర్తి టెస్టింగ్ లైఫ్‌సైకిల్‌ను ఆటోమేట్ చేస్తూ, సాఫ్ట్‌వేర్ నాణ్యతను మెరుగుపరుస్తోంది. ఇందులో మానవ-జెనఏఐ భాగస్వామ్య విధానం (హ్యూమన్-ఇన్-ద-లూప్) అమలులో ఉ ండటంతో, ఆటోమేషన్‌తో పాటు మానవ తీర్పులను మిళితం చేస్తోంది. కంపెనీ సిఇఒ కల్యాణ్ కొండా మాట్లాడుతూ, "అప్‌స్కిల్లింగ్ ఇప్పుడు ఒక్క అదనపు అవకాశం కాదు, వ్యాపార వికాసానికి కీలకమైన అంశం," అని తెలిపారు. 2021లో స్థాపితమైన ఈ సంస్థ, 71% సిఏజీఆర్ తో వేగంగా అభివృద్ధి చెందుతోంది. బిఎఫ్ఎస్ఐ, హెల్త్‌కేర్, ట్రావెల్, హైటెక్ రంగాల్లో విశ్వసనీయ క్యూఇ భాగస్వామిగా నిలిచిన క్వాలిజీల్, ఏజెంటిక్ ఏఐ వంటి తదుపరి తరం టెస్టింగ్ పరిష్కారాల్లోనూ మార్గనిర్దేశకంగా నిలవనుంది.

# అబాట్ ప్రారంభించిన ఫ్రీస్టైల్ లిబ్రే 2 ప్లస్

## ఇది ప్రతి నిమిషం గ్లూకోజ్ మానిటరింగ్, అలర్ట్స్ లతో డయాబెటిస్ నియంత్రణను మరింత సులభతరం చేస్తుంది




హైదరాబాద్‌లో అబాట్ సంస్థ ప్రకటించిన ఫ్రీస్టైల్ లిబ్రే 2 ప్లస్ సెన్సార్, డయాబెటిస్ ఉన్న వ్యక్తుల కోసం అత్యాధునిక పరిష్కారంగా నిలుస్తోంది. ఇది ప్రతి నిమిషం గ్లూకోజ్ స్థాయిలను స్వయంగా మానిటర్ చేసి, అలర్ట్లు ఇస్తుంటుంది. ఈ సెన్సార్‌ను చేతి పైన వాపరంగా వేసుకొని 15 రోజుల పాటు ఉపయోగించవచ్చు. ఫోన్‌తో స్కాన్ చేయగానే అది ఆటోమేటిక్ అవుతుంది, మరియు చరిత్ర, ట్రెండ్స్, గ్లూకోజ్ మారుతున్న దిశ వంటి వివరాలన్నీ తక్షణమే కనిపిస్తాయి. భారతదేశంలో 101 మిలియన్ల మందికి పైగా డయాబెటిస్ ఉన్న నేపథ్యంలో, ఇటువంటి రియల్ టైమ్ మానిటరింగ్ టూల్ చాలా అవసరమైనదిగా మారాయి. ఈ టెక్నాలజీ వాడటం వల్ల హైపోగ్లైసీమియా నియంత్రించడంతో పాటు హాస్పిటల్ వెళ్లే అవకాశం కూడా తగ్గుతుంది. పరిశోధనల ప్రకారం, ఈ సిస్టమ్ వాడినవారిలో హైపోగ్లైసీమియా ప్రమాదం 43% వరకు తగ్గినట్లు నిరూపితమైంది. డిజిటల్ టూల్స్ వంటి లిబ్రే లింక్, లిబ్రే వ్యూ, లిబ్రేలింక్ అప్‌తో ఫ్రీస్టైల్ లిబ్రే 2 ప్లస్ మరింత ఉపయోగకరంగా మారుతోంది. దాక్టర్లతో గ్లూకోజ్ వివరాలు పంచుకునే అవకాశం ఉండటం, సంరక్షకులకు వైర్లెస్ లేదా వృద్ధుల గ్లూకోజ్ స్థాయిలను తెలుసుకునే అవకాశం ఉండటం వలన కుటుంబ సభ్యులకూ ఆత్మవిశ్వాసం, భద్రత కలుగుతోంది. ఇప్పుడు ఇది దేశవ్యాప్తంగా పిల్లలు, పెద్దలు, గర్భిణీలు సహా అందరికీ అందుబాటులో ఉంది. ఫ్రీస్టైల్ లిబ్రే 2 ప్లస్ నియర్-ఫీల్డ్ కమ్యూనికేషన్ (%ఎన్ఎఫ్‌సి%) మరియు బ్లూటూత్ టెక్నాలజీతో పనిచేస్తుంది, అధిక అలర్టుల సపోర్ట్ చేస్తూ వినియోగదారుల అనుకూల స్మార్ట్‌ఫోన్లతో నిరంతర గ్లూకోజ్ డేటాను అందిస్తుంది. సెన్సార్‌ను చేయి వెనుక భాగంలో 15 రోజులు ధరించవచ్చు మరియు అనుకూల స్మార్ట్‌ఫోన్ ద్వారా త్వరిత స్కాన్ ద్వారా సమీక్షం చేయవచ్చు. డయాబెటిస్ ఉన్న వ్యక్తుల యాప్ ప్రతి నిమిషానికి నిజ-సమయ గ్లూకోజ్ రీడింగులు, హిస్టరీ డేటా, నమూనాలు మరియు గ్లూకోజ్ ట్రెండ్‌లను ఫింగర్‌స్టిక్ లేకుండానే చూడగలుగుతారు. తల్లిదండ్రులు మరియు సంరక్షకులు కూడా స్వయంచాలకంగా గ్లూకోజ్ రీడింగులను పొందగలుగుతారు, మరియు మరింత మనశ్శాంతి కోసం అనుకూల అలార్మ్‌ను సెట్ చేయవచ్చు. ఇక, ఫ్రీస్టైల్ లిబ్రే లింక్ ద్వారా వ్యక్తులు తమ ఆరోగ్య సంరక్షణ నిపుణులు, తల్లిదండ్రులు లేదా సంరక్షకులతో డేటాను పంచుకోవచ్చు. లిబ్రే వ్యూ ఒక సురక్షిత, క్లౌడ్ ఆధారిత డయాబెటిస్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఇది రోగులకు వారి గ్లూకోజ్ డేటాను వైద్యులతో సురక్షితంగా పంచుకోవడానికి అవకాశం ఇస్తుంది. లిబ్రెలింక్అప్ అనేది తల్లిదండ్రులు మరియు సంరక్షకులకు కోసం ఒక మొబైల్ అనువర్తనం, ఇది పిల్లలు, వృద్ధ తల్లిదండ్రులు లేదా డయాబెటిస్ నిర్వహించే ప్రియమైనవారి విలువ కల్పిస్తుంది.

# రష్మిక మందన్నా స్వరోస్కీ బ్రాండ్ అంబాసడర్

## నూతన బ్రాండ్ అంబాసడర్‌గా నటి రష్మిక మందన్నాను ప్రకటించింది



ప్రపంచప్రసిద్ధ ఆస్ట్రియన్ ఆభరణాల బ్రాండ్ స్వరోస్కీ, భారతదేశపు వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లో తన గ్లోబల్ ప్రస్థానానికి నూతన ఊపందిస్తూ ప్రముఖ నటి రష్మిక మందన్నాను భారత బ్రాండ్ అంబాసడర్‌గా నియమించింది. రష్మిక హావభావాలు, స్టైల్ మరియు వ్యక్తిత్వం స్వరోస్కీ యొక్క ఆధునిక, వెలుగు వెదజల్లే ఆకర్షణకు సమానంగా ఉంటాయని సంస్థ పేర్కొంది. ఈ సంఘటనతో స్వరోస్కీ భారతీయ వినియోగదారులతో సున్నితమైన సాంస్కృతిక అనుబంధాన్ని ఏర్పరచుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది. రష్మిక కూడా స్వరోస్కీ బ్రాండ్‌ను ప్రతినిధిగా ఉండటం గర్వకారణంగా అభివర్ణించింది.

## నికాన్ కొత్త 24-70మిమీ ఎఫ్/2.8 ఎస్ II లెన్స్ విడుదల

### ఇది తన తరగతిలో వేగవంతమైన ఆటోఫోకస్, తక్కువ బరువు కలిగిన లెన్స్‌గా నిలిచింది

Nikon

నికాన్ ఇండియా, ఫుల్-ఫ్రేమ్/ఎఫ్ఎక్స్ ఫార్మాట్ మిర్రర్‌లెస్ కెమెరాలకు అనుకూలంగా ఉండే నిక్కార్ జెడ్ 24-70మిమీ ఎఫ్/2.8 ఎస్ II లెన్స్‌ను విడుదల చేసింది. ఎస్-లైన్‌లో భాగంగా ఈ స్టాండర్డ్ జూమ్ లెన్స్, 24మిమీ నుంచి 70మిమీ వరకు విస్తృతంగా కవర్ చేస్తుంది. అంతేగాక, ఇది తన తరగతిలో అత్యంత తేలికైన (సుమారు 675 గ్రా) లెన్స్ కాగా, అంతర్గత జూమ్ మెకానిజంతో వస్తుంది. నికాన్ ఇప్పటివరకు అందించిన లెన్స్‌ల్లోనే ఇది వేగవంతమైన ఆటోఫోకస్ సామర్థ్యం కలిగి ఉంది. సిల్కీ స్విఫ్ట్ వీసీఎం టెక్నాలజీతో, గత మోడల్ కంటే 5 రెట్లు వేగంగా ఫోకస్ చేస్తుంది. క్రీడలు, అడ్వెంచర్ లాంటి డైనమిక్ సబ్జెక్టుల కోసం ఇది బహు అనుకూలంగా రూపొందించబడింది. స్టిల్ - వీడియో ఫోటోగ్రఫీ కోసం అత్యుత్తమ పనితీరు కోరే వినియోగదారులకు ఇది సరైన ఎంపికగా నిలవనుంది.

## వివో తొలి మిక్స్‌డ్ రియాలిటీ హెడ్‌సెట్ ఆవిష్కరణ

### 30వ వార్షికోత్సవం సందర్భంగా అలాగే అభివృద్ధి చెందిన ఇమేజింగ్ స్ట్రాటజీని కూడా ప్రకటించింది




వివో తన 30వ వార్షికోత్సవం సందర్భంగా వివో విజన్ లాంచ్ ఈవెంట్‌లో తొలి మిక్స్‌డ్ రియాలిటీ హెడ్‌సెట్ ఎ వివో విజన్ డిస్కవరీ ఎడిషన్ ను విడుదల చేసింది. ఇది చైనా లో మొట్టమొదటి ఎమ్‌ఆర్ హెడ్‌సెట్ విడుదల చేసిన స్మార్ట్‌ఫోన్ బ్రాండ్‌గా వివోను నిలబెట్టింది. అత్యంత తేలికైన (398గ్రా) డిజైన్‌తో వచ్చిన ఈ డివైస్ 8 కె రెసల్యూషన్, అధునాతన ఐట్రాకింగ్-లెవల్ విజువల్స్, 26 డిగ్రీల జెస్చర్ రికగ్నిషన్, మరియు స్నాప్‌డ్రాగన్ ఎక్స్‌ఆర్2ఇ జెన్ 2 చిప్‌తో ప్రాదేశిక కంప్యూటింగ్ లో క్రేష్ఠతా అందిస్తుంది. అలాగే, వివో తన ఇమేజింగ్ స్ట్రాటజీని మెరుగుపరిచింది, కొత్త సెన్సార్లు, ఏఐ ఆధారిత ఫీచర్లతో వృత్తిపరమైన ఫోటోగ్రఫీని ప్రతి యూజర్‌కు అందుబాటులోకి తేనున్నట్లు తెలిపింది. జీస్ తో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తూ, వివో కొత్త పోర్ట్రయిట్ మెడికల్ ఆప్టిక్స్, 200ఎంపీ టెలిఫోటో, 3డి ఇమేజింగ్ వంటి పరిష్కారాలను ప్రవేశపెట్టనుంది. 2025 వివో విజన్ ఫోటో అవార్డుల విజేతలను కూడా వివో ఈవెంట్‌లో ప్రకటించింది.

## కేపీఎల్ లార్క్స్ టెక్నాలజీస్ ప్రారంభం

### భారత ఈవీ భవిష్యత్తుకు నూతన దిశ



తిరువనంతపురంలోని అరుమువద్ద ఉన్న కేపీఎల్ ఫ్యాక్టరీలో కేపీఎల్ లార్క్స్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను అధికారికంగా ప్రారంభించారు. ఇది ప్రభుత్వ రంగ సంస్థ కేరళ ఆటోమొబైల్స్ లిమిటెడ్ మరియు ప్రైవేటు రంగంలో వేగంగా ఎదుగుతున్న లార్క్స్ ఆటోమోటివ్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త భాగస్వామ్యంగా ఏర్పడిన సంస్థ. ఈ కార్యక్రమానికి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పి. రాజీవ్, నెయ్యాటింకర ఎంఎల్ఏ శ్రీ కే. అంసలన్ తదితర ప్రముఖులు హాజరయ్యారు. సంస్థ లక్ష్యం గ్రామీణ, పట్టణ అవసరాలను తీర్చే ఎలక్ట్రిక్ స్కూటర్లు, బైసికిళ్లు మరియు త్రీ-వీలర్లు తయారు చేసి దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు సరఫరా చేయడం. పర్యావరణ హితమైన రవాణా సాధనాల అభివృద్ధికి ఇది ఒక కీలక అడుగుగా భావించబడుతోంది.

## ప్రత్యేక ఆపరేషన్లలో 1.59 కోట్ల మంది పునరాగమనం

### 1.59 కోట్ల మందిని ప్రత్యేక ఆపరేషన్ల ద్వారా దేశానికి రప్పించిందని కేంద్రం తెలిపింది



సంస్థాగత వలసదారుల గణాంకాలపై కాంగ్రెస్ ఎంపీ వివేక్ కే. టంకా అడిగిన ప్రశ్నకు ప్రతిస్పందనగా, విదేశాంగ శాఖ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ పార్లమెంట్‌లో వివరణ ఇచ్చారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, వందే భారత్ వంటి ప్రత్యేక మిషన్ల ద్వారా ఇప్పటివరకు 1.597 కోట్ల మంది భారతీయులు, ఓసీఐ కార్డుదారులు మరియు కొంతమంది విదేశీయులు కూడా పునరాగమనం చేశారు. ముఖ్యంగా ఈసీఆర్ పాస్‌పోర్ట్ కలిగిన కార్మికుల వివరాలు మాత్రమే ఈ-మైగ్రేట్ పోర్టల్ ద్వారా లభ్యమవుతాయని తెలిపారు. అంతేకాక, సంక్షోభ ప్రాంతాల్లో నివాసముంటున్న భారతీయుల భద్రత కోసం మిషన్లు హెచ్చరికలు జారీచేసి, ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్లు, మదాద్, సిస్పిగ్రామ్స్ వంటి గ్రీవెన్స్ పోర్టల్స్ ద్వారా సహాయం అందిస్తున్నాయని చెప్పారు. ఉపాధి వివాదాలు, ఆత్మయ అవసరమైన వారికి గల్ఫ్ దేశాల్లో తాత్కాలిక ఆశ్రయ గృహాలు కూడా అందుబాటులో ఉన్నాయని వివరించారు.

## మంగళ్ ఎలక్ట్రికల్ యాంకర్ బుక్‌కు భారీ స్పందన

### ₹120 కోట్ల యాంకర్ బుక్‌కు 2.5 రెట్లకు పైగా బిడ్లు రావడం

ట్రాన్స్‌ఫార్మర్ తయారీదారు మంగళ్ ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తన ₹120 కోట్ల యాంకర్ బుక్‌ను విజయవంతంగా ముగించింది. ఈ యాంకర్ పోర్షన్‌కు 2.5 రెట్లకు పైగా బిడ్లు వచ్చాయి. అబక్కస్, సుందరం ఏఐఎఫ్, మిరాస్ వంటి ప్రధాన సంస్థాగత ఇన్వెస్టర్లు ఇందులో పాల్గొన్నారు. ₹400 కోట్ల ఐపీఒ పూర్తి భాగం (ఫ్రెష్ ఇష్యూగా ఉండగా, షేర్ ధర ₹533%-₹%561గా నిర్ణయించబడింది.


IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT L.B. NAGAR.
G.W.O.P. No. 19 of 2025.

**Between:**
Smt. Chapuram Madhavi. ..............Petitioner.
And
All concerned. ..............Respondents.

**PUBLIC NOTICE**

It is put to notice to one and all concerned that the above Petitioner has filed the above G.W.O.P. on the file of the Principal District Judge, Ranga Reddy District, at L.B.Nagar, seeking permission to sell the share of her minor daughter namely Ku. Chapuram Aradhya aged about 14 years, in the schedule mentioned property, as required under Section 29 of Guardian and Wards Act and the same is posted on 26-09-2025, at 10-30 A.M. Anybody having any objection in this regard, may appear before the above court, on the day and time mentioned above, either inperson or through his or her Counsel, failing which the matter will be decided by the Hon'ble Court, basing on the documents and evidence led by the Petitioner.

**PETITION SCHEDULE PROPERTY.**

All that the 1/3rd share in open Plot Nos.3,4,6,13,19, 27, 33,35,37 West Part, 51,54, 62, 63, 64 and 65, mentioned below forming part of T.L.P. No. 0013/LO/3104/2023, made in land in Sy. No. 91, 91/ee and 91/a, in Municipal Block No.3, at 'OM SHRI YADAGIRI LAXMINARASIMHA ENCLAVE' Gundlapally Village, Yadagirigutta Mandal, Yadadri-Bhongir District, under jurisdiction of Registration Sub-District Yadagirigutta and Registration District Nalgonda, under Yadagirigutta Municipality, M.P. Yadagirigutta, Z.P. Yadadri-Bhongir:

1. **Plot Nos. 3 and 4,** totally admeasuring 323.34 Sq. Yds., surrounded by the following boundaries: North : Plot No. 02. South : Plot No.05. East : 100 ft. Wide road. West : Plot No. 35.
2. **Plot No.6** admeasuring 165. 83 Sq. Yds., surrounded by the following boundaries: North : Plot No. 05. South : Plot No.07. East : 100 ft. Wide road. West : Plot No. 33.
3. **Plot No.13** admeasuring 179. 06 Sq. Yds., surrounded by the following boundaries: North : Plot No. 12. South : Plot No.14. East : 100 ft. Wide road. West : Plot No. 26.
4. **Plot No.19** admeasuring 124. 80 Sq. Yds., surrounded by the following boundaries: North : Plot No. 18. South : Neighbour's land. East : 100 ft. Wide road. West : Plot No. 20.
5. **Plot No. 27** admeasuring 166. 66 Sq. Yds., surrounded by the following boundaries: North : 30 Ft. Wide road. South : Plot No.26. East : Plot No.12. West : 30 Ft., Wide road.
6. **Plot No. 33** admeasuring 166. 66 Sq. Yds., surrounded by the following boundaries: North : Plot No. 34. South : Plot No.32. East : Plot No.6. West : 30 Ft., Wide road.
7. **Plot No. 35** admeasuring 333. 33 Sq. Yds., surrounded by the following boundaries: North : Plot No. 36. South : Plot No.34. East : Plot Nos. 3 and 4. West : 30 Ft., Wide road.
8. **Plot No. 37** West Part, admeasuring 120. 74 Sq. Yds., surrounded by the following boundaries: North : 30 Ft., Wide road. South : Plot Nos. 38 and 48. East : Plot No. 37 East Part. West : 30 Ft., Wide road.
9. **Plot No. 51** admeasuring 187. 94 Sq. Yds., surrounded by the following boundaries: North : Plot No. 52. South : Plot No.50. East : Neighbour's Land. West : 100 Ft., Wide road.
10. **Plot No.54** admeasuring 286. 69 Sq. Yds., surrounded by the following boundaries: North : Plot No. 55. South : Plot No.53. East : Neighbour's Land. West : 100 ft. Wide road.
11. **Plot Nos. 62, 63, 64 and 65,** admeasuring 634. 67 Sq. Yds., surrounded by the following boundaries: North : 30 Ft., Canal. South : Plot Nos. 61 and 66. East : 30 ft. Wide road. West : 100 ft. Wide road.

// BY ODER OF THE COURT //

D. JAWAHARLAL,
ADVOCATE
H.No. 10-1-98/10, Road No.2, Bhagyanagar Colony,
Lingojiguda, Karmanghat, Hyderabad 500 035.
Phone : 9391017101



ఇతరులను జయించటం కంటే తన మనసును తాను జయించటం కష్టం
- ఆచార్య తిరుమల



సన్మానం పొందడంలో గొప్పదనం లేదు. దానిని పొందడానికి నీకున్న అర్హతలోనే గొప్పదనము ఉంది.
ఆదిభట్ల నారాయణదాసు



ఒక సంక్షోభాన్ని ఎదుర్కొనే క్రమంలోనే మన ప్రతిభ ఏంటో మనకు తెలుస్తుంది.
ఆరుద్ర

# ఆర్జేడీ పాలనలో రెడ్ టెర్రర్ బీహార్

- నాడు రాష్ట్రమంతా అంధకారం
- విద్యుత్ స్తంభాలు కూడా లేని లాంతరు పాలన
- ఉపాధి లేక బిహారీలు ఇతర రాష్ట్రాలకు వలసలు
- ఈ పవిత్ర భూమిపై తీసుకున్న ప్రతి సంకల్పం దేశానికి బలం
- ' బిహారీలను అవమానించిన కాంగ్రెస్ సీఎం-గాఢ నిద్రలో ఆర్జేడీ'
- బిహార్ పర్యటనలో ఆర్జేడీ, కాంగ్రెస్ లపై ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర విమర్శలు

పట్నా: బిహార్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. లాంతరు (ఆర్జేడీని ఉద్దేశించి) పాలనలో బిహార్లో పరిస్థితి ఎలా ఉండేదో ఓ సారి గుర్తుంచుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ప్రాంతమంతా రెట్ టెర్రర్ గుప్పిట్లో ఉండేదని గుర్తు చేశారు. అర్జేడీ పాలనలో గయా జీ వంటి నగరంతో పాటు రాష్ట్రం మొత్తాన్ని అంధకారంలో నెట్టారని ఆరోపించారు. లాంతర్ పాలనలో సాయంత్రం ఎక్కడికైనా వెళ్లడం కష్టమయ్యేదని ఎద్దేవా చేశారు. విద్యుత్ స్తంభాలు కూడా లేని వేలాది గ్రామాలు ఉండేవన్నారు. విద్య, సరైన ఉపాధి లేక బిహారీలు ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లాల్సి వచ్చేదని విమర్శించారు. బిహార్లో పలు అభివృద్ధి పనులకు ప్రారంభించిన అనంతరం మోదీ ప్రసంగించారు.

"ఆర్జేడీ బిహార్ ప్రజలను తమ ఓటు బ్యాంకుగా మాత్రమే భావిస్తుంది. బిహార్ చాణక్యుడు, చంద్రగుప్త మౌర్యుల భూమి. ఈ రాష్ట్రం అన్ని సమయాల్లో దేశానికి వెన్నెముకగా నిలిచింది. ఈ పవిత్ర భూమిపై తీసుకున్న ప్రతి సంకల్పం దేశానికి బలం. పహల్గాం ఉగ్రదాడి జరిగినప్పుడు, ముష్కరులను ఈ భూమ్మీద లేకుండా చేస్తానని ఇదే నేలపై నుంచి నేను ప్రతిజ్ఞ చేశాను. ఆ సంకల్పం నెరవేరడం యావత్ ప్రపంచం చూసింది. బిహార్ ప్రజలను తమ రాష్ట్రంలోకి రానివ్వమని ఒక కాంగ్రెస్ ముఖ్యమంత్రి చెప్పారు. బిహార్ ప్రజల పట్ల కాంగ్రెస్ ద్వేషాన్ని ఎవరూ మర్చిపోలేరు. ఆ రాష్ట్ర ప్రజలను అవమానించినప్పటికీ, ఆర్జేడీ గాఢ నిద్రలో ఉంది. బిహార్ యువతకు వారి స్వరాష్ట్రంలో ఉపాధి, గౌరవం లభించేలా, తమ తల్లిదండ్రులతో ఉండగలిగేలా ఎన్డీఏ సర్కార్ కష్టపడి పనిచేస్తోంది." అని మోదీ వ్యాఖ్యానించారు.

**జైలు నుంచి ప్రభుత్వ ఆర్డర్లకు ఆదేశాలు వచ్చేవి**

ఒక ప్రభుత్వ ఉద్యోగి 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే (డ్రైవర్, గుమస్తా, ప్యూన్ అయినా) తన ఉద్యోగాన్ని ఆటోమేటిక్ కోల్పోతారని ప్రధాని మోదీ తెలిపారు. "కానీ ఒక ముఖ్యమంత్రి, మంత్రి, ప్రధాని జైలు నుంచి కూడా ప్రభుత్వంలో ఉండొచ్చు. అదేలా కుదురుతుంది. కొంతకాలం క్రితం జైలు నుంచి ఫైళ్లపై ఎలా సంతకం చేశారో? జైలు నుంచి ప్రభుత్వ ఆదేశాలు ఎలా ఇచ్చారో మనం చూశాం. నాయకులకు అలాంటి వైఖరి ఉంటే అవినీతిపై మనం ఎలా పోరాడగలం. ఎన్డీఏ ప్రభుత్వం అవినీతికి వ్యతిరేకంగా ఒక చట్టాన్ని తీసుకువచ్చింది. ప్రధానమంత్రి కూడా దానికి మినహాయింపు కాదు. ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలు ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తున్నాయి. వారు ఈ చట్టంపై చాలా ఆగ్రహంగా ఉన్నారు. ఆ పార్టీలు ఎందుకు భయపడుతున్నాయో నాకు తెలుసు. ఆ పార్టీల నేతలు జైలుకు వెళితే తమ కలలన్నీ చెదిరిపోతాయని భావిస్తున్నారు. ప్రజా ప్రయోజనాల కోసం ఉద్దేశించిన చట్టాన్ని వారు వ్యతిరేకిస్తున్నారు." అని మోదీ తెలిపారు.

**ఆపరేషన్‌సిందూర్తో ప్రపంచానికి సందేశాన్ని ఇచ్చాం**

ఆపరేషన్ సిందూర్ భారత రక్షణ విధానంలో కొత్త రేఖను గీసిందని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. ఈ ఆపరేషన్ ద్వారా భారత్ ఏ ప్రత్యర్థిని శిక్షించకుండా వదిలిపెట్టబోదని, ఉగ్రవాదులు ఎక్కడ దాక్కున్నా వారిని విడిచిపెట్టబోదని బలమైన సందేశాన్ని పంపిందన్నారు. పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులతో దాడి చేసినా, భారత్ ఎటువంటి హాని చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు. "డబుల్ ఇంజిన్ ప్రభుత్వం గయాజీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోంది. ఒకేరోజులో రూ.13,000 కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభించాం. వీటిలో ఎనర్జీ, అభివృద్ధి, ఆరోగ్యానికి సంబంధించిన అనేక ప్రధాన ప్రాజెక్టులు ఉన్నాయి. ఇది బిహార్ పరిశ్రమలకు ఊతమిస్తుంది. యువతకు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. బిహార్ లో మెరుగైన ఆరోగ్య సంరక్షణ సేవల కోసం ఒక ఆస్పత్రి, పరిశోధనా కేంద్రం ప్రారంభించాం. ఇప్పుడు రాష్ట్ర ప్రజలకు క్యాన్సర్ చికిత్స కోసం మరో సౌకర్యం లభించింది. " అని మోదీ స్పష్టం చేశారు.

**'అప్పటి వరకు పీఎం అవాస్ యోజన ఆగదు'**



"నా దగ్గర ఓ సంకల్పం ఉంది. ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు ఇవ్వాలనేది నా కోరిక. ఈ ఆలోచనతోనే గత 11 ఏళ్లలో 4 కోట్లకు పైగా పక్కా ఇళ్లను నిర్మించి పేదలకు ఇచ్చాం. ఒక్క బిహార్ లోనే 38 లక్షలకు పైగా ఇళ్లను నిర్మించాం. ఈ ఇళ్లకు విద్యుత్, నీరు, గ్యాస్ కనెక్షన్ సౌకర్యాలు కల్పించాం. ప్రతి పేదవాడికి సొంత పక్కా ఇల్లు లభించే వరకు పీఎం-ఆవాస్ యోజన అమలు కొనసాగుతుందని నేను హామీ ఇస్తున్నాను. దేశంలో అక్రమ వలసదారుల జనాభా పెరుగుతుండటం ఆందోళన కలిగించే విషయం. బిహార్ సరిహద్దు ప్రాంతాలలో జనాభా వేగంగా పెరుగుతోంది. అక్రమ వలసదారులు మన దేశ భవిష్యత్తును నిర్ణయించనివ్వకూడదని ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయించింది. బిహార్ ప్రజలకు ఉద్దేశించిన ఉద్యోగాలను వలసదారులు ఇవ్వనివ్వం. ఈ ముప్పును ఎదుర్కోవడానికి నేను జనాభా మిషన్ ను ప్రారంభించాలని ప్రతిపాదించాను. ఈ మిషన్ త్వరలో తన పనిని ప్రారంభిస్తుంది. అక్రమ వలసదారులను దేశం నుంచి వెళ్లగొడతాం. బిహార్ ప్రజలు దేశంలోని ఈ వలసదారులకు మద్దతిస్తున్న వారి పట్ల జాగ్రత్తగా ఉండాలి. కాంగ్రెస్, ఆర్జేడీ బిహార్ ప్రజల హక్కులను హరించి, వలసదారులను సంతృప్తి పరిచి వారిని ఓటు బ్యాంకుగా చేసుకుంటున్నాయి. " అని మోదీ విమర్శించారు.






# పీఎం, సిఎంలను ఎందుకు తొలగించకూడదు

- ఇప్పటికే 50 గంటల అరెస్టుతో ఉద్యోగి సస్పెండ్ నిబంధనలు అమలు
- ఆ నిబంధన ప్రజా ప్రతినిధిలకు ఎందుకు వర్తించదు?
- చాలామంది తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయినా జనజీవనంలో ఉన్నారు
- సరికొత్త సంస్కరణలకు శ్రీకారం చుడుతుంటే విమర్శలా?
- బీహార్ ర్యాలీలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ: తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజుల పాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, కేంద్ర మంతులను పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును కేంద్ర హోం మంత్రి అమిత్షా ఇటీవల లోక్సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తాజాగా సమర్థించారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి సస్పెన్షన్కు గురవుతాడని, అలాంటప్పుడు ఒక ప్రధాని, ముఖ్యమంత్రి లేదా మంత్రులకు ఈ నిబంధన ఎందుకు వర్తించదని ప్రశ్నించారు.

బిహార్లోని గయాజిలో శుక్రవారంనాడు జరిగిన ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగి 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే అతను డ్రైవర్ అయినా, క్లర్క్ అయినా, ప్యూన్ అయినా ఉద్యోగం నుంచి సస్పెండ్ అవుతాడని చెప్పారు. కానీ సీఎం, మంత్రి, చివరకు పీఎం మాత్రం జైలుకు వెళ్లినా పదవిని ఎంజాయ్ చేస్తున్నారని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అవినీతికి వ్యతిరేకంగా చట్టం తెచ్చిందని, ప్రధానమంత్రి కూడా ఆ పరిధిలోకి వస్తారని చెప్పారు.

'గతంలో జైలు నుంచి కూడా ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం మనం చూశాం. లీడర్లకు అలాంటి వైఖరి ఉంటే అవినీతితో ఎలా పోరాడతాం?' అని మోదీ ప్రశ్నించారు. అవినీతికి పాల్పడే నేతలే పరిపాలన చేస్తే దేశంలో అవినీతిని ఎలా తొలగించగలమని నిలదీశారు. నేరచరిత్ర కలిగిన నేతలకు ఇకపై అలాటి అవకాశం ఇవ్వమని చెప్పారు



అమిత్షా ప్రవేశపెట్టిన బిల్లులో కనీసం ఐదేళ్ల శిక్షపడే నేరాలకు పాల్పడి, నెలరోజులు నిర్బంధంలో ఉన్న నేతల పదవి పోతుంది. వారంతట వారు రాజీనామా చేయకపోయినా పదవిని ఆటోమాటిక్గా కోల్పోతారు. విపక్షాలు ఈ బిల్లుపై అభ్యంతరం వ్యక్తం చేయడంతో సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపారు. పార్లమెంటు తదుపరి సమావేశాల మొదటి వారంలోని చివరి రోజులోగా కమిటీ నివేదికను సభకు సమర్పించాల్సి ఉంటుంది. పార్లమెంటు తదుపరి సమావేశం వచ్చే నవంబర్ మూడోవారంలో ఉంటుంది

# కోల్కతా మెట్రో ప్రాజెక్టు క్రెడిట్ నాదే..

**మోడి కార్యక్రమానికి మమత దూరం - రైల్వే మంత్రిగా తాను ఉన్నప్పుడే మెట్రో మంజూరు**



కోల్కతా: సిటీలోని మూడు మెట్రో మార్గాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం ప్రారంభించే కార్యక్రమానికి దూరంగా ఉండాలని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిర్ణయం తీసుకున్నారు. రైల్వే మంత్రిగా తాను ఉన్నప్పుడే ఈ మెట్రో రైల్ ప్రాజెక్టులను ప్లాన్ చేసి, మంజూరు చేసినట్టు శుక్రవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ మమతా బెనర్జీ చెప్పారు. రూ.5,200 కోట్ల విలువైన మూడు కీలక మెట్రో మార్గాలతో సహా మౌలిక వసతుల ప్రాజెక్టులను ప్రధాని కోల్కతా పర్యటనలో ప్రారంభిస్తున్నారు. బీజేపీ పాలిత ప్రాంతాల్లో వలస వచ్చిన బిహారీలను వేధిస్తున్నారని మమత ఆరోపిస్తూ ఈ కార్యక్రమానికి హాజరుకారాదని నిర్ణయం తీసుకున్నారు.

మమతా బెనర్జీ కేంద్ర రైల్వే మంత్రిగా రెండు సార్లు పనిచేశారు. మొదటిసారి అటల్ బిహారీ వాజ్పేయి సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వంలో 1999 నుంచి 2001 వరకూ పనిచేశారు. రెండోసారి కాంగ్రెస్ సారథ్యంలోని యూపీఏ-2 ప్రభుత్వంలో 2009 నుంచి 2011 వరకూ పనిచేశారు. రెండోసారి తాను రైల్వే మంత్రిగా ఉన్నప్పుడే కోల్కతాలోని మెట్రో విస్తరణ ప్రాజెక్టుల సిరీస్ను తాను మంజూరు చేశానని మమత బెనర్జీ తెలిపారు.

'ఆనాటి విషయాలను ఈరోజు చెప్పాలనుకుంటున్నాను. రైల్వే మంత్రిగా నేను ఉన్నప్పుడు మెట్రోపాలిటన్ కోల్కతాలో పలు మెట్రో రైల్వే కారిడార్లకు ప్లాన్ చేసి, మంజూరు చేశాను. బ్లూప్రింట్ల తయారీ, నిధులు సమకూర్చడంతో పనులను ప్రారంభించాం. సిటీలోని వివిధ ప్రాంతాల్లో పనులు చేపట్టి, ఇంట్రా సిటీ మెట్రోగ్రిడ్కు అనుసంధానించాం. ఆ తర్వాత పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా ఈ ప్రాజెక్టుల అమలులో పాలుపంచుకున్నాను' అని మమతా బెనర్జీ తెలిపారు.

రాష్ట్రం నుంచి ఉచితంగా భూములు కేటాయించామని, రోడ్లు వేశామని, నిర్వాసితులకు పునరావాసం కల్పించామని, అన్ని అవరోధాలను తొలగించామని, ప్రాజెక్టుల అమలుకు అన్నిరకాలుగా సహకరించామని సీఎం చెప్పారు. ఎగ్జిక్యూషన్ ఏజెన్సీలతో సమన్వయం సమావేశాలను చీఫ్ సెక్రటరీలు విజయవంతంగా నిర్వహించారని చెప్పారు. మెట్రో మౌలిక వసతుల విస్తరణలో రైల్వే మంత్రిగా, సీఎంగా సుదీర్ఘ ప్రయాణం సాగించినట్టు వివరించారు.

# డిసెంబర్‌లో మిషన్ గన్యాన్-జి1 ప్రయోగం

**సన్నాహాలు చేస్తున్న భారత అంతరిక్ష పరిశోధన సంస్థ - ఇస్రో చీఫ్ వి. నారాయణన్ ప్రకటన**

శ్రీహరికోటః భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో మరో కీలక ప్రయోగాన్ని రెడీ అవుతోంది. మరో మైలు రాయిని అధిగమించేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. మిషన్ గగన్యాన్కు సంబంధించి ఇస్రో పెద్ద అప్డేట్ ఇచ్చింది. ఈ ఏడాది డిసెంబర్లో గగన్యాన్-జి1ని ప్రయోగించనున్నట్లు ఇస్రో చీఫ్ వి. నారాయణన్ తెలిపారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా, ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్లతో కలిసి జరిగిన సంయుక్త విలేకరుల సమావేశంలో నారాయణన్ ఈ విషయాన్ని వెల్లడించారు.

గత నాలుగు నెలల్లో ఈ రంగంలో అనేక విజయాలు సాధించామని నారాయణన్ అన్నారు. అటువంటి పరిస్థితిలో, ఈ ఏడాది చివరిలో, బహుశా డిసెంబర్లో మొదటి మానవరహిత మిషన్ జి1ను ప్రయోగించనున్నారు. అర్ధ-మానవుడిలా కనిపించే వ్యోమిత్ర కూడా అందులో ఎగురుతారని ఆయన అన్నారు. భారత్ పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో గగన్యాన్ ప్రయోగానికి శ్రీకారం చుడుతున్నట్లు ఇస్రో ఛైర్మన్ ప్రకటించారు. విజయవంతమైన ఆక్సియం-4 మిషన్ నుండి ఇటీవలే తిరిగి వచ్చిన శుభఆన్షు శుక్లా, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం అనుభవం భారతదేశ సొంత గగన్యాన్ మిషన్కు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.

ఇప్పటికే గగన్యాన్కు సంబంధించిన అనేక ప్రయోగాత్మక ప్రయోగాలను చేపట్టి విజయం సాధించింది. అందులో భాగంగానే అంతరిక్షంలోకి వ్యోమగాములను పంపే దిశలో ఇస్రో మరో అడుగు ముందుకు వేస్తోంది .ఈ నేపథ్యంలోనే గగన్యాన్ జి1 ప్రయోగాత్మక రాకెట్ ప్రయోగాన్ని 2025 చివరి మాసంలో తిరుపతి జిల్లా సతీష్



ధావన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోట నుండి జి1 రాకెట్ ప్రయోగాన్ని చేపట్టేందుకు సన్నాహాలు సిద్ధం చేస్తోంది. అదేవిధంగా ఈ గగన్ యాన్ రాకెట్ ప్రయోగానికి సంబంధించి గగన్యాన్ జి1, గగన్యాన్ జి2, గగన్యాన్ జి3 లాంటి రాకెట్ ప్రయోగాలను కూడా 2026లో చేపట్టేందుకు ఇస్రో ఒక ప్రణాళికలను సిద్ధం చేస్తోంది.అలాగే 2027 వ సంవత్సరంలో గగన్యాన్ భారత్ తొలి మ్యాన్ మిషన్ ప్రయోగానికి సిద్ధమవుతున్నారు. ఒక రోబోను తయారుచేసి ఈ రాకెట్ ప్రయోగంలో అమర్చి అంతరిక్షంలో పంపేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు. అంతరిక్షంలోకి మానవులను పంపే ముందుగా ఈ రోబోను పంపి అక్కడ వివిధ పరిశోధనలు చేసి, ఆ సమాచారాన్ని శాస్త్రవేత్తలకు అందజేస్తుంది. అంతరిక్షంలోకి పంపిన రోబో హిందీ, ఇంగ్లీష్ భాషలలో పరిశోధనలు చేసిన సమాచారాన్ని శాస్త్రవేత్తలకు అందిస్తుంది.

అదేవిధంగా అంతరిక్షంలోకి వెళ్ళాక అక్కడ వ్యోమగాములు ఎలాంటి వాతావరణ పరిస్థితులను తట్టుకునే వీలు ఉంటుందన్న అంశాలపై కూడా ఈ రోబో అధ్యయనం చేసి శాస్త్రవేత్తలకు తెలియజేస్తుంది. గగన్యాన్ ప్రధాన ప్రయోగానికి ముందుగా అంటే 2027 లో రాకెట్ ప్రయోగంలో రోబోను అమర్చి ప్రయోగాన్ని చేపట్టేందుకు ఇస్రో శ్రీకారం చుట్టింది. మ్యాన్ మిషన్ సక్సెస్ చేయడం అంటే భూమి నుంచి అంతరిక్షంలోకి వాహక నౌక వెళ్లడమే కాదు.. అంతరిక్షంలో పరిశోధనలు పూర్తి చేసుకున్న తర్వాత తిరిగి భూమి మీదకు క్షేమంగా రావడమే ప్రయోగం పూర్తి విజయంగా చూడాల్సి ఉంటుంది.

ఇందుకోసమే ఇస్రో పూర్తి స్వదేశీ టెక్నాలజీతో గగన్యాన్ మిషన్ చేపడుతున్న సందర్భంలో ప్రతి దశను సొంతంగా ప్రయోగాత్మక ప్రయోగాలు చేపట్టి అన్ని రకాలుగా పరీక్షలు చేపడుతోంది. అంతరిక్ష నుంచి భూమికి తిరిగి వచ్చేటప్పుడు వ్యోమగామిలు ప్రయాణించే క్యాప్సిల్ క్షేమంగా భూమి మీదకు తీసుకురావడం కూడా అత్యంత కీలకం.. కాబట్టి ప్రయోగాన్ని చేపట్టి భూమి నుంచి అంతరిక్షంలోకి వెళ్లడం మొదలు పరిశోధన పూర్తయ్యాక తిరిగి భూమి మీదకు క్షేమంగా వచ్చేవరకు అన్ని దశలను ఎప్పటికప్పుడు విజయవంతంగా పరీక్షలు చేపడుతోంది ఇస్రో.

# కుక్కలకు వీధుల్లో ఆహారం పెట్టొద్దు..

**సుప్రీం కీలక ఆదేశాలు**

**వీధి కుక్కల బెడదకు సంబంధించి సుప్రీంకోర్టు.కీలక ఆదేశాలు**



**ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్**

వీధి కుక్కల బెరదకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది . వీధులు లేదా బహిరంగ ప్రదేశాల్లో వీటికి ఆహారం అందించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేసింది. వీధి కుక్కలకు నిర్దేశిత ప్రాంతాల్లోనే ఆహారం అందించాలని, ఇందుకోసం అధికారులు ప్రతి వార్డులో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటుచేయాలని పేర్కొంది. ఆ ప్రాంతాల్లో మాత్రమే ఆహారం అందించాలని సూచిస్తూ నోటీసు బోర్డులు ఏర్పాటుచేయాలని వెల్లడించింది.

ఎట్టి పరిస్థితుల్లోనూ వీధుల్లో కుక్కలకు ఆహారం ఇవ్వకూడదని, ఈ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నియంత్రణ లేకుండా ఆహారం ఇవ్వడం వల్ల అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకుంటున్నాయని వచ్చిన నివేదికలను పరిగణనలోకి తీసుకొని ఈ ఆదేశాలు జారీచేస్తున్నట్లు చెప్పింది. సామాన్య పౌరులు వీధుల్లో నడిచేటప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇటువంటి పద్ధతికి స్వస్తి పలకాలని అభిప్రాయపడింది.

**కోర్టులు చేతులు కట్టేసుకోవాలా? :** దిల్లీ ఎన్సీఆర్ ప్రాంతం నుంచి వీధి కుక్కలన్నింటినీ తరలించాలంటూ ఆగస్టు 11న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. వీటి దాడులు పెరిగిపోవడంపై ఆందోళన వ్యక్తంచేసిన ద్విసభ్య ధర్మాసనం దిల్లీలో అవి ఎక్కడా కనిపించడానికి వీల్లేదని, వీటిని షెల్టర్లకు తరలించాలని తీర్పు చెప్పింది. ఈ ఆదేశాలపై తీవ్ర అభ్యంతరాలు, నిరసనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి.అంజరియాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారించింది.

ఈసందర్భంగా రేబిస్ లక్షణాలు లేదా విపరీత ప్రవర్తన కలిగిన కుక్కలు మినహా ఇప్పటివరకు షెల్టర్లకు తరలించిన వాటిని విడుదల చేయాలని ఆదేశించింది. వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేసిన తర్వాత వాటిని ఎక్కడ నుంచి తీసుకొచ్చారో అక్కడే విడిచిపెట్టాలని పేర్కొంది. ఇందుకు సంబంధించి ఆగస్టు 11న ఇచ్చిన తీర్పును సవరించిన న్యాయస్థానం.. తదుపరి విచారణ ఎనిమిది వారాలకు వాయిదా వేసింది.

# చైనా బాటలో రష్యా..

**ఇక వాట్సాప్ ప్రత్యామ్నాయంగా 'మ్యాక్స్' తప్పనిసరి!**



మాస్కో: ప్రపంచవ్యాప్తంగా ఉపయోగించే కొన్ని యాప్స్ను చైనా నిషేధించిన విషయం తెలిసిందే. అక్కడ వాట్సప్ వినియోగంపై నిషేధముంది. దాని బదులుగా 'వి చాట్' వంటి ప్రత్యామ్నాయ యాప్స్ను తీసుకొచ్చింది. ఇప్పుడు అదే బాటలో రష్యా నడుస్తోంది. ఆ దేశంలో వాట్సప్‌ను నిషేధించలేదు గానీ.. ప్రత్యామ్నాయంగా 'మ్యాక్స్' పేరుతో ఓ యాప్‌ను ప్రవేశపెట్టింది. ఇప్పుడు దాన్ని బలోపేతం చేసేందుకు కీలక నిర్ణయం తీసుకుంది విదేశీ డిజిటల్ సర్వీసులపై ఆధారపడకుండా సొంత డిజిటల్ సేవలను అందుబాటులోకి తేవడం, వాటిని బలోపేతం చేయడంపై రష్యా ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ క్రమంలోనే వాట్సప్ బదులుగా మ్యాక్స్ యాప్ వినియోగాన్ని పెంచాలని నిర్ణయించింది. ఇకపై దేశంలో తయారీ చేసే ప్రతి మొబైల్ ఫోన్, ట్యాబ్లెట్‌లో 'మ్యాక్స్'ను ప్రీ-ఇన్‌స్టాల్ యాప్‌గా ఉంచాలని రష్యా ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే పలు యాప్స్ ప్రీ-ఇన్‌స్టాల్‌గా వస్తున్నాయి. వాటిలో 'మ్యాక్స్'ను చేర్చాలని ఆదేశించింది. ఈ యాప్‌లో ప్రభుత్వ సేవలు కూడా అందుబాటులో ఉంటాయని అధికారులు చెబుతున్నారు.

ఈ యాప్‌ను ప్రభుత్వరంగ సంస్థ వి.కె రూపొందించింది. దీంతో యూజర్ల డేటాపై ప్రభుత్వం నిఘా పెట్టే అవకాశాలున్నట్లు కొందరు విమర్శలు చేస్తున్నారు. వాటిని అక్కడి ప్రభుత్వం ఖండించింది. వాట్సప్, టెలిగ్రామ్ కన్నా 'మ్యాక్స్'కు పరిమిత యాక్సెస్ ఉంటుందని, నిఘా పెట్టే అవకాశం లేదని స్పష్టం చేసింది.

ఈ యాప్‌తోపాటు సెప్టెంబర్ ఒకటి నుంచి రష్యాలో తయారయ్యే యాపిల్ ఫోన్లలో దేశీయ యాప్‌స్టోర్ 'రూ స్టోర్'ను కూడా ప్రీ-ఇన్‌స్టాల్ యాప్ జాబితాలో చేర్చాలని ఆదేశించింది. వచ్చే ఏడాది ప్రారంభం నుంచి 'లైమ్ హెచ్‌డీ టీవీ' యాప్‌ను కొత్త టీవీల్లో కచ్చితంగా ప్రి-ఇన్‌స్టాల్ చేయాలని పేర్కొంది. దీని ద్వారా ప్రభుత్వ టీవీ ఛానళ్లను ఉచితంగా ప్రసారం చేయనున్నారు.

# సైబర్ నేరగాళ్లకు ఇక చుక్కలే!

**'చిత్రగుప్త' డివైజ్ను అభివృద్ధి చేసిన ఐఐటీ కాన్పూర్**

**కాన్పూర్ స్టార్టప్ ఎగ్జిబిషన్ లో ప్రదర్శన**



కాన్పూర్ : ఐఐటీ కాన్పూర్, నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ గాంధీనగర్ పూర్వ విద్యార్థి రుషిత్ సోని ఇంక్యుబేషన్ సెంటర్ సహాయంతో 'చిత్రగుప్త' అనే డివైజ్ను అభివృద్ధి చేశారు. ఫోరెన్సిక్ సైబర్ అటాక్ అనే స్టార్టప్ కంపెనీని స్థాపించి ఆయన ఈ పరికరాన్ని తయారుచేశారు. ప్రస్తుత కాలంలో 90 శాతం సైబర్ నేరాలలో మొబైల్ను ఉపయోగిస్తున్నారని రుషిత్ సోని చెప్పారు. ఇప్పటివరకు, దర్యాప్తు సంస్థలు మొబైల్ ఫోరెన్సిక్ దర్యాప్తు చేయడానికి, ఆ నివేదికను పొందడానికి చాలా ఏళ్లు పట్టేదని వివరించారు. అయితే తాను అభివృద్ధి చేసిన డివైజ్తో మొబైల్ డేటాను అక్కడికక్కడే గుర్తించడం ద్వారా ఫోరెన్సిక్ నివేదికను వెంటనే తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

**డివైజ్ ధర ఎంతంటే? :** "ఈ పరికరాన్ని అనేక కేంద్ర దర్యాప్తు సంస్థలు, కార్పొరేట్ కంపెనీలు ఉపయోగిస్తున్నాయి. ఈ పరికరం ధర రూ. 15 లక్షలు. ఏదైనా సైబర్ నేరం జరిగినప్పుడల్లా, నిందితుడి మొబైల్ను డేటా కేబుల్ ద్వారా పరికరానికి అనుసంధానించి డేటాను విశ్లేషించొచ్చు. అప్పుడు అతని డేటా అంతా పరికరం లోకి వస్తుంది. డేటాలో నేరాల కోసం చేసిన చాటింగ్, లొకేషన్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రా మ్, టెలిగ్రామ్ డేటా, చాటింగ్లు బయటపడతాయి" అని రుషిత్ సోనీ చెప్పారు.

**సైబర్ భద్రత సవాల్ గా మారింది :** ప్రస్తుత కాలంలో సైబర్ భద్రత ఒక పెద్ద సవాల్ అని ఐఐటీ దిల్లీ డైరెక్టర్ మణీంద్ర అగర్వాల్ పేర్కొన్నారు. సైబర్ భద్రత, రక్షణ కోసం దాని ఇంక్యుబేషన్ సెంటర్ ద్వారా ఐఐటీ కాన్పూర్ 50 కొత్త స్టార్టప్లను నెలకొల్పిందన్నారు. వాటిని ఎగ్జిబిషన్లో ప్రదర్శించారని తెలిపారు. ఇందులో సైబర్ భద్రతను ప్రోత్సహించిన స్టార్టప్లు కూడా ఉన్నాయని స్పష్టం చేశారు. ఐఐటీ కాన్పూర్ విద్యార్థులు సైబర్ దాడులను నిరోధించగల సామర్థ్యం ఉన్న స్టార్టప్లను సృష్టించారని అన్నారు. "సైబర్ దాడుల ప్రభావాన్ని కూడా తగ్గించే కొన్ని స్టార్టప్ పరికరాలు ఉన్నాయి. దీనితో పాటు, రక్షణ రంగానికి ఉపయోగకరంగా ఉండే అనేక డ్రోన్లను కూడా అభివృద్ధి చేశారు. వాటిలో కొన్ని ట్రయల్స్లో ఉన్నాయి. ఇంకొన్ని ట్రయల్స్లో సక్సెస్ అయిన తర్వాత మార్కెట్లోకి వచ్చాయి" అని మణీంద్ర అగర్వాల్ స్పష్టం చేశారు.




# ప్రజల ప్రాణాలతో చెలగాటమా?

- కేబుళ్ల తొలగింపుపై ఎయిర్టెల్ పిటిషన్‌పై విచారణ
- రామంతాపూర్‌లో ఐదుగురు మరణించిన ఘటనపై దర్మాసనం ఆందోళన
- పుట్టిన రోజునాడే తండ్రికి తలకొరివి పెట్టిన బాలుడి ఘటనపై జడ్జి ఉద్వేగభరిత వ్యాఖ్యలు
- లైసెన్స్ తీసుకున్న కేబుళ్లు తప్ప ఏవీ ఉంచవద్దని హైకోర్టు ఆదేశం

హైదరాబాద్ : జీహెచ్ఎంసీలో లైసెన్స్ తీసుకున్న కేబుళ్లు తప్ప ఏవీ ఉంచవద్దని తెలంగాణ అత్యున్నత ధర్మాసనం ఆదేశించింది. రామంతాపూర్లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపులో దురదృష్టవశాత్తు రథానికి కేబుల్ వైరు తగిలి ఐదుగురు మృతి చెందిన సంగతి తెలిసిందే. దీంతో విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను యుద్ధప్రాతిపదికన తొలగించాలని విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి సిబ్బంది కేబుళ్లను ఎక్కడికక్కడ తొలగించారు. దీనిపై ఎయిర్టెల్ సంస్థ దాఖలు చేసిన పిటిషన్పై జస్టిస్ నగేశ్ భీమపాక మరోసారి విచారణ చేపట్టారు. ప్రజల ప్రాణాలకు బాధ్యులెవరని న్యాయమూర్తి పిటిషనర్లను ప్రశ్నించారు.

ఉద్వేగభరిత వ్యాఖ్యలు :

ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటంపై జస్టిస్ నగేష్ భీమపాక తీవ్రవ్యాఖ్యలు చేశారు. రామంతాపూర్లో ఐదుగురు మరణించిన ఘటన గురించి న్యాయమూర్తి ప్రస్తావించారు. బర్త్ డే రోజే తన తండ్రికి తలకొరివి పెట్టిన బాలుడి ఘటనపై ఉద్వేగభరిత వ్యాఖ్యలు చేశారు. కేకు కోయాల్సిన 9 ఏళ్ల బాలుడు తలకొరివి పెట్టడం కలిచివేసిందని జస్టిస్ నగేశ్ భీమపాక అన్నారు. విద్యుత్ ప్రమాదంపై ఎవరికి వారు చేతులు దులుపేసుకుంటే ఎలా అని సూటిగా ప్రశ్నించారు.

పునరావృతం కావొద్దు :

పసి హృదయం పగిలిపోయింది, అందరం బాధ్యులమేనని న్యాయమూర్తి అన్నారు. సమాజం సిగ్గుతో తలదించుకోవాలని, చలన రహిత చట్టాలతో ప్రజల ప్రాణాలు ఎలా కాపాడగలమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైర్ల బరువుతో స్తంభాలు ఒరిగిపోతున్నాయన్న పిటిషనర్ల వాదనపై జస్టిస్ నగేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మామూళ్లతో కొందరు విద్యుత్ ఉద్యోగుల జేబులు బరువెక్కుతున్నాయని అన్నారు. ఒకరినొకరు నిందించుకోకుండా ఇలాంటివి పునరావృతం కానివ్వొద్దని సూచించారు. చట్టాలు కఠినంగా ఉంటే అమలు చేయలేం, సులభంగా ఉంటే ప్రజలు ఆచరించరని వ్యాఖ్యనించారు. స్తంభాలపై అన్ని వైర్లు నల్లగా ఉన్నందున గుర్తుపట్టలేకపోయామని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. కరెన్సీనోట్లపై ఉన్న గాంధీని మాత్రం బాగానే గుర్తుపడతారని జస్టిస్ నగేష్ భీమపాక అధికారులకు చురకలంటించారు.

కరెంటు తీగలు తగిలి :

రామంతాపూర్లోని గోకులేనగర్లో ఆదివారం (ఆగస్టు 17)న అర్ధరాత్రి శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు రథానికి విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు మృతి చెందిన సంగతి తెలిసిందే. ఘటనాస్థలిలోనే నలుగురు, ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ మరొకరు ప్రాణాలు విడిచారు. కృష్ణాష్టమి కారణంగా ఆదివారం నాడు రాత్ర ఊరేగింపు ఉత్సవాలు చేపట్టిన క్రమంలో రథాన్ని లాగుతున్న వాహనం మరమ్మతుకు గురికావడంతో దాన్ని పక్కన నిలిపివేసిన యువకులు, రథాన్ని చేతులతో లాగుతూ అలా ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో రథానికి పైన ఉన్న కరెంటు తీగలు తగిలాయి. దీంతో రథాన్ని లాగుతున్న తొమ్మిది మందికి విద్యుత్ షాక్ కొట్టడంతో వారంతా ఒక్కసారిగా విసిరేసినట్లు దూరంగా ఎక్కడికక్కడ పడిపోయారు. ఈ ఘటనతో ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైన స్థానికులు వెంటనే ప్రాథమిక చికిత్స చేపట్టి దగ్గరలోని ఆసుపత్రికి తరలించారు. అప్పటికే నలుగురు మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. మృతిచెందిన వారిలో కృష్ణయాదవ్ (21), సురేశ్ యాదవ్(34), రాజేంద్రరె డ్డి(45), శ్రీకాంత్ రెడ్డి(35), రుద్రవికాస్(39) ఉన్నట్లు గుర్తించారు. ఈ ఘటనతో విద్యుత్ శాఖ మొత్తం ఉలిక్కిపడింది. ఉన్నతాధికారులు భట్టి విక్రమార్కకు విషయం చెప్పగా ఆయన ఈ కేబుళ్లను తొలగించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. దీంతో కేబుళ్లను తొలగించిన కొన్ని చోట్ల ఇంటర్నెట్ సౌకర్యం కూడా పోయింది. ఇంటి నుంచి పని చేస్తున్న సాఫ్ట్వేర్ ఉద్యోగులు సోషల్ మీడియాలో అసహనం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.

# కొత్త టాస్క్‌ఫోర్స్ రోడ్డెక్కింది..

- జంక్షన్ల మధ్య ట్రాఫిక్ సమస్యలకు కొత్త పరిష్కారం
- అత్యాధునిక టెక్నాలజీతో అవెంజర్ బైకులు
- టాస్క్‌ఫోర్స్ కీలక బాధ్యతలు, సేవల విస్తరణ
- సిటీ రోడ్లపై భద్రతకు కొత్త హామీ




హైదరాబాద్ : హైదరాబాద్లో ట్రాఫిక్ సమస్యలను మరింత సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు నగర పోలీసులు కొత్త అడుగు వేశారు. సాధారణంగా ప్రధాన జంక్షన్ల వద్ద కనిష్టం ఇద్దరు, గరిష్టం ముగ్గురు పోలీసులు విధుల్లో ఉంటారు. కానీ రెండు జంక్షన్ల మధ్యలో సమస్యలు తలెత్తినప్పుడు స్పందన ఆలస్యమవుతుండేది. ఈ లోటు తీర్చేందుకు ప్రత్యేకంగా ట్రాఫిక్ టాస్క్‌ఫోర్సును ఏర్పాటు చేశారు. హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ () సహకారంతో తొలి దశలో 50 అత్యాధునిక అవెంజర్ వాహనాలను కొనుగోలు చేసి వాటిని టాస్క్‌ఫోర్సుకు అందజేశారు. వీటిని గురువారం నగర కొత్వాల్ సీవీ ఆనంద్ ఆవిష్కరించారు.

బజాజ్ కంపెనీకి చెందిన తెలుపు రంగు అవెంజర్ 220 క్రూయిజ్ బైక్లు ఈ టాస్క్‌ఫోర్స్ కోసం ఎంపికయ్యాయి. ఎనిమిది గంటలపాటు నిరంతరాయంగా సంచరించినా డ్రైవర్ అలసిపోకుండా ఉండేలా ప్రత్యేకంగా రూపొందించబడ్డాయి. వీటిపై హెచ్సిఎస్సి , సిటీ పోలీస్, ట్రాఫిక్ పోలీస్ లోగోలు ముద్రించారు. భవిష్యత్తులో మరో 100 వాహనాలను కొనుగోలు చేయనున్నారు. ఈ టాస్క్‌ఫోర్స్ ప్రధానంగా జంక్షన్ల మధ్య ట్రాఫిక్ జామ్లను నివారించడం, అక్రమ పార్కింగ్ తొలగించడం, రోడ్లపై ఉన్న అడ్డంకులను క్లియర్ చేయడం, ప్రమాదాల సమయంలో వెంటనే స్పందించడం, అలాగే బ్రేక్డౌన్ వాహనాలను గుర్తించి తొలగించడం వంటి పనులు చేస్తుంది. దీనికోసం మూడు అధునాతన క్రేన్లు కూడా సిద్ధంగా ఉంచబడ్డాయి. ఈ కొత్త టాస్క్‌ఫోర్స్ వాహనాలు రోడ్లపై ట్రాఫిక్ నియంత్రణను మరింత వేగవంతం చేస్తాయని, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు మరింత సమర్థవంతంగా స్పందించగలరని అధికారులు చెబుతున్నారు. దీంతో హైదరాబాద్లో ట్రాఫిక్ నిర్వహణ ఒక కొత్త దశలోకి అడుగుపెట్టింది.

# ఇందిరమ్మ ఇళ్లతో సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులు

- అనుమతులు లేని క్వారీల నుంచి మట్టి తరలింపు
- కరీంనగర్ జిల్లా తుర్కలమద్దికుంట వద్ద క్వారీలపై మైనింగ్ అధికారుల ఆకస్మిక దాడులు
- పొక్లెయిన్లు వదిలేసి పారిపోయిన నిందితులు

హైదరాబాద్ : పేదల సొంతిటి కలలను సాకారం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించింది. దీనిలో భాగంగా లబ్ధిదారులకు విడతల వారిగా నగదును విడుదల చేస్తారు. దీనితో పాటు ఇళ్ల నిర్మాణానికి అవసరమైన మొరం, ఇసుకను ప్రభుత్వమే ఉచితంగా అందజేస్తోంది. అయితే కరీంనగర్ జిల్లాలో దీనిని అవకాశంగా మార్చుకుని సొమ్ము చేసుకోవడానికి కొందరు అక్రమార్కులు ముందుంటున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఇసుకను తోడేసుకుని సొమ్ము చేసుకుంటున్నారు. అనుమతులు లేనప్పటికీ దగ్గరలోని వాగులు, నదుల నుంచి ఇసుకను మట్టిని అక్రమంగా విక్రయిస్తూ తరలిస్తున్నారు. దీని వల్ల అసలైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్లకు అవసరమైన మొరం, ఇసుకను ఉచితంగా అందిస్తుండగా దీనిని అదనుగా చేసుకుని కొందరు అక్రమార్కులు దందాకు తెరలేపారు. నిన్నటి వరకూ ఇసుక రవాణా చేసిన వారే నేడు మానేరులో ప్రవాహం పెరగడంతో మట్టి అక్రమ రవాణాపై కన్నేశారు. గుట్టుగా సాగుతున్న ఈ వ్యవహారంపై మైనింగ్ అధికారులు దృష్టిసారించారు. పెద్దపల్లి మండలంలోని తుర్కలమద్దికుంట గ్రామంలో గురువారం అధికారులు దాడులు నిర్వహించారు. రెండు పొక్లెయిన్లను సీజ్ చేశారు. దీంతో ఈ అక్రమం వెలుగులోకి వచ్చింది.

అనుమతులు రెండింటికే : కరీంనగర్ జిల్లాలో ప్రస్తుతం పెద్దపల్లి మండలంలోని తుర్కల మద్దికుంట, ధర్మారం మండలంలోని మల్లాపూర్ క్వారీలకు మాత్రమే అనుమతి ఉంది. కానీ జిల్లాలోని పలు గ్రామాలలో అనేక అనధికారిక క్వారీలలో తవ్వకాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా గుట్టబోరు ప్రాంతాల్లోనే అక్రమ దందా జోరుగా సాగుతోంది. తాజాగా తుర్కలమద్దకుంటలో కూడా అనుమతించిన ప్రాంతంలోనే కాకుండా గుట్టకు మరో వైపు మట్టి తవ్వకాలు జరుపుతున్నారు. రాఘవపూర్, అందుగులపల్లి, కన్నాల, కుమ్మరికుంట, భూపతిపూర్ ప్రాంతాల్లో మట్టి తవ్వకాలు అధికంగా జరుగుతున్నాయి. గత వేసవిలో పెద్దకల్వలలోని హుస్సేన్మియా వాగులోనూ మట్టి తవ్వకాలు చేపట్టారు. ఈ మట్టిని స్థిరాస్తి వెంచర్లకు, ఇళ్ల నిర్మాణాలు, అంతటినీ రహదారులు అధికంగా వినియోగిస్తున్నారు.

ఆకస్మికంగా దుడులు నిర్వహించగా : పెద్దపల్లి మండలంలోని తుర్కలమద్దికుంట వద్ద అనుమతి లేని క్వారీ నుంచి మట్టిని అక్రమంగా తరలిస్తున్న నేపథ్యంలో జిల్లా మైనింగ్ అధికారి శ్రీనివాస్ గురువారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. మట్టి రవాణాదారులు పొక్లెయిన్లు వదిలేసి పారిపోయారు. కాగా అధికారులు వాటిని స్వాధీనం చేసుకొని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్కు తరలించినట్లు మైనింగ్ ఏడీ తెలిపారు.

ప్రభుత్వం ఆంక్షలు తొలగించడంతో : కరీంనగర్ జిల్లాలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం



కోసం ఉచితంగా లభిస్తున్న మానేరు ఇసుకను రహస్య ప్రాంతాల్లో నిల్వ చేస్తున్నారు. వాటిని దూరప్రాంతాలకు తరలించగా ఇటీవల కాల్వ శ్రీరాంపూర్, సుల్తానాబాద్ మండలాల్లోని రెవెన్యూ అధికారులు తనిఖీలు నిర్వహించి పట్టుకోవడం తెలిసిందే. తాజాగా ఇందిరమ్మ ఇళ్లకు అవసరమైన మొరాన్ని తీసుకునేందుకు ప్రభుత్వం ఆంక్షలు తొలగించడంతో వివిధ అనధికారిక క్వారీల నుంచి మట్టిని జోరుగా తరలిస్తున్నారు.

# ఫలించిన చర్చలు.. ముగిసిన సినీ కార్మికుల సమ్మె

హైదరాబాద్: గత 18 రోజులుగా చేస్తున్న సమ్మెను సినీ కార్మికులు విరమించారు. తెలంగాణ ప్రభుత్వం చొరవతో నిర్మాతలు, కార్మికులకు ఆమోదయోగ్యమైన పరిష్కారం కుదరడంతో నిర్మాతలు , ఫెడరేషన్ నాయకుల తో కార్మికశాఖ అదనపు కమిషనర్ జరిపిన చర్చలు చర్చలు ఫలించాయి. దీంతో ఇంత కాలంగా నిలిచిపోయిన షూటింగ్ ను శుక్రవారం (ఆగస్టు 22) నుంచి ప్రారంభమయ్యాయి. సమ్మె ముగిసి షూటింగ్ లు ఆరంభం కావడంతో కృష్ణానగర్ లో సందడి కనిపించింది. జూనియర్ ఆర్టిస్టులు ఇతర విభాగాలకు చెందిన టెక్నీషియన్స్ చేతినిండా పని దొరకుతుందన్న సంతోషం వ్యక్తం చేస్తున్నారు. 18రోజులుగా షూటింగ్ లు నిలిచిపోవడంతో.. ఇక ఎక్కడా బ్రేక్ లేకుండా షూటింగ్ ను సాగించేలా నిర్మాతలు ప్లాన్ చేసుకుంటున్నారు.



# మీసేవ సెంటర్ ముసుగులో గుట్టుగా ఆన్‌లైన్ బెట్టింగ్

హైదరాబాద్: రోజురోజుకు పెరుగుతున్న ఆన్లైన్ మోసాలు, బెట్టింగ్ యాప్స్పై నిర్మల్ జిల్లా పోలీసులు ఫోకస్ పెట్టారు. ఇందులో భాగంగానే ఏడాది కాలంగా భైంసా అడ్డాగా కొనసాగుతున్న ఆన్ లైన్ బెట్టింగ్ మాఫియా భరతం పట్టారు. పక్కా స్కెచ్ వేసి ఆన్ లైన్ బెట్టింగ్కు పాల్పడుతున్న నిందితుడిని అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుండి భారీగా నగదు, నగలు, డాక్యుమెంట్స్ సీజ్ చేశారు. ఏడాది కాలంగా భైంసా అడ్డాగా కొనసాగుతున్న ఆన్ లైన్ బెట్టింగ్ మాఫియా భరతం పట్టారు నిర్మల్ జిల్లా పోలీసులు.పక్కా స్కెచ్ వేసి ఆన్ లైన్ బెట్టింగ్కు పాల్పడుతున్న నిందితుడిని అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుండి భారీగా నగదు, నగలు, డాక్యుమెంట్స్ సీజ్ చేశారు. నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపిన వివరాల ప్రకారం.. గత ఏడాది కాలంగా భైంసా ప్రాంతంలో ఆన్లైన్ బెట్టింగ్ జోరుగా నిర్వహిస్తున్న భైంసా పట్టణానికి చెందిన సయ్యద్ ఆజమ్ ను అరెస్ట్ చేశాం.. ఇతను గత కొంత కాలంగా మీ సేవ సర్వీస్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. మీసేవ సెంటర్ ముసుగులో బెట్టింగ్ యాప్ ద్వారా ఈ కార్యకలాపాల్ని నిర్వహిస్తున్నట్టు గుర్తించామన్నారు.

బాధితుల నుండి బ్యాంక్ ఖాతాలు తీసుకొని, వారి ఇంటర్నెట్ బ్యాంకింగ్ యాక్సిస్ కూడా తీసుకొని, వాళ్ల ట్రాన్సక్షన్స్ అన్ని కూడా ఇతని ఆధీనంలో పెట్టుకుని వారికి నెలకు కొంత డబ్బులు ఇస్తానని ఒప్పందం కుదుర్చుకుని బెట్టింగ్ దందా సాగించినట్టుగుర్తించామని.. బెట్టింగ్లో వచ్చిన డబ్బులను అవాలా రూపంలో ఇతర అకౌంట్లకు మారుస్తున్నట్టు తేల్చమన్నారు. ఇందుకు సంబంధించిన ఇన్కమ్ టాక్స్ ప్రూఫ్ల కోసం ఫేక్ సర్టిఫికెట్స్ని క్రియేట్ చేశాడని.. ఇన్కమ్ సర్టిఫికెట్స్ ని ఐటీ రిటర్న్ ఫేక్ గా క్రియేట్ చేసి ట్రాన్సాక్షన్స్ రైట్స్ తో ఈ దందా సాగించినట్టు గుర్తించామన్నారు ఎస్పి జానకీ షర్మిల.

ఓవైసీ నగర్ లోని ఓ మందిరం సమీపంలో గురువారం రాత్ర మెరుపు దాడి చేసి ఈ బెట్టింగ్ నిర్వాహకుణ్ణి అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. నిందితుని వద్ద నుండి 16.3 లక్షల రూపాయల నగదు, 384.38 గ్రాముల బంగారు ఆభరణాలు(లక్క, దారం తో పాటు కలిపి), 55 గ్రాముల,24 క్యారెట్లు గల మూడు బంగారు బిస్కెట్ బిల్లలు, ఆస్తికి సంబంధించి 21 దస్తావేజులు, మూడు మొబైల్ ఫోన్లు (ఇందులో ఒకటి పని చేయని ఎమ్.ఐ ఫోన్), ఒక లక్ష రూపాయల విలువ చేసే రోల్ గోల్డ్ వస్తువు, ఎనిమిది ఏటీఎం కార్డులు, నిందితుని వద్ద ఉన్న బాధితుల యొక్క పాన్ ఆధార్ కార్డులు సీజ్ చేశామని జిల్లా ఎస్పీ తెలిపారు.

జూదం, బెట్టింగ్ వంటి అక్రమ కార్యకలాపాలలో పాల్గొనే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని, ఇలాంటి నేరాలకు

పాల్పడితే ఎవరిని వదలబోమని హెచ్చరించారు. ప్రజలు కూడా ఇలాంటి ఆన్లైన్ బెట్టింగ్ ముఠాలకు లోబడకుండా జాగ్రత్త వహించాలని, ఎక్కడైనా ఇలాంటి కార్యకలాపాలు జరుగుతున్నట్టు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఊహించని ఫలితాలుంటాయి : ఎంపి మల్లు రవి



హైదరాబాద్ : త్వరలో జరగబోయే ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఊహించని ఫలితాలు ఉంటాయని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి వ్యాఖ్యానించారు. తెలుగు ఎంపిలంతా ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్ రెడ్డికే మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సుదర్శన్ రెడ్డి గురువారం నాడు నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఎంపి మల్లు రవి ఢిల్లీలోని తెలంగాణ భవన్లో విలేఖరులతో మాట్లాడారు. తెలుగు ఎంపిలు కృషి చేయాలని కోరారు. సుదర్శన్ రెడ్డికి ఏ పార్టీలో సభ్యత్వం లేదు. రాజ్యాంగ పరిరక్షణ కోసమే ఇండియా కూటమి సుదర్శన్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించింది. ఆయన గెలువు కోసం తెలుగు ఎంపిలంతా కృషి చేయాలి. సుదర్శన్ రెడ్డి త్వరలోనే పలు రాష్ట్రాల్లో పర్యటిస్తారు. తనకు మద్దతు ఇవ్వాలని వివిధ పార్టీలను, ఎంపిలను కోరతారు. ఈ ఎన్నికల్లో విప్ ఉండదు. కాబట్టి ఎంపీలు స్వేచ్ఛగా ఓటు వేసే అవకాశం ఉంటుంది. ఈ అవకాశాన్ని సుదర్శన్ రెడ్డి గెలువు కోసం వినియోగించు కుంటారని ఆశిస్తున్నామని అని మల్లు వివరించారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి త్వరలో ఉత్త రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలకు వెళ్తారు.

# అరకొర బస్సులతో మహిళలకు ఉచిత ప్రయాణం

- మహాలక్ష్మి పథకంతో పెరిగిన ప్రయాణికుల రద్దీ
- కొన్ని మార్గాల్లో బస్సుల సామర్థ్యానికి మించి ప్రయాణికుల రాకపోకలు - మెదక్, సిద్దిపేట మార్గంలో బస్సుల సంఖ్య అంతంత మాత్రం
- పెంచాలని ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకోని అధికారులు

సంగారెడ్డి : మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీలో మహిళలకు ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన విషయం తెలిసిందే. దీంతో పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్లలో మహిళా ప్రయాణికుల రద్దీ తీవ్రంగా పెరిగింది. కనీసం నిల్చోడానికీ బస్సుల్లో స్థలం ఉండటం లేదు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య లేక పోవడం పెద్ద సమస్యగా మారింది. శ్రమహాలక్ష్మి పథకం రాక ముందు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల శాతం 55 నుంచి 70గా నమోదయ్యేది. కాగా ప్రస్తుతం సంగారెడ్డి డిపో పరిధిలో ప్రయాణికులు 110 శాతంగా నమోదవడం గమనార్హం. ఇంతటి రద్దీతో వాహనాన్ని నడపటం బస్సు డ్రైవర్తో పాటు టికెట్లు పంపిణీ చేయడానికి కండక్టర్లకూ ఇబ్బందిగా మారింది. ముఖ్యంగా సంగారెడ్డి డిపో పరిధిలోని బస్సుల్లో రవాణాకు ప్రయాణికులకు నానా ఇక్కట్లు తప్పడం లేదు.

అరకొర బస్సులతో తీవ్ర ఇబ్బందులు :

సంగారెడ్డి జిల్లాలో ఉద్యోగం, చదువులు, వ్యాపారాల నిమిత్తం పల్లెవెలుగు, ఎక్స్ప్రెస్ బస్సుల్లో మహిళలతో పాటు పురుషులు ప్రయాణిస్తుంటారు. కొన్ని మార్గాల్లో బస్సుల్లో సామర్థ్యానికి మించి ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు.

సంగారెడ్డి – గజ్వేల్ – ప్రజ్ఞాపూర్ మార్గంలో ఉదయం, సాయంత్రం సమయాల్లో పల్లెవెలుగు బస్సుల్లో రాకపోకలు సాగించడం ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారుతోంది.

జహీరాబాద్, నారాయణఖేడ్, జోగిపేట, పిట్లం, బిచ్కుంద వైపు వెళ్లే బస్సుల్లో రద్దీ పెరిగిన నేపథ్యంలో ప్రయాణం నరకప్రాయంగా మారుతోంది.

ప్రయాణికుల సంఖ్య భారీగా పెరగడంతో మెదక్, సిద్దిపేట వైపు వెళ్లే మార్గంలో ఎక్స్ప్రెస్ బస్సుల సంఖ్యను పెంచాలని పలుమార్లు విన్నవించినా ఆర్టీసీ అధికారులు పట్టించుకోవడం లేదు. సంగారెడ్డి నుంచి దుబ్బాక, మెదక్, సిద్దిపేట వైపు పలువురు ఉద్యోగులు రోజువారీగా రాకపోకలు సాగిస్తున్నారు. ఎక్స్ప్రెస్ బస్సులు అరకొరగా ఉండటంతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు.

ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం : మహాలక్ష్మి పథకంతో ప్రయాణికుల రద్దీ పెరిగిందని సంగారెడ్డి డీఎం ఉపేందర్ పేర్కొన్నారు. గతంలో డిపో పరిధిలో 93 బస్సులుండగా ప్రస్తుతం వాటి సంఖ్య 104కు పెంచామని వెల్లడించారు. జ్వేల్ – ప్రజ్ఞాపూర్ వైపు వెళ్లే మార్గంతో పాటు పలురూట్లలో ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా బస్సులు నడిపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పార్కింగ్ నిర్వాహకులు నిబంధనలకు అనుగుణంగానే ఛార్జీలు వసూలు చేయాలని సూచించారు.

మహాలక్ష్మి పథకంతో ప్రయాణికుల రద్దీ పెరిగింది. గతంలో డిపో పరిధిలో 93 బస్సులుండగా ప్రస్తుతం వాటి సంఖ్య 104కు పెంచాం. గజ్వేల్ – ప్రజ్ఞాపూర్ వైపు వెళ్లే మార్గంతో పాటు పలురూట్లలో ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా బస్సులు నడిపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యల తీసుకుంటాం. పార్కింగ్ నిర్వాహకులకు అనుగుణంగా ఛార్జీలు వసూలు చేయాలి.



సంగారెడ్డి డీఎం – ఉపేందర్ చెప్పారు.

అద్దలు బిగించకపోవడంతో నీరు లోపలికి :

ఆర్టీసీ అధికారులు బస్సుల నిర్వహణను గాలికొదిలేశారు. ఆయా డిపోల్లో కనీస పరిశీలన లేకుండా హైదరాబాద్లో నడువుతున్నారు. పాత సిటీ ఆర్డీనరీ బస్సుల్లో కనీస శుభ్రతను పట్టించుకోకపోవడంతో అధ్వానంగా తయారయ్యాయి. సీట్లపై దుమ్ము పేరుకుపోయింది. కిటికీలోంచి నీరు కారుతోంది. వర్షాలు పడుతున్నప్పుడు ఆర్టీసీ బస్సులు ఎక్కడానికి కొంతమంది ముందుకు రావడం లేదు. మరీ ముఖ్యంగా వర్షాలు పడినప్పుడు ఆర్టీసీ బస్సులు సమయానికి రావడం లేదు. అలాగే కొన్నిప్రాంతాల్లో వరద నీరు ఎక్కువగా ఉండడంతో బస్సులు ఆగిపోతున్నాయి. మరమ్మతులు మరచి విడిభాగాలు మరచ్చకపోవడంతో అని చేసే శబ్దాలు ప్రయాణికులకు విసుగు తెప్పిస్తున్నాయి. బస్సులు సీట్లు సరిగ్గా లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. పగిలిన కిటికీల స్థానంలో కొత్తవి బిగించలేదు, బిగుసుపోయినా పట్టించుకోకపోవడంతో ప్రయాణికులు తడిసి చలిగాలికి వణికిపోతున్నారు. కొత్త బస్సుల్లోనూ సమస్యలు ఉత్పన్నమవుతుండటం గమనార్హం.

# చివరి దశకు ఖైరతాబాద్ గణపతి పనులు






హైదరాబాద్: ఈ ఏడాది ఖైరతాబాద్ మహా గణపతి శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా భక్తులకు దర్శనమివ్వనున్నాడు. వినాయక చవితికి మరో అయిదు రోజులే ఉండటంతో మహాగణపతి తయారీ పనులు చివరి దశకు చేరుకున్నాయి.

71వ సంవత్సరం సందర్భంగా 69 అడుగుల ఎత్తుతో శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతి భక్తులకు దర్శనమివ్వనున్నాడని దివ్యజ్ఞాన గురూజీ విఠల్ శర్మ తెలిపారు. ఈ నెల 25న మహాగణపతికి నేత్రోనిలన కార్యక్రమం ఉంటుందని శిల్పి చిన్నస్వామి రాజేంద్రన్ తెలిపారు.

# బీసీలను మోసం చేస్తుందన్న కాంగ్రెస్



ఢిల్లీ: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామన్న తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బీసీ అభ్యర్థిని ఎందుకు నిలబెట్టలేదని బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ ప్రశ్నించారు. బీసీలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందనడానికి ఇదొక ఉదాహరణ అని పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామికంగా వ్యవహరించిందని విమర్శించారు ఎంపీ లక్ష్మణ్. ఇంకా ఆయనేమన్నారంటే.. పీవీ నరసింహారావు , టి అంజయ్యను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా అవమానించింది. ఈ అవమానాన్ని తట్టుకోలేక తెలుగు ఆత్మగౌరవం బయటికి వచ్చింది. నాడు వెంకయ్య నాయుడుని ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో కాంగ్రెస్ ఎందుకు సమర్థించలేదు? అని ప్రశ్నించారు. బ్లాక్ మార్కెట్ వల్ల యూరియా కొరత ఏర్పడింది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం కారణం. మార్వాడి గో బ్యాక్ నినాదం మంచిది కాదు. ఎవరు ఎక్కడైనా పని చేసుకునే అవకాశం ఉంది. ఏవైనా సమస్యలు ఉంటే అక్కడికక్కడే పరిష్కరించుకోవాలి .. పెద్దవి చేయకూడదు అని ఆయన స్పష్టం చేశారు.

# సిర్పూర్ నియోజకవర్గంలో బీజేపీకి షాక్



అసిఫాబాద్ : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలో బీజేపీ కి షాక్ తగిలింది. బిజెపిలోని ముఖ్య నాయకులు ఎమ్మెల్యే హరీష్ బాబు వ్యవహార శైలి నచ్చక పార్టీకి రాజీనామా చేశారు. హైదరాబాద్లోని నందినగర్లో జరిగిన సిర్పూర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సమక్షంలో సిర్పూర్ నియోజకవర్గానికి చెందిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు బోలెం వెంకటేష్ ఇతర బిజెపి నాయకులు బిఆర్ఎస్లో చేరారు. బిఆర్ఎస్ పార్టీ హయాంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వలేదని, కాంగ్రెస్ హయాంలో రైతులు యూరియా కోసం అధికారుల కాళ్లు మొక్కే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. సిర్పూర్ బిజెపి ఎమ్మెల్యే సిర్పూర్ నియోజకవర్గాన్ని మహారాష్ట్రలో కలపాలని మాట్లాడడం విడ్డూరంగా ఉందని, అలాంటి నాయకుల వల్ల ఏం లాభం జరగదని ప్రవీణ్కుమార్ పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కచ్చితంగా అధికారంలోకి రానుందని, స్థానిక సంస్థల్లో గులాబీ జెండా ఎగురవేయాలని. ఇంతకాలం ఆంధ్రా దోపిడిదారుల చేతిలో సిర్పూర్ ఆగమైందని,అభివృద్ధికి నోచుకో సౌకర్యాలు.కానీ రాబోయే రోజుల్లో కేసీఆర్,కెటిఆర్ సూచనల మేరకు సిర్పూర్లో గులాబీ జెండా ఎగురవేసి సిర్పూర్ను అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్,బిజెపిని చిత్తుగా ఓడించాలన్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలోనే సిర్పూర్ అభివృద్ధి చెందుతుందని నమ్ముతున్నామని కొంగ సత్యనారాయణ తెలిపారు. బిజెపి, కాంగ్రెస్ నాయకత్వంలో రైతులు,విద్యార్థులు,మహిళలకు తగిన న్యాయం జరగడం. త్వరలోనే నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలను కూడా బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు, రాబోయే ఎన్నికల్లో తప్పనిసరిగా బిఆర్ఎస్ అభ్యర్థిగా డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని గెలిపించుకుంటామని చెప్పారు.

# తగ్గుముఖం పడుతున్న గోదావరి

అమరావతిః గోదావరి నది వరద ఉధృతి భద్రాచలం వద్ద తగ్గుముఖం పట్టిందని రాత్ర 8 గంటల నాటికి నీటిమట్టం 43.4 అడుగులు ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. ధవళేశ్వరం వద్ద రాత్ర 8 గంటలకు ఇన్, ఔట్ ఫ్లో 13.42 లక్షల క్యూసెక్కులు ఉందన్నారు.రాత్రి నుంచి ధవళేశ్వరం కాటన్ బ్యారేజి వద్ద వరద ప్రవాహం క్రమంగా తగ్గే సూచనలు ఉన్నాయని వెల్లడించారు.

మరోవైపు ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణానది వరద ప్రవాహం ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 4.33 లక్షల క్యూసెక్కులు ఉందని, మొదటి హెచ్చరిక కొనసాగుతుందని తెలిపారు.వరద ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రభావిత జిల్లాల్లోని ప్రజలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై హెచ్చరిక సందేశాలు జారీ చేస్తునట్లు తెలిపారు.

పునరావాస కేంద్రాలకు తరలింపు వంటి సహాయక చర్యలకు 4 ఎన్డిఆర్ఎఫ్ , 8 ఎస్డిఆర్ఎఫ్ బృందాలు జిల్లాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు.గోదావరి, కృష్ణా నదుల వరద పూర్తిస్థాయిలో తగ్గేవరకు ఆయా నదీపరీవాహక ప్రాంత, లోతట్టు గ్రామ ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదన్నారు.

## రాజధాని పనులు

# హై స్పీడ్ పరుగులు

### సందడిగా మారిన రాజధాని అమరావతి

### రహదారులు, భవనాలు, ఎల్‌పీఎస్ లేఔట్ల అభివృద్ధి

### వరద ముంపు నివారణకు కాలువల నిర్మాణం పనులు శరవేగం



**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత రాజధాని అమరావతి పూర్వవైభవం సంతరించుకుంటోంది. గత టీడీపీ ప్రభుత్వంలో కనిపించిన సందడి మళ్లీ మొదలైంది. 2019 ప్రథమార్థం వరకు రేయింబవళ్లు విద్యుత్తు దీపాల వెలుగుల మధ్య యుద్ధ ప్రాతిపదికన సాగిన పనులు, ఆతర్వాత వైఎస్సార్సీపీ ప్రభుత్వం రాకతో ఆగిపోయాయి. ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. ప్రధాని మోదీ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన ఏపీకి చోదకశక్తిగా అక్కరకురానున్న అమరావతి నిర్మాణం ఊపందుకుంది. రహదారులు, భవనాలు, ఎల్‌పీఎస్ లేఔట్ల అభివృద్ధి, వరద ముంపు నివారణకు కాలువల నిర్మాణం వంటి పనులు ప్రారంభమయ్యాయి.**



అమరావతి సమీపంలోని తుళ్లూరులో రాష్ట్ర స్థాయి ఫోరెన్సిక్ ల్యాబ్ భవన నిర్మాణ పనులు దాదాపు సగానికిపైగా పూర్తయ్యాయి. ప్రధాన బ్లాక్ పనులు చివరి దశకు వచ్చాయి. రూ.250 కోట్లతో ఎన్14 రహదారి పక్కన నిర్మాణం జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసులకే కాకుండా దీనిని ఇతర రాష్ట్రాల పోలీసులకు కూడా ఉపయోగపడేలా అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దుతున్నారు. డీఎన్ఏ ఫోరెన్సిక్, సైబర్ ఫోరెన్సిక్, ఫోరెన్సిక్ నార్కొటిక్స్,

**ఆకాశహర్మ్యాల నిర్మాణానికి :**

ఏపీ ఎన్ఆర్‌టీ సొసైటీ ఆధ్వర్యంలో రాయపూడి వద్ద 33 అంతస్తుల జంట టవర్ల నిర్మాణం పురోగతిలో ఉంది. రూ.600 కోట్లు నిర్మాణానికి వెచ్చిసు ్నారు. పూర్తిగా ప్రవాసాంధ్రుల నిధులతోనే ఈ టవర్లు నిర్మితమవుతున్నాయి. ప్రస్తుతం పైల్స్ దశలో పనులు జరుగుతున్నాయి.



**వడివడిగా అడుగులు :**

ప్రభుత్వ యంత్రాంగం కొలువుదీరే ఐకానిక్ టవర్లకు గుత్తేదారులు ఖరార య్యారు. ఐదు టవర్ల వద్ద గుత్తేదారులు సన్నాహ పనులు చేస్తున్నారు. నీటి తోడివేత పనులు పూర్తి అయ్యాయి. జేసీబీలతో చదును చేసే పనులు జరుగు తున్నాయి. ఉన్న కొద్దిపాటి నీటిని కాలువలు చేసి బయటకు పంపుతున్నారు. ర్యాఫ్ట్ ఫౌండేషన్ వద్ద సెంట్రింగ్ రాడ్లు బిగించే పనులు జరుగుతున్నాయి. హైకోర్టు నిర్మాణ పనులు దక్కించుకున్న సంస్థ పునాదుల్లో నిలిచిన నీటిని బయటకు పంపుతోంది. అనంతరం నిర్మాణ పనులు మొదలు కానున్నాయి.



**పెద్దలు కొలువుదీరేలా :**

ఇవీ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు నివాసం ఉండేందుకు జీం1 టైప్‌లో నిర్మిస్తున్న బంగ్లాలు. రూ.429.23 కోట్లతో మొత్తం 115 బంగ్లాలను రాయపూడి వద్ద నిర్మిస్తున్నారు. వీటి మొత్తం బిల్టప్ ఏరియా 54,884 చదరపు మీటర్లు.

**శ్రమజీవికి నీడ :**

రాజధానిలో వేల మంది కార్మికులతో ప్రస్తుతం పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికుల కోసం గుత్తేదారులు పని ప్రదేశాల వద్ద షెడ్లతో తాత్కాలిక నివాస సముదాయాలను ఏర్పాటు చేశారు. తాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలను కల్పించారు. బిహార్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, తెలంగాణ వంటి రాష్ట్రాల కార్మికులు వచ్చారు.

**అనుసంధాన'మస్తు' :**

ఇదీ రాజధాని రోడ్ నెట్‌వర్క్‌లోని ప్రధానమైన ఈ-3 రోడ్డు. రెండో దశ కింద వెంకటపాలెం నుంచి ఉండవల్లి వరకు 3.920 కి.మీ నిడివితో నిర్మిస్తున్నారు. రూ.188.46 కోట్లతో చేపట్టిన ఈ పని, రోడ్డుతోపాటు పాదచారుల కాలిబాట, సైకిల్ ట్రాక్‌లు, పచ్చదనం, భూగర్భంలో రెండేళ్లలో పూర్తి కానుంది.

**రక్షణాధికారి కార్యాలయం :**

తుళ్లూరు డీఎస్పీ క్యాంపు కార్యాలయం, నివాస భవనం. గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే పనులు ప్రారంభమయ్యాయి. పాక్షికంగా నిర్మాణం జరిగి ప్రభుత్వం మారి వైఎస్సార్సీపీ వచ్చిన తర్వాత పూర్తిగా నిలిచిపోయింది. మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రస్తుతం శరవేగంగా పనులు సాగి, ప్రస్తుతం నిర్మాణ పనులు పూర్తయ్యాయి.

**కీలకం, శరవేగం :**

సీడ్ యాక్సెస్ రోడ్డు ఈ3 వెంట ట్రంక్ ఇన్‌ఫ్రా పనులు మొదలయ్యాయి. ఇందులో భాగంగా నీటి సరఫరా నెట్‌వర్క్, మురుగునీటి నెట్‌వర్క్, విద్యుత్తు, అంతర్జాలం, తదితర డక్ట్‌ల నిర్మాణ పనులు భూగర్భంలో వెంకటపాలెం - మందడం వద్ద జరుగుతున్నాయి.

**ఆత్మీయ ఆవాసం :**

ప్రజాప్రతినిధులు, ఉద్యోగుల నివాసాల కోసం అమరావతి రాజధానిలో బహుళ అంతస్తుల భవన సముదాయాల పనులు తిరిగి ప్రారంభమయ్యాయి. అఖిల భారత సర్వీసు అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, గెజిటెడ్ అధికారులు, నాన్-గెజిటెడ్ అధికారులు (ఎన్జీవోలు), నాలుగో తరగతి ఉద్యోగులు నివాసం ఉండేందుకు వీలుగా అన్ని రకాల వసతులు, అంతర్జాతీయ ప్రమాణాలతో బహుళ అంతస్తుల భవనాల నిర్మాణాన్ని సీఆర్డీఏ ప్రారంభించింది. క్వార్టర్లను వచ్చే ఏడాది వేసవి నాటికి కేటాయించాలనే లక్ష్యంతో పనులు సాగుతున్నాయి. న్యాయమూర్తులు, మంత్రుల బంగ్లాల పనులు అత్యంత వేగంగా సాగుతున్నాయి.



**బి.వి.రమణ**
**94407 40015**

## అమరావతి మూడేళ్లలో పూర్తి చేస్తాం

**మంత్రి నారాయణ**



కచ్చితంగా అమరావతిని 3 సంవత్సరాల్లో పూర్తి చేస్తామని మంత్రి నారాయణ అన్నారు. అనవసరంగా కొంతమంది అమరావతిపై రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. అలాంటి వారు ఇక్కడికి వచ్చి పనులు ఎలా జరుగుతున్నాయో చూసిన తర్వాత మాట్లాడాలని అన్నారు. అర్ధరాత్రి ప్రాంతంలో అమరావతిలో పర్యటించిన మంత్రి నారాయణ.

రాజధాని అమరావతి మునిగిపోయిందంటూ పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తోన్న వైసీపీ నాయకులపై మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు%ౌ% అమరావతిలో కొండవీటి వాగు నీటి ప్రవాహానికి ఆటంకం కలగడంతో వరద నీరు నిలిచిపోయిన ప్రాంతాలను మంత్రి నారాయణ పరిశీలించారు%ౌ% అమరావతి డెవలప్ మెంట్ కార్పొరేషన్ సీఎండీ లక్ష్మీ పార్ధసారధి తో కలిసి ఆయా ప్రాంతాల్లో మంత్రి పర్యటించారు. విజయవాడ పశ్చిమ బైపాస్ పై ఈ 11 రోడ్డు వద్ద కొండవీటి వాగుపై నేషనల్ హైవేస్ అధికారులు ఓ వంతెన నిర్మించారు%ౌ% ఈ వంతెన నిర్మాణ సమయంలో అక్కడ మట్టిని అలాగే వదిలేయడంతో అక్కడే కొండవీటి వాగు ప్రవాహానికి ఆటంకం ఏర్పడింది%ౌ%దీంతో వంతెన దిగువ నుంచి నీరు వెళ్లే మార్గం లేక నీరుకొండ పరిసర ప్రాంతాల్లో పొలాల్లో వరద నీరు నిలిచిపోయింది%ౌ%. వాస్తవ పరిస్థితిని పరిశీలించేందుకు వెళ్లిన మంత్రి నారాయణ అక్కడికక్కడే అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసారు%ౌ% ప్రొక్లెయిన్ లు ఏర్పాటు చేసి మట్టి తొలగించడంతో పాటు జాతీయ రహదారి పై కూడా స్వల్పంగా గండి కొట్టి నీటి ప్రవాహానికి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు%ౌ% ఆ తర్వాత అక్కడి కొచ్చిన మీడియాతో మంత్రి నారాయణ మాట్లడుతూ వైసీపీపై తీవ్రంగా మండిపడ్డారు. అమరావతిపై ఇకనైనా మీ ఏడుపులు ఆపాలంటూ వైసీపీ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేసారు.

## విజ్ఞాన గని... డా.. పద్మజారాణి

%పట్టాలు ఆమెకు చుట్టాలు... రికార్డులు ఆమెకు నేస్తాలు.. జ్యోతిర్వాస్తు విజ్ఞాన శాస్త్రాలు ఆమెకు వెన్నతో పెట్టిన విద్య %మహిళలకు ప్రవేశం లేదు అనే రంగంలో ఇప్పుడామె నెంబర్ వన్...ఒకటి కాదు..రెండు కాదు...ఏకంగా 21 డిగ్రీలు...ముఖ్యంగా జ్యోతిష్యం, వాస్తు శాస్త్రాలలో ఫస్ట్ ర్యాంక్ తో పాటు అన్నింట్లోనూ బంగారు పతకాలు..పీహెచ్.డి పట్టాభిషేకంతో పాటు...బంగారు పతకాభిషేకం పొందిన ఘనాపాఠి...ఆమె డా. ఈడ్పుగంటి పద్మజారాణి. దేశవిదేశాల్లో భారత జ్యోతిర్వాస్తు శాస్త్ర పండితురాలిగా పేరున్న ఆమెకు శ్రావణ శుక్రవారము జన్మదినోత్యవాన్ని పురస్కరించుకొని శుభా కాంక్షలు తెలియచేస్తూ క్లుప్తంగా పరిచయం ఇది

ఒకటి కాదు.. రెండు కాదు పదుల సంఖ్యలో పలు శాస్త్రాల్లో ప్రవేశం మాత్రమే కాదు.. ప్రావీణ్యం ఆమె సొంతం. జ్యోతిష్యం అంటే పురుషులకు మాత్రమే పరిమితం అనే బంధనాలు తెంచేసి జ్యోతిష్య శాస్త్రం పఠించి అందులో డాక్టరేట్, పీహెచ్.డి సాధించి రికార్డు సృష్టించారామె. మనిషిపై గ్రహాల ప్రభావం ఉందని చెప్పిన ఖగోళ శాస్త్రవేత్తల ఆలోచనలను డీకోడ్ చేస్తూ మనిషిని అప్రమత్తం చేసే విద్య ఉన్నది కేవలం ఇండియాలో మాత్రమే. సమస్త జీవకోటిపై గ్రహాల ప్రభావాన్ని వేళ్ల మీద లెక్కగట్టే అతికొద్దిమంది జ్యోతిష్య పండితులందరూ పురుషులే. అయితే.. ఆ రంగంలోకి ప్రవేశించి రాకెట్ లా దూసుకుపోతున్న ఏకైక మహిళ మాత్రం పద్మజారాణి మాత్రమే.

జ్యోతిష్యం అంటే మగవారు మాత్రమే చెప్పాలి. రాశులు.. కుండలిలు, జన్మ నక్షత్రాలు.. పురుషులే చూడాలి అనేది ఒకప్పటి కట్టుబాటు. కానీ.. కాదేదీ మగువకనర్హం... అనుకుంటే సాధించలేనిది ఏముంది అంటూ పద్మజారాణి ఆ రంగంలో అడుగు ముందుకేసి ఎంతోమంది మహిళలకు ఆదర్శంగా నిలిచారు. జ్యోతిర్వాస్తు రంగంలోకి రావాలనుకునే మహిళలకు దిక్సూచిగా మారారు. ఏ విషయమైనా ఒక్క సారి చూస్తే నేర్చుకోగల ఏకసంధాగ్రహి ఆమె. తల్లి స్వర్గీయ పిశిపాటి దుర్గా కుమారి గవర్నమెంట్ కాలేజీ ప్రిన్సిపాల్ గా పనిచేసే వారు. అప్పట్లోనే ఆమె బెనారస్ యూనివర్సిటీలో ఎంఏ గణితం లో ఫస్ట్ ర్యాంక్ సాధించారు. తండ్రి స్వర్గీయ సూర్యనారాయణ మూర్తి క్రిమినల్ లాయర్. వారిద్దరి నుంచి విజ్ఞాన వారసత్వాన్ని ఆమె ఆస్తిగా పొందారు. జ్యోతిష్యం మాత్రమే కాదు. వాస్తు, భరతనాట్యం, మోడలింగ్, మీడియా, న్యూమరాలజీ ఇలా చాలా రంగాల్లో ఆమె నెంబర్ వన్. 2012 నుంచి ఇప్పటి వరకు నిర్విరామంగా తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో క్యాలెండర్లు, రాశిఫలాలు, పంచాంగాలు రచిస్తున్నారు, ఆమె పంచాంగ శ్రవణం భక్తి, వనిత %జ%, టీవీ9 వంటి ప్రసిద్ధ టీవీ ఛానళ్లలో ప్రసారమవుతోంది.డాక్టర్ రాణి జ్యోతిషం మరియు వాస్తు రంగంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 43వ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఒరియెంటల్ హెరిటేజ్, కోల్‌కతా లో "లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డ్" మరియు "జ్యోతిష మహోపాధ్యాయ" బిరుదు, "బంగారు పతకం" తో జ్యోతిషంలోను మరియు "వరాహమిహిర అవార్డ్" , "వాస్తు సిద్ధాంత శిరోమణి" బిరుదుతో వాస్తు శాస్త్రంలో సత్కరించారు.



ఈడ్పుగంటి పద్మజారాణి 21 డిగ్రీలు చేసిన మహిళ్‌గా రికార్డు సృష్టించారు. ఎమ్మెస్సీ గణితం, ఎంఈడీ, ఎంఏ తెలుగు, ఎంఏ సంస్కృతం, ఎంఏ జ్యోతిష్యం, ఎంఏ తత్వశాస్త్రం, ఎంఏ ఫలిత జ్యోతిష్యం, ఇంజినీరింగ్ వాస్తు, మెడికల్ అస్ట్రాలజీలో మరియు ప్రొఫెషనల్ కౌన్సిలింగ్ లో పీజీ డిప్లొమా, ఎంఫిల్, ఆస్ట్రాలజీలో పీహెచ్.డి, మరియు గౌరవ డాక్టరేట్ లతో అనేక బంగారు పతకాలను UGC ద్వారా గుర్తింపు పొందిన యూనివర్సిటీలో సాధించారు. ఇందుకు గానూ ఆమె సాధించిన రికార్డులు, పతకాలు, అవార్డులు అన్నీ ఇన్నీ కావు. ఆంధ్ర, కాకతీయ, ఉస్మానియా, కువెంపు, వెంకటేశ్వర, తెలుగు యూనివర్సిటీ, నేషనల్ సంస్కృత విశ్వ విద్యాలయం, కర్ణాటక సంస్కృత విశ్వ విద్యాలయాలలో ఆమె డిగ్రీ చేశారు. ప్రపంచంలోనే ఎక్కువ డిగ్రీలు చేసిన మహిళగా ఆమె పేరు మీద ప్రపంచ రికార్డు కూడా ఉంది. అంతేకాదు... చదివిన ప్రతి డిగ్రీలోనూ ఫస్ట్ ర్యాంక్ తో పాటు గోల్డ్ మెడల్ సాధించడం ఆమె ప్రత్యేకత. కర్ణాటక సంస్కృత విశ్వవిద్యాలయం, బెంగుళూరు లో జ్యోతిష్యంలో పీహెచ్.డి చేసి ప్రొఫ్. పద్మాశేఖర్ గోల్డ్ మెడల్ సాధించిన తొలి మహిళగా పద్మజారాణి పేరు మీద IBR Achiever గా రికార్డు ఉంది

డాక్టర్ పద్మజారాణి గత 15ం ఏళ్లుగా ఒక ప్రముఖ తెలుగు పత్రికకు జ్యోతిష కాలమిస్టుగా పంచాంగ రచయితగా విఖ్యాతులు, దీనికి గాను తెలంగాణ ప్రభుత్వంనుండి ఉత్తమ జర్నలిస్ట్ గా సత్కరించబడ్డారు. 2023లో హైదరాబాద్ లోని పీపుల్స్ ప్లాజాలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో మంత్రులు కేటీఆర్, జగదీశ్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్ ల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. తెలంగాణ తొలి మహిళా వాస్తు, జ్యోతిష్య శిఖామణి, 21 డిగ్రీలు పొందిన విద్యావేత్తగా అప్పటి రాష్ట్ర మంత్రులు ఆమె టాలెంట్ ని కొనియాడారు. తొలి మహిళా వాస్తు, జ్యోతిష్య శిఖామణిగా ఆమె మాట్లాడిన మాటలు ఎంతోమంది మహిళల్లో స్ఫూర్తిని నింపాయి. మహిళలకు ప్రవేశం లేదు అనే రంగంలోకి రాలేము అని ఆగిపోకూడదు. అదే రంగాన్ని ఎంచుకొని దూసుకెళ్లాలి. అప్పుడు తొలి మహిళగా నిలవడంతో పాటు... మహిళలు అన్నీ రంగాల్లో రాణించగలరు అన్న మాటలకు సభ వేదికంతా కరతాళ ధ్వనులతో దద్దరిల్లింది. కేవలం తెలుగులో పంచాంగం, జ్యోతిష్యం, వాస్తు చెప్పడం మాత్రమే కాదు.. జాతీయ, అంతర్జాతీయస్థాయిలో ఆమె జ్యోతిర్వాస్తు, విద్యా రంగంలో అగ్రస్థానంలో నిలిచారు. ఇండియా బుక్ ఆఫ్ రికార్డుల్లో 11 సార్లు, యూనిక్ వరల్డ్ రికార్డుల్లో 2 సార్లు, ఆసియా బుక్ ఆఫ్ రికార్డుల్లో 2 సార్లు, ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డుల్లో మొదలగు వాటి లో నమోదయ్యారు. దాంతో పాటే భరతముని, వంశీవేద ఉగాది పురస్కారం, సరస్వతీ బాయి దాదాసాహెబ్ ఫాల్కే, ఇంటర్నేషనల్ ఐకానిక్ వుమెన్ అవార్డ్, బ్లిస్ ఫుల్ క్వీన్స్ ఇంటర్నేషనల్ అవార్డ్ 2022తో పాటు ఇప్పటి వరకు ఆమె మొత్తం 500కి పైగా అవార్డులు అందుకున్నారు. ప్రపంచంలోనే 100మంది శక్తివంతమైన మహిళల జాబితాలో సైతం ఆమె చోటు సంపాదించారు.నాన్ కమర్షియల్ లైవ్ "శుభదినం" డైలీ ప్రోగ్రాం ద్వారా పంచాంగం, రాశిఫలాలు, నేటివైశిష్ట్యం ఆధ్యాత్మిక %డ% జోతిష్య కార్యక్రమాన్ని ఫస్ట్ వుమన్ తెలుగు సెంట్రిక్ satellite ఛానల్ "వనిత టీవీ" లో విజయవంతముగా నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం డి.లీట్ వైపు అడుగులు వేస్తున్నారు.

# 2025 వరల్డ్ కప్ రీ షెడ్యూల్

## బెంగళూరు మ్యాచ్‌లన్నీ ముంబైకి షిఫ్ట్



2025 మహిళల వన్డే వరల్డ్ కప్ 2025 రీ షెడ్యూల్ను ఐసీసీ తాజాగా ప్రకటించింది. ఈ టోర్నీకి భారత్- శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. సెప్టెంబర్ 30న ప్రారంభమైన టోర్నీ నవంబర్ 02న ముగుస్తుంది. అయితే ముందుగా ప్రకటించి షెడ్యూల్ ప్రకారం బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో 5 మ్యాచ్లు జరగాల్సి ఉంది. భద్రకా కారణాల వల్ల చిన్నస్వామి స్టేడియంలో జరగాల్సిన మ్యాచ్లను ఐసీసీ ఇప్పటికే రద్దు చేసింది. ఈ మ్యాచ్లనే ఐసీసీ రీ షెడ్యూల్ చేసి, శుక్రవారం ప్రకటించింది.

**5 మ్యాచ్ లు :** భారత్ జట్టు బెంగళూరులో 5 మ్యాచ్లు ఆడాల్సి ఉంది. ఇందులో టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్, ఓ లీగ్ మ్యాచ్ ఉన్నాయి. అలాగే నాకౌట్ సెమీ ఫైనల్ మ్యాచ్లు ఉన్నాయి. అలాగే పాకిస్థాన్ జట్టు ఫైనల్కు చేరుకోకపోతే, ఫైనల్ మ్యాచ్ కూడా బెంగళూరులోనే జరగాల్సి ఉంది. తాజాగా ఈ మ్యాచ్లు అక్కడ నుంచి షిఫ్ట్ అయ్యాయి.

**అక్కడికి షిఫ్ట్ :** బెంగళూరు మ్యాచ్ లను నవీ ముంబయిలోని డీవై పాటిల్ స్టేడియానికి షిఫ్ట్ చేస్తున్నట్లు ఐసీసీ తాజాగా ప్రకటన చేసింది. అయితే మ్యాచ్ తేదీలు, తలపడాల్సిన ప్రత్యర్థులు అన్ని అలాగే ఉంటాయి. వేదిక మాత్రమే మారుతుంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరగాల్సిన టీమ్ఇండియా మ్యాచ్లు, నవీ ముంబయిలోని డివై పాటిల్ స్టేడియంలో జరుగుతాయి. ఒకవేళ పాకిస్థాన్ ఫైనల్కు చేరుకుంటే, ఆ మ్యాచ్ శ్రీలంకలో జరుగుతుంది. లేదంటే ఫైనల్ మ్యాచ్కు కూడా డివై పాటిల్ ఆతిథ్యం ఇస్తుంది.

**వరల్డ్కప్ మ్యాచ్ లకు ఆతిథ్యం ఇవ్వనున్న స్టేడియాలు**
డివై పాటిల్ (నవీ ముంబయి)
ఏసిఏ స్టేడియం (గువహాటి)
హెూల్కర్ స్టేడియం (ఇండోర్)
ఏసిఏ-విసిడిఏ స్టేడియం (విశాఖపట్టణం)
ఆర్ ప్రేమదాస స్టేడియం (కొలంబో, శ్రీలంక)

# 'కెప్టెన్ గానే కాదు, ఓ గొప్ప వ్యక్తిగా ఎదిగాడు'

## రోహిత్ శర్మపై ద్రవిడ్ ప్రశంసలు



టీమ్ఇండియా మాజీ హెడ్ కోచ్గా రాహుల్ ద్రవిడ్- కెప్టెన్ రోహిత్ శర్మ జోడి జట్టుకు పలు ట్రోఫీలు గెలిచింది. ద్రవిడ్ కోచ్గా, రోహిత్ కెప్టెన్సీలో భారత్ తొలుత 2023 ఆసియా కప్, 2024 టీ20 వరల్డ్కప్ విజేతగా నిలిచింది. 2023 వన్డే ప్రపంచకప్లోనూ భారత్ ఫైనల్ దాకా చేరుకుంది. దాదాపు ద్రవిడ్ మూడేళ్లపాటు జట్టుకు కోచ్గా ఉన్నాడు. ఈ సమయంలో రోహిత్- ద్రవిడ్ మధ్య మంచి బాండింగ్ ఏర్పడింది.

అయితే రోహిత్తో తన అనుబంధంపై ద్రవిడ్ తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. మాజీ క్రికెటర్ అశ్విన్ యూట్యూబ్ ఛానెల్లో మాట్లాడిన ద్రవిడ్, రోహిత్తో తనకు ఉన్న అనుబంధం గురించి మాట్లాడాడు. రోహిత్తో కలిసి పనిచేయడం బాగుందని అన్నాడు. ఒక కెప్టెన్గా జట్టును ఎలా నడిపించాలో ఓ స్పష్టతతో ఉండేవాడని ద్రవిడ్ అన్నాడు. జట్టు సక్సెస్ అవ్వాలంటే కోచ్- కెప్టెన్ మధ్య మంచి సంబంధాలు ఉండాలని ద్రవిడ్ తెలిపాడు. "టీమ్ఇండియాకు హెడ్ కోచ్గా పనిచేయడం సంతోషంగా ఉంది. రోహిత్తో కలిసి పనిచేయడం బాగుంది. జట్టు కోసం అతడు తీసుకునే జాగ్రత్తలు నిజంగానే అద్భుతం. కెప్టెన్గా రోహిత్ బాధ్యతలు అందుకున్న తొలిరోజు నుంచే జట్టును ఎలా నడిపించాలనే దానిపై క్లారిటీతో ఉన్నాడు. అందుకు ఏం చేయాలో కూడా అతడికి బాగా తెలుసు. కెప్టెన్- కోచ్ మధ్య సత్సంబంధాలు ఉండటం చాలా ముఖ్యం. కోచ్గా ఉన్నప్పుడు నేను ఒకటే నమ్మాను. ఇది కెప్టెన్ టీమ్. జట్టును అతడే నడిపిస్తాడు. కీలక సూచనలు ఇవ్వడమే కోచ్గా నా పని అని అనుకున్నా" "నేను జట్టులో ఓ ఆటగాడిగా, కెప్టెన్గా రెండు పాత్రల్లో పనిచేశాను. అయితే, కెప్టెనే జట్టును ముందుకు ఎలా తీసుకెళ్లాలి అనే నిర్ణయం తీసుకుంటాడు

. అతడికి మద్దతుగా ఉంటూ, గేమ్కు సంబంధించిన విషయాల్లో కోచ్గా సాహాయం అందించాలి. కొన్ని సందర్భాల్లో కెప్టెన్కు క్లారిటీ ఉండకపో వచ్చు. ఆ పరిస్థితులు అర్థం చేసుకొని అక్కడ ఏం అవసరమో చెప్పాలి. కానీ, రోహిత్ విషయంలో అలాంటి పరిస్థితి నాకు చాలా తక్కువసార్లు ఎదురైంది. టీమ్ నుంచి ఏం కావా లి? డ్రెస్సింగ్ రూమ్ ఎలా ఉండాలి? ముందుకు ఎలా సాగాలి? అనే విషయాలపై రోహిత్ పక్కా క్లారిటీగా ఉంటాడు. అందుకు కారణం అతడికి ఉన్న అనుభవమే" అని ద్రవిడ్ చెప్పాడు.

**రోహిత్తో కలిసి తినడం ఇష్టం!**
"హెడ్ కోచ్గా కెప్టెన్కు ఎలాంటి వాతావరణం ఉండాలో అర్థం చేసుకొని అలాంటి పరిస్థితి కల్పించేందుకే ప్రయత్నించా. కొన్ని విషయాల్లో మాత్రం సవాళ్లు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇక రోహిత్ ఒక్కసారి కంఫర్ట్గా ఫీల్ అయ్యాడంటే చాలు. చక్కగా ఆడేస్తాడు. అయితే తనతోపాటు మిగతా ఆటగాళ్లు కూడా మంచి ప్రదర్శన చేయాలని రోహిత్ ఆశిస్తాడు"

"నేను వ్యక్తిగతంగా కూడా రోహిత్తో మాట్లాడడానికి ఇష్టపడ తాను. మా మధ్య కేవలం క్రికెట్ గురించే కాకుండా, చాలాసార్లు ఇతర విషయాలూ మాట్లాడుకునే వాళ్లం. రోహిత్తో కలిసి భోజనం చేయడం నాకు ఇష్టం. అండర్-19 రోజుల నుంచి రోహిత్ను నేను చూస్తున్నా. యువ ఆటగాడిగా, కెప్టెన్గా, గొప్ప వ్యక్తిగా ఎదగడం చూశాను" అని ద్రవిడ్ తెలిపాడు.

# రింకూ సింగ్ విధ్వంసం

## ఆసియాకప్ కు ముందు తుఫాన్ సెంచరీ




2025 ఆసియా కప్ టోర్నమెంట్ ముంగిట టీమ్ఇండియా ఫ్యాన్స్కు అదిరే న్యూస్. ఆల్రౌండర్ రింకూ సింగ్ సూపర్ సెంచరీతో రఫ్ఫాడించాడు. ఎడాపెడా బౌండరీలు బాదుతూ ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. రింకూ సూపర్ సెంచరీతో తన జట్టుకు విజయం కట్టబెట్టాడు. ప్రస్తుతం రింకూ ఇన్నింగ్స్ వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారింది.

**తుఫాన్ సెంచరీ :** రింకూ సింగ్ ప్రస్తుతం యూపీ టీ20 లీగ్లో ఆడుతున్నాడు. ఈ టోర్నీలో రింకూ మేరఠ్ మావెరిక్స్ జట్టుకు ప్రాతనిధ్యం వహిస్తున్నాడు.

తాజాగా గోరఖ్పూర్తో లఖ్నవూ స్టేడి యంలో జరిగిన మ్యాచ్లో రింకూ శతకం బాది ఔరా అనిపిం చాడు. 168 పరుగుల ఛేదనలో 48 బంతుల్లోనే అజేయంగా 108 పరుగులు బాది మరో 7 బంతులు మిగిలుండగానే జట్టు ను గెలిపించాడు. ఈ ఇన్నింగ్స్లో 8 సిక్సులు, 7 ఫోర్లు ఉండడం విశేషం.

**అసాధారణ పోరాటం :** అయితే మేరఠ్ 168 పరుగుల ఛేదనలో 38 రన్స్కు 4 వికెట్లు కోల్పోయింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన రింకూ గోరఖ్పూర్ జట్టు బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఫోర్లు, సిక్సర్లతో మైదానాన్ని ఊపేశాడు. ఈ క్రమంలోనే వాసు వాట్స్ బౌలింగ్లో వరుసగా మూడు సిక్సర్లు బాది అదరగొట్టాడు. దీంతో 45 బంతుల్లోనే రింకూ శతకం పూర్తి చేశాడు.

**ఆసియా కప్లో చోటు :** కాగా, రీసెంట్గా బీసీసీఐ ప్రకటించిన ఆసియా కప్ టోర్నీకి రింకూ సింగ్ ఎంపికయ్యాడు. భారత క్రికెట్ జట్టులోని 15 మంది సభ్యుల బృందంలో రింకూకు చోటు దక్కింది. అయితే శ్రేయస్ అయ్యర్ లాంటి ఆటగాడిని వదిలిపెట్టి, రింకూను ఎంపిక చేయడంపై విమర్శలు వచ్చాయి. అతడు 2025 ఐపీఎల్లో ఆకట్టుకోలేదని, అదే టోర్నీలో అయ్యర్ 500o పరుగులు చేశాడని నెటిజన్లు విమర్శలు చేశారు. అయితే ఆ విమర్శలను రింకూ తన తాజా ఇన్నింగ్స్తో తిప్పికొట్టాడు. తన తుఫాన్ సెంచరీతోనే అన్నింటికీ సమాధానం ఇచ్చాడు. వచ్చే నెల 09న ఆసియా కప్ టోర్నీ ప్రారంభం కానున్న నేపథ్యంలో రింకూ సెంచరీతో రాణించడం భారత్కు కలిసొచ్చే అంశం. ప్రస్తుతం అతడు యూపీ లీగ్లో ఆడుతున్నాడు. ఇది రింకూకు ప్రాక్టీస్గానూ ఉపయోగపడుతుంది. అతడు ఇదే ఫామ్ కొనసాగిస్తే, భారత్కు భారీ స్కోర్లు ఖాయం.

ఈ టోర్నీలో టీమ్ఇండియా తొలి మ్యాచ్ సెప్టెంబర్ 10న యూఏఈతో ఆడనుంది. ఆ తర్వాత 14న పాకిస్థాన్, 19న ఒమన్తో తలపడనుంది.

**ఆసియా కప్కు టీమ్ఇండియా జట్టు :** సూర్య కుమార్ యాదవ్ (కెప్టెన్), శుభమన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, వరుణ్ చకరవర్తి, కుల్దీ ప్ యాదవ్, సంజు శాంసన్, హర్షిత్ రానా, రింకూ సింగ్

## అరంగేట్రం నుంచి వరుసగా

# నాలుగు మ్యాచ్‌ల్లో 50+ స్కోర్లు!



దక్షిణాఫ్రికా బ్యాటర్ మాథ్యూ బ్రీట్జ్కే అరుదైన రికార్డు సొంతం చేసుకున్నాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియాతో సౌతాఫ్రికా మూడు వన్డేల సిరీస్ ఆడుతోంది. రెండో మ్యాచ్లో మాథ్యూ 78 బంతుల్లో 88 పరుగులు సాధించాడు. ఈ ఇన్నింగ్స్లో అతడు ఎనిమిది ఫోర్లు, రెండు సిక్సులు బాదాడు. ఇదే దూకుడు మీద సెంచరీ చేసేలా కనిపించినా.. నాథన్ ఎల్లిస్ బౌలింగ్లో చివరికి వెనుదిరిగాడు. దీంతో బ్రీట్జ్కే అరంగేట్రం నుంచి వరుసగా నాలుగు మ్యాచుల్లో 50 o స్కోర్లు సాధించిన బ్యాటర్గా నిలిచాడు. అవి కూడా మూడు వేర్వేరు ప్రత్యర్థి జట్ల మీద కావడం విశేషం. ఇందులో తొలి మ్యాచ్లోనే సెంచరీ సాధించాడు. ఇక టీమ్ఇండియా మాజీ క్రికెటర్ నవజ్యోత్ సింగ్ సిద్ధూ కూడా తన కెరీర్ను నాలుగు హాఫ్ సెంచరీలతో ప్రారంభించాడు. అయితే అవి అయిదు మ్యాచుల్లో వచ్చాయి. కానీ మాథ్యూ బ్రీట్జ్కే మాత్రం నాలుగు వరుస మ్యాచుల్లోనే ఈ ఘనత సాధించాడు. అలాగే ఐపీఎల్ 2025లోనూ ఈ బ్యాటర్ అరంగేట్రం చేశాడు. లఖ్నవూ సూపర్ జెయింట్స్ తరఫున తన తొలి మ్యాచ్ ఆడాడు.

**తొలి నాలుగు వన్డే మ్యాచుల్లో బ్రీట్జ్కే స్కోర్లు :** 150(148) vs న్యూజిలాండ్ / 83(84) vs పాకిస్థాన్ /57(56) vs ఆస్ట్రేలియా / 88(78) vs ఆస్ట్రేలియా

# యుఎస్ ఓపెన్ డ్రా రిలీజ్..

## తొలి రౌండ్‌లోనే జొకోవిచ్‌కు టఫ్ ఫైట్




టెన్నిస్ ఫ్యాన్స్ ఎంతగానో ఎదురు చూస్తున్న యూఎస్ ఓపెన్ డ్రా వచ్చేసింది. ఆదివారం ఆగస్టు 24 నుంచి మొదటి రౌండ్ మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ గా వరల్డ్ నెంబర్ వన్ ప్లేయర్ సిన్నర్ బరిలోకి దిగనున్నాడు. హార్డ్ కోర్ట్ లో తిరుగులేకుండా దూసుకెళ్తున్న సిన్నర్ మరో టైటిల్ పై కన్నేశాడు. 2024లో హార్డ్ కోర్ట్ లో జరిగిన రెండు గ్రాండ్ స్లామ్స్ టైటిల్స్ తో పాటు ఈ ఏడాది హార్డ్ కోర్ట్ లో జరిగిన ఆస్ట్రేలియా ఓపెన్ ను సిన్నర్ కైవసం చేసుకున్నాడు. తిరుగులేని ఫామ్ లో ఉన్న ఈ ఇటలీ ప్లేయర్ హాట్ ఫేవరేట్ గా బరిలోకి దిగబోతున్నాడు. తొలి రౌండ్ లో కోప్రివ్ తో సిన్నర్ టైటిల్ వేట ప్రారంభించనున్నాడు. జొకోవిచ్, అల్కరాజ్ లేకపోవడంతో తన డ్రా లో లేకపోవడంతో అలవోకగా ఫైనల్ కు చేరుకునే అవకాశం కనిపిస్తోంది. సెర్బియా లెజెండ్ నోవాక్ జొకోవిచ్ 38 ఏళ్ళ వయసులో గ్రాండ్ స్లామ్ సాధించాలని ఆరాటపడుతున్నాడు. జొకోవిచ్ కు రెండేళ్లుగా గ్రాండ్ స్లామ్ టైటిల్ లేదు. ఎలాగైనా యూఎస్ ఓపెన్ గెలిచి తిరిగి పుంజుకోవాలని భావిస్తున్నాడు. తొలి రౌండ్ లోనే ఈ సెర్బియా స్టార్ కు కఠినమైన డ్రా ఎదురైంది. 19 ఏళ్ళ లెర్నర్ టియెన్‌తో తన తొలి మ్యాచ్ ఆడనున్నాడు. టియెన్ 2025 ఆస్ట్రేలియన్ ఓపెన్ నాలుగో రౌండ్ లో డేనియల్ మెద్వెదేవ్‌ను ఓడించాడు.స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాజ్‌తో రీల్లీ ఒపెల్కాతో తన తొలి మ్యాచ్ ఆడనున్నాడు. నాలుగో రౌండ్ లో 2021 ఛాంపియన్ డేనియల్ మెద్వెదేవ్ తో తలపడే అవకాశం ఉంది. ఇటీవలే టొరంటో టైటిల్ గెలిచి ఊపు మీదున్న బెన్ షెల్టన్ లేదా 2022 ఫైనలిస్ట్ కాస్పర్ రూడ్ లలో ఒకరితో క్వార్టర్ ఫైనల్స్ ఆడనున్నాడు. సెమీస్ లో జొకోవిచ్, ఫైనల్లో సిన్నర్ ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. టేలర్ ఫ్రిట్జ్,అలెగ్జాండర్ జ్వెరెవ్, జాక్ డ్రేపర్,బెన్ షెల్టన్ తొలి గ్రాండ్ స్లామ్ సింగిల్స్ టైటిల్ గెలవాలనే ఆశతో ఉన్నారు. 2014 ఛాంపియన్ మారిన్ సిలిక్ అలెగ్జాండర్ బుబ్లిక్‌తో తలపడనున్నాడు.

# మహిళా బాక్సర్లకు లింగత్వ పరీక్షలు తప్పనిసరి



లాస్‌ఏంజిల్స్: బాక్సింగ్‌లో లింగత్వ వివాదం ఏళ్లుగా నెలకొంది. పారిస్ ఒలింపిక్స్‌లో స్వర్ణం నెగ్గిన అల్జీరియా బాక్సర్ ఇమానె ఖెలిఫ్ మహిళ కాదనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇలాంటి వాటికి చెక్ చెప్పేందుకు 'వరల్డ్ బాక్సింగ్' నడుం కట్టింది. వచ్చే నెలలో జరిగే వరల్డ్ చాంపియన్ షిప్పులో బరిలోకి దిగేందుకు మహిళా బాక్సర్లు తప్పని సరిగా లింగత్వ పరీక్షలు చేయించుకోవాలని ఆదేశించింది. పాలిమెరైజ్ చైన్ రియాక్షన్ లేదా దీనికి సమమైన జెనెటిక్ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా జన్మతహ లింగత్వాన్ని నిర్ధారించుకోవాలని తెలిపింది.

# ఆసియా కప్.. కొత్త పాత్రలో సంజు?



ఆసియా కప్ కోసం ప్రకటించిన జట్టులో సంజు శాంసన్కు అవకాశం దక్కింది. అభిషేక్ శర్మతో కలిసి ఇప్పటికే కొన్ని సిరీసుల్లో ఇన్నింగ్స్ను ప్రారంభించాడు. ఇప్పుడు కూడా ఓపెనర్గానే వస్తాడని అంతా భావిస్తున్నారు. కానీ, ఇప్పుడు కేరళ క్రికెట్ లీగ్లో సంజు శాంసన్ బ్యాటింగ్ ఆర్డర్ను చూస్తే అభిమానుల్లో కొత్త అనుమానం నెలకొంది. ఎందుకంటే తాజాగా జరిగిన మ్యాచ్లో సంజు ఓపెనర్గా వెళ్లలేదు. కోచి బ్లూ టైగర్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తోన్న సంజు రెండు వికెట్లు పడినా క్రీజ్లోకి రాలేదు. ప్రత్యర్థి నిర్దేశించిన 98 పరుగుల టార్గెట్ను కేవలం 11.5 ఓవర్లలోనే సంజు జట్టు ఛేదించింది. దీంతో అతడు కనీసం ఒక్క బంతి కూడా ఆడే అవకాశం రాలేదు.

**బ్యాటింగ్ ఆర్డర్లో మార్పులు ఉంటాయా?**
శుభ్మన్ గిల్ వైస్ కెప్టెన్గా రావడంతో సంజుశాంసన్ బ్యాటింగ్ ఆర్డర్ కూడా మారిపోయే అవకాశం లేకపోలేదని క్రికెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఐపీఎల్లో శుభ్మన్ గిల్ ఓపెనర్గానే గుజరాత్ టైటాన్స్కు ఆడాడు. ఇప్పుడు ఆసియా కప్లోనూ అతడు ఇన్నింగ్స్ ప్రారంభించినా ఆశ్చర్యపోనక్కర్లేదు. అప్పుడు సంజుశాంసన్ వన్డౌన్ లేదా మిడిలార్డర్లో రావాల్సిఉంటుంది. అందుకే, ఇప్పుడు కేరళ క్రికెట్ లీగ్లో ఓపెనింగ్కు కాకుండా తర్వాత స్థానాల్లో బ్యాటింగ్ చేసేందుకు సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి.

**సెంచరీ చేసిన రింకు సింగ్**
ఆసియా కప్ ముంగిట హార్డ్ హిట్టర్ రింకు సింగ్ అదిరిపోయే ఫామ్ అందుకొన్నాడు. మొన్నటివరకు పరుగులు చేసేందుకు కాస్త ఇబ్బందిపడిన రింకు.. ఇప్పుడు మాత్రం చెలరేగిపోయాడు. యూపీ టీ20 లీగ్లో మేరఠ్ మావెరిక్స్కు ప్రాతినిధ్యం వహిస్తోన్న అతడు సెంచరీ బాదాడు. గౌర్ గోరఖ్పూర్ లయన్స్ నిర్దేశించిన 168 పరుగుల లక్ష్య ఛేదనలో 38 పరుగులకే మేరఠ్ 4 వికెట్లు కోల్పోయింది. అనంతరం క్రీజ్లోకి వచ్చిన రింకు సింగ్ (48 బంతుల్లో 108 నాటౌట్) దూకుడుగా ఆడాడు. సాహబ్ యువ్రాజ్ (22బి)తో కలిసి 19 ఓవర్లలోనే జట్టును గెలిపించాడు. సెంచరీలో 7 ఫోర్లు, 8 సిక్సు ఉన్నాయి. తాను ఆడిన చివరి ఆరు బంతుల్లో ఐదు సిక్సు కొట్టడం గమనార్హం.

**సెలక్టర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం**
పురుషుల, మహిళల క్రికెట్, అండర్ -19 జట్ల సెలక్షన్ కమిటీలకు సంబంధించి సెలక్టర్ల పోస్టులకు బీసీసీఐ దరఖాస్తులను ఆహ్వానించింది. జాతీయ పురుషుల క్రికెట్ సెలక్షన్ కమిటీలో రెండు, మహిళా క్రికెట్ జట్టు సెలక్షన్ కమిటీలో నాలుగు పోస్టులు, జూనియర్ మెన్ సెలక్షన్ కమిటీలో ఒక సెలక్టర్ పదవిని భర్తీ చేయనుంది. సెప్టెంబర్ 10వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా దరఖాస్తులకు సమర్పించాలి.

## 'జానకి వి. వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' స్ట్రీమింగ్ కి రెఢీ



భారతదేశంలోని అతిపెద్ద స్వదేశీ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ అయిన జీ5 2025లో మరో సూపర్‌హిట్ ప్రీమియర్‌తో ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. సంక్రాంతికి వస్తున్నం, రాబిన్‌హుడ్, భైరవం వంటి వరుస తెలుగు సూపర్‌హిట్‌లను అందించిన తర్వాత జీ5 తెలుగు ఇప్పుడు మరో అద్భుతమైన సినిమాను అందించబోతోంది. విమర్శకుల ప్రశంసలు పొందిన మాలీవుడ్ లీగల్ డ్రామా 'J.S.K – జానకి వర్సెస్ V/S స్టేట్ ఆఫ్ కేరళ' ఆగస్టు 22న తెలుగు ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఇప్పటికే తమిళం, మలయాళ, కన్నడ, హిందీ భాషలలో సక్సెస్ ఫుల్ గా స్ట్రీమింగ్ అవుతున్న సంగతి తెలిసిందే. సురేష్ గోపి, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటించిన J.S.K మూవీకి ప్రవీణ్ నారాయణన్ దర్శకత్వం వహించగా.. కాస్మోస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై J. ఫణీంద్ర కుమార్ నిర్మించారు. ప్రఖ్యాత న్యాయవాది డేవిడ్ అబెల్ డోనోవన్ (సురేష్ గోపి) సహాయంతో లైంగిక వేధింపుల నుండి బయటపడిన జానకి విద్యాధరన్ (అనుపమ పరమేశ్వరన్) చుట్టూ ఈ కథ తిరుగుతుంది. న్యాయం కోసం పోరాడుతున్న ఓ యువతి, న్యాయవాది చివరకు గెలిచారా? లేదా? అసలు జానకి జీవితంలో ఏం జరిగింది? న్యాయం కోసం చేయాల్సి వచ్చిన పోరాటం ఏంటి? అనే ప్రశ్నల్ని లేవనెత్తేలా ట్రైలర్‌ను కట్ చేశారు. ఈ చిత్రంలో గిరీష్ నారాయణన్ స్వరపరిచిన పాటలు, గిబ్రాన్ అద్భుతమైన నేపథ్య సంగీతం స్పెషల్ అట్రాక్షన్ కానున్నాయి. ఈ చిత్రానికి రెనదివే సినిమాటోగ్రఫీ అందించారు. ఈ ఆగస్టు 22న 'J.S.K – జానకి వర్సెస్ వి.ఎస్. స్టేట్ ఆఫ్ కేరళ' తెలుగులో ప్రత్యేక డిజిటల్ ప్రీమియర్‌ను జీ5లో మాత్రమే చూడండి. ఈ వీకెండ్‌ను ఉత్కంఠభరితమైన కోర్టు డ్రామాతో ఎంజాయ్ చేయండి.

## 'ఫోర్ అండ్ హాఫ్ గ్యాంగ్' ట్రైలర్




సోనీ లివ్‌లో ఈ ఏడాది రానున్న మలయాళీ ఒరిజినల్ సిరీస్‌ల్లో 'ఫోర్ అండ్ హాఫ్ గ్యాంగ్' అందరినీ ఆకట్టుకునేలా ఉంది. యదార్ధ సంఘటనల ఆధారంగా, త్రివేంద్రం బ్యాక్ డ్రాప్‌లో తీసిన ఈ డార్క్ యాక్షన్ కామెడీ అందరినీ ఆకట్టుకునేందుకు ఆగస్ట్ 29న మలయాళం, తెలుగు, తమిళ్ హిందిలో రానుంది. ఈ మేరకు తాజాగా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. 'ఫోర్ అండ్ హాఫ్ గ్యాంగ్' అనే టైటిల్‌ను బట్టి చూస్తేనే కథ ఎలా ఉండబోతోందో అర్థం అవుతోంది. ఈ కథలో నలుగురు యువకులు, మురికివాడ నుండి వచ్చిన ఒక చిన్న పిల్లవాడు ఉంటారు. ఇక ఈ ఊర్లో ఆలయ ఉత్సవం జరిపి తమ గౌరవాన్ని పెంచుకోవాలని ఈ గ్యాంగ్ ప్రయత్నిస్తుంది. ఇక ఈ క్రమంలో వారికి ఎదురయ్యే పరిస్థితులు ఏంటి? ప్రత్యర్థుల నుంచి వచ్చే సమస్యలు ఏంటి? అక్కడి పూలు, పాల వ్యాపారాలను నియంత్రించే స్థానిక గ్యాంగ్ స్టర్‌తో ఈ గ్యాంగ్‌కు వచ్చే ప్రమాదం ఏంటి? అన్నదే కథ. మ్యాన్‌కైండ్ సినిమాస్ నిర్మించిన ఈ సిరీస్‌కు క్రిషాంద్ దర్శకత్వం వహించారు. ఈ సిరీస్‌లో జగదీష్, ఇంద్రన్స్, విజయరాఘవన్, హకీం షా, దర్శన రాజేంద్రన్, సంజు శివరామ్, సచిన్, శాంతి బాలచంద్రన్, నిరంజ్ మణియన్ పిళ్లై, శ్రీనాథ్ బాబు, శంబు మీనన్, ప్రశాంత్ అలెక్స్, రాహుల్ రాజగోపాల్, విష్ణు అగస్త్య వంటి వారు నటించారు. డార్క్ కామెడీ, యదార్థ ఘటనలు, ఎమోషన్స్‌తో తీసిన ఈ 'ఫోర్ అండ్ హాఫ్ గ్యాంగ్' ఆగస్టు 29 నుండి మలయాళం, తెలుగు, తమిళ్ హింది భాషలలో సోనీ ఎల్ఐవిలో మాత్రమే ప్రసారం కానుంది.

## ఇండస్ట్రీలో రాణించాలనుకునే నూతన రచయితలకు ఆహ్వానం

ఇండస్ట్రీలోకి కొత్త నీరు రావాలని అంతా అంటుంటారు. కొత్త వారు వచ్చినప్పుడు.. కొత్త కథా రచయితలు, దర్శకులు వచ్చిప్పుడు మరింత కొత్త కథలు పుట్టుకొస్తుంటాయి. అందుకే న్యూ టాలెంట్ హంట్‌ను జీ నిర్వహిస్తోంది. కథా రచయితలు, దర్శకుల కోసం జీ టీం ఆడిషన్స్ నిర్వహిస్తోంది. ఒరిజినల్ సిరీస్‌లు, కొత్త కంటెంట్, అద్భుతమైన చిత్రాలతో జీ5 ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటూ వస్తోంది. ఈ క్రమంలో కొత్త టాలెంట్ కోసం జీ5 టీం కొత్త ఆలోచనను తీసుకు వచ్చింది. ఇక జీ5 టీం న్యూ టాలెంట్‌ను ఎంకరేజ్ చేసేం దుకు ముందుకు వచ్చింది. ఈ క్రమంలో జీ రైటర్స్ రూం అంటూ ఆగస్ట్ 30న ఆడిషన్స్ నిర్వహిస్తున్నారు. ఓటీటీ, ఫిల్మ్, టీవీ ఇలా ఏ ఫ్లాట్‌ఫాంకి అయినా సరే కొత్త కొత్త కథల్ని అందించాలని అనుకునే వారికి జీ5 టీం అవకాశం కల్పిస్తోంది. ఇండస్ట్రీలోకి రావాలని అనుకునే వారికి, తమ కథల్ని ప్రపంచానికి చాటిచెప్పాలని అనుకునే కొత్త వారికి జీ సంస్థ సదావకాశాన్ని కల్పిస్తోంది. హైదరబాద్‌లో ఈ ఆడిషన్‌ను నిర్వహిస్తున్నారు. సారథి స్టూడియో ఎదురుగా మెట్రో స్టేషన్ సమీపంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఈ ఆడిషన్స్ జరుగనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ ఆడిషన్స్ నిర్వహించనున్నారు. మరిన్ని వివరాల కోసం 9397397771 సంప్రదించగలరు. ఈ క్రమంలో జీ5 చీఫ్ కంటెంట్ ఆఫీసర్ అనురాధ గూడుర్ మాట్లాడుతూ .. 'ఇండస్ట్రీలోకి రావాలని అనుకునే వారు.. కొత్త కథలతో రాణించాలని అనుకునే వారికి మా జీ రైటర్స్ రూం ఆహ్వానం పలుకుతోంది. కొత్త వారికి ఇదొక అద్భుతమైన అవకాశం. ఈ న్యూ టాలెంట్ రానున్న తరాన్ని, సినిమా కథల్ని మలిచే తీరుని మార్చగలరు. డిఫరెంట్ కంటెంట్‌తో కొత్త వారు ఇక్కడ అద్భుతాలు సృష్టించవచ్చు' అని అన్నారు.




## "త్రిశెంకినీ" టైటిల్ లాంఛ్

ఎన్. బి. జె. ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మాత ఎన్ బిక్కునాథ్ నాయక్ నిర్మిస్తున్న సినిమా "త్రిశెంకినీ". ఈ చిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు రంజిత్ కుమార్. పలువురు నూతన నటీనటులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా ఈ సినిమా టైటిల్ లాంఛ్ కార్యక్రమం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ హాస్య నటుడు బాబు మోహన్ అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో

నటుడు బాబుమోహన్ మాట్లాడుతూ – మెగాస్టార్ చిరంజీవి అన్నగారి బర్త్ డే సందర్భంగా ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. మెగాస్టార్ మరిన్ని గొప్ప విజయాలు సాధించాలి, తన నటన, డ్యాన్సులతో మనల్ని అలరించాలని కోరుకుంటున్నా. అలాగే మెగాస్టార్ బర్త్ డే సంద ర్భంగా త్రిశెంకినీ సినిమా టైటిల్ లాంఛ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. మెగాస్టార్ చిరంజీవి అన్నగారి మీద దేవుడు ఎంత ఆశీర్వాదం చూపించాడో, అంతే ఈ సినిమా మీద, మీ మీద చూపించాలని కోరుతున్నా. ఈ సినిమా మంచి విజయం సాధించాలి, మీరంతా సపోర్ట్ చేయాలి అన్నారు. నిర్మాత ఎన్. బిక్కునాథ్ నాయక్ మాట్లాడుతూ –మెగాస్టార్ చిరంజీవి గారి 70వ జన్మదినోత్సవం సందర్భంగా ఆయనకు మా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. నాకు సినిమాలంటే ప్యాషన్. కృష్ణ గారి అభిమానిని. గతంలో పాటలు కూడా రాశాను. ఓ చిత్ర




రూపకల్పనకు ప్లాన్ చేశాం. రంజిత్ గారితో పరిచయం ఏర్పడింది. త్రిశెంకినీ సినిమా గురించి చెప్పినప్పుడు తప్పకుండా మనం ట్రావెల్ చేద్దామని చెప్పాను. అలా ఈ ప్రాజెక్ట్ సెట్స్ మీదకు వచ్చింది. సస్పెన్స్ థ్రిల్లర్ జానర్ లో ఓ సరికొత్త మూవీ చేశాం. మా మూవీకి మీరంతా సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నా. అన్నారు. నటుడు, దర్శకుడు రంజిత్ కుమార్ మాట్లాడుతూ – నేను చిరంజీవి గారి అభిమానిని. మాది తిరుపతి.

## "మన శంకరవరప్రసాద్ గారు" మాస్ హిస్టీరియా గ్లింప్స్





మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఆయన నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ మూవీ టైటిల్ గ్లింప్స్‌ను మేకర్స్ లాంచ్ చేశారు. మెగా157, చిరు అనిల్ వర్కింగ్ టైటిల్స్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్ పైసుష్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. శ్రీమతి అర్చన గర్వంగా సమర్పిస్తున్నారు. ఈ చిత్రానికి "మన శంకరవరప్రసాద్ గారు" అనే టైటిల్ పెట్టారు. "పండగకి వస్తున్నారు" అనేది ట్యాగ్‌లైన్. టైటిల్ రివీల్ గ్లింప్స్ స్టైలిష్ మాస్ ఎంటర్‌టైనర్‌కు టోన్ సెట్ చేసింది. చిరంజీవి కారులో పవర్ ఫుల్ ఎంట్రీ ఇస్తూ, సిగరెట్ వెలిగిస్తూ, తన ట్రేడ్ మార్క్ స్వాగ్‌లో కమాండోల పక్కన నడుస్తుండగా గ్లింప్స్ ప్రారంభమవుతుంది. సిగరెట్ విసిరేస్తున్నప్పుడు టైటిల్ రివిల్ అవుతుంది. విక్టరీ వెంకటేష్ వాయిస్ ఓవర్ ఫ్యాన్స్ ని మరింత సర్‌ప్రైజ్ చేసింది. మన శంకరవరప్రసాద్ గారు మెగాస్టార్ కే కాదు, అనిల్ రావిపూడి సిగ్నేచర్ స్టైల్ లో చిరంజీవిని చూడటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్న అభిమానులందరికీ పర్ఫెక్ట్ బర్త్ డే ట్రీట్ అందించారు. డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. మెగాస్టార్ చిరంజీవి గారికి జన్మదిన శుభాకాంక్షలు. చిరంజీవి గారి బర్త్డే సందర్భంగా ఈ సినిమా గ్లిమ్స్, ఆయన లుక్ పరిచయం చేయాలనుకున్నాం. గ్లింప్స్‌కి రెస్పాన్స్ అదిరిపోయింది. చిరంజీవి గారి ఎన్నో సినిమాలు చూస్తూ పెరిగాను. ఆయన కం బ్యాక్ తర్వాత మెగా స్వాగ్ చూడాలని ఒక కోరిక ఉండేది. నాకు ఎప్పుడు ఆ అవకాశం వస్తుందని ఎదురు చూశాను. ఫైనల్ గా ఆ అవకాశం వచ్చింది. చిరంజీవి గారిని మీరందరూ ఎ ల ా చూడాలనుకుంటున్నారో అలా సంక్రాంతికి రెండింతలు చూస్తారు. పాటలు, ఎంటర్టైన్మెంట్ అన్ని అద్భుతంగా కుదిరాయి. చిరంజీవి గారి అసలు పేరు శివశంకర వరప్రసాద్ లో నుంచి మేము శంకరవరప్రసాద్ తీసుకుని ఈ సినిమాలో క్యారెక్టర్‌కి పెట్టడం జరిగింది. దాన్నే.. మన శంకరవర ప్రసాద్ గారు'గా చేసి సినిమాకి టైటిల్ గా పెట్టాం. క్యాప్షను పండగకి వస్తున్నారు. గింప్స్ కి విక్టరీ వెంకటేష్ గారు వాయిస్ ఇచ్చారు. ఈ సందర్భంగా విక్టరీ వెంకటేష్ గారికి థాంక్యూ. ప్రస్తుతానికి వాయిస్ ఇచ్చారు. వెరీ సూన్ ఎంట్రీ కూడా ఇవ్వబోతున్నారు. మెగాస్టార్ చిరంజీవి గారు విక్టరీ వెంకటేష్ గారి కాంబో ఎలా ఉంటుందో ఈసారి పండక్కి చూస్తారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన చిరంజీవి గారికి చాలా థ్యాంక్స్. చిరంజీవి గారి పాట ఆయన ఆట ఆయన మేనేజర్స్ ఆయన ఫైట్స్ ఆయన లుక్స్ అభిమానించని వాళ్ళు అనుకరించని వాళ్ళు ఎవరు ఉండరు. ఎక్కడో చోట ఆయన ప్రభావం ఉంటుంది. అలాంటి మెగాస్టార్ చిరంజీవిని నా కంటితో ఎలా చూడాలనుకున్నానో అలా చూసే అవకాశం వచ్చింది. ఈ గ్లింప్స్ జస్ట్ శాంపిలే. సినిమాలో ఇంకా చాలా వున్నాయి. ఈ లుక్ కోసం మేము చేసింది ఏమీ లేదు. ఇందులో చిరంజీవిగారు95 ఒరిజినల్. ఆయన సినిమా కోసం వెయిట్ లాస్ అయ్యారు. చాలా కేర్ తీసుకున్నారు. నా అదృష్టం కొద్దీ అంతా అద్భుతమైన లుక్ దొరికింది. ఈ క్రెడిట్ అంతా చిరంజీవిగారికి దక్కుతుంది. ఆయన మార్నింగ్ ఈవినింగ్ జిమ్ చేసి లుక్ ని మైంటైన్ చేస్తున్నారు. బీమ్స్‌కి ఐడియా చెప్పగానే చాలా అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చాడు. అలాగే విజువల్స్ సమీర్ రెడ్డి గారు అదరగొట్టారు. మన శంకర వరప్రసాద్ గారు మీ అంచనాలకు తగ్గట్టే సంక్రాంతికి వస్తున్నారు.

## ఘాటి సెకండ్ సింగిల్ దస్సోరా



స్వీన్ అనుష్క శెట్టి మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా ఘాటి అద్భుతమైన ట్రైలర్ రిలీజ్ తర్వాత అంచనాలు నెక్స్ట్ లెవల్ కి చేరుకున్నాయి. విక్రమ్ ప్రభు మేల్ లీడ్‌గా నటించిన ఈ చిత్రానికి విజనరీ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. యు.వి. క్రియేషన్స్ సమర్పణలో ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి నిర్మించారు. మేకర్స్ ఇప్పుడు సినిమా సెకండ్ సింగిల్ దస్సోరాను రిలీజ్ చేశారు. సాగర్ నాగవెల్లి కంపోజ్ చేసిన ఈ సాంగ్ స్టార్ట్ అవగానే ఎనర్జీ, కల్చర్, వైబ్రెన్స్‌తో ఫుల్‌గా మూడ్ బూస్ట్ చేస్తుంది. ఘాటీల జీవన శైలిని, వారి కల్చర్‌ని ట్యూన్ అద్భుతంగా క్యాచ్ చేసింది. ఈఎస్ మూర్తి రాసిన లిరిక్స్ ఘాటీల లైఫ్, వాళ్ల స్ట్రగుల్స్, పట్టుదలని రిఫ్లెక్ట్ చేశాయి. గీతా మాధురి, సాకేత్, శృతి రంజనీ పాడిన పవర్‌ఫుల్ వోకల్స్ ఈ పాటకి మరింత ఫీల్‌ని యాడ్ చేశాయి. విజువల్స్‌లో అనుష్క శెట్టి, విక్రం ప్రభు, ఇంకో ఘాటీల టీమ్ గంజా సీక్రెట్‌గా ట్రాన్స్‌పోర్ట్ చేస్తూ, పోలీసుల్ని తప్పించుకుంటున్న సీన్స్ చూపించారు. ఇది సినిమా నేరేటివ్ ఎంత హై–స్టేక్స్‌లో ఉంటుందో ప్రజెంట్ చేసింది. బిగ్ స్క్రీన్ మీద ఈ సాంగ్ ఇంకా బలంగా ఇంపాక్ట్ చేయబోతుంది. టెక్నికల్‌గా కూడా సినిమా టాప్–నాచ్‌గా ఉంది. మనోజ్ రెడ్డి కటసాని సినిమాటోగ్రఫీ, సీనియర్ ఆర్ట్ డైరెక్టర్ తోటతరణి అద్భుతమైన సెట్‌లు డిజైన్ చేశారు. సాయి మాధవ్ బుర్ర డైలాగ్స్ రాశారు. చాణక్య రెడ్డి తూర్పు, వెంకట్ ఎన్. స్వామి ఎడిటింగ్ చేశారు. యాక్షన్ సీక్వెన్స్‌లు రామ్ కృష్ణన్ మాస్టర్ కంపోజ్ చేశారు. సెప్టెంబర్ 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కోసం సిద్ధమవుతోన్న ఘాటి, తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో పాన్ ఇండియా రిలీజ్ కానుంది.

## ఎఫ్ఎన్ సీసీలో మెగాస్టార్ జన్మదిన వేడుకలు

మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ప్రొడ్యూసర్స్ అశ్వనీదత్, ఎఫ్ ఎన్ సీసీ అధ్యక్షులు కేఎస్ రామారావు, దర్శకుడు బి.గోపాల్, ఫిలింనగర్ హౌసింగ్ సొసైటీ సెక్రటరీ మరియు ఫిలింనగర్ కల్చర్ సెంటర్ కమిటీ మెంబర్ కాజా సూర్యనారాయణ, నిర్మాత డా. కె. వెంకటేశ్వరరావు, జెమినీ కిరణ్, ఏడిద రాజా, ఎఫ్ఎన్ సీసీ సెక్రటరీ తుమ్మల



రంగారావు, ట్రెజరర్ శైలజ, కమిటీ మెంబర్స్ కాజా సూర్యనారాయణ, ఏడిద రాజా బాలరాజు, వరప్రసాద్ తో పాటు ఏడి ద శ్రీరామ్, సురేష్ కొండేటి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పలు సూపర్ హిట్ చిత్రాల్లోని మెగాస్టార్ ఫొటోస్ తో కూడిన ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. ఈ ఫొటోస్ స్కెచెస్ ను విజయవాడకు చెందిన ఆర్టిస్ట్ బాలకృష్ణ, ఆయన కుటుంబ సభ్యులు డిజైన్ చేశారు. ఈ కార్యక్రమంలో

నిర్మాత అశ్వనీదత్ మాట్లాడుతూ – మెగాస్టార్ చిరంజీవి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. నా మిత్రులు కేఎస్ రామారావు, డా.వెంకటేశ్వరరావు, బి. గోపాల్ లను ఈ కార్యక్రమంలో కలుసుకోవడం సంతోషంగా ఉంది. మెగాస్టార్ చిరంజీవి గారి ఫొటోస్ తో కూడిన గ్యాలరీ చూస్తుంటే ఒళ్లు జలదరిస్తోంది. ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినందుకు ఎఫ్ఎన్ సీసీ వారిని అభినందిస్తున్నా. అన్నారు.

## 'విశాల్ 35' ప్రాజెక్ట్‌లో అంజలి

అంజలి ప్రస్తుతం చాలా సెలెక్టివ్‌గా పాత్రలను ఎంచుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో విశాల్ 35వ ప్రాజెక్ట్‌లోకి అంజలి వచ్చేశారు. వరుస సక్సెస్‌లతో ఉన్న విశాల్ ఇప్పుడు తన కెరీర్‌లో 35వ ప్రాజెక్ట్‌ని పట్టాలెక్కించారు. చివరగా 'మద గద రాజా' అంటూ అంజలి, వరలక్ష్మీ శరత్ కుమార్‌లతో విశాల్ చేసిన సందడికి కాసుల వర్షం కురిసింది. మళ్లీ ఇప్పుడు విశాల్, అంజలి కాంబోలో సినిమా రాబోతోంది. విశాల్ 35 ప్రాజెక్ట్‌ని ప్రముఖ నిర్మాత ఆర్బీ చౌదరి ప్రతిష్టాత్మక బ్యానర్ సూపర్ గుడ్ ఫిల్మ్స్ నిర్మిస్తోంది. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన అప్డేట్ ఇచ్చారు. ఈ మూవీలో అంజలి కీలక పాత్రను పోషించబోతోన్నారు. ఈ మేరకు విశాల్ 35 ప్రాజెక్ట్‌లోకి అంజలి వచ్చేశారన్నట్టుగా టీం ప్రకటించింది. ఈ మూవీకి ఎన్.బి. శ్రీకాంత్ ఎడిటర్‌గా పని చేస్తున్నారు. దురైరాజ్ కళా దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. మార్క్ ఆంటోనీ విజయం తర్వాత జి.వి. ప్రకాష్ కుమార్ మరోసారి ఈ చిత్రానికి విశాల్‌తో కలిసి పనిచేస్తున్నారు. నటి దుషార విజయన్ విశాల్ సరసన కథానాయికగా నటించనున్నారు. ఈ కొత్త చిత్రానికి రవి అరసు దర్శకత్వం వహించనున్నారు. ప్రఖ్యాత సినిమాటోగ్రాఫర్ రిచర్డ్ ఎం. నాథన్ కెమెరామెన్‌గా వ్యవహరిస్తున్నారు. నటుడు విశాల్, దర్శకుడు రవి అరసు కాంబోలో ఇది మొదటి చిత్రం. ముఖ్యంగా 'మధ గజ రాజా' చిత్రం ఘన విజయం తర్వాత విశాల్ మరోసారి సినిమాటోగ్రాఫర్ రిచర్డ్ ఎం. నాథన్‌తో జతకట్టడం విశేషం. ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు చెన్నైలో అట్టహాసంగా జరిగిన సంగతి తెలిసిందే. దర్శకుడు వెట్రిమారన్, శరవణ సుబ్బయ్య (సిటిజన్), మణిమారన్, వెంకట్ మోహన్ (అయోగ్య), శరవణన్ (ఎంగేయుమ్ ఎప్పోదుం), నటులు కార్తీ, జీవా, డిఓపి ఆర్థర్ ఎ విల్సన్, పంపిణీదారు తిరుప్పూర్ సుబ్రమణ్యం వంటి ప్రముఖులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరై యూనిట్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044